నమస్తే తెలంగాణ

ఖమ్మం

వాతావరణం
గరిష్ఠం 31°
కనిష్ఠం 10°

శనివారం 6, జనవరి 2018 ntnews.com ntkhammam.com పేజీలు : 20

- నేర రహిత సమాజ నిర్మాణం దిశగా కృషి చేయాలి..
- పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్‌లో డీజీపీ మహేందర్‌రెడ్డి



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న సీపీ తఫ్సీర్ ఇక్బాల్, పోలీసు అధికారులు

పోలీస్ వ్యవస్థను మరింత పటిష్ట పరచాలి..

2

కిడ్నాప్.. హత్య..

ఇల్లెందులో భార్యను కిడ్నాప్ చేసి హతమార్చిన భర్త

- కాపురానికి రానన్నందుకే దారుణం
- నిందితునికి మరో మహిళతో వివాహేతర సంబంధం
- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ..
- మృతురాలి బంధువులను ఓదార్చిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



ఘటనా స్థలంలో పద్మ మృతదేహం..

కడదాకా తోడుంటానని బాస చేసిన భర్తే ఆమె పాలిట యముడయ్యాడు.. మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకొని కట్టుకున్న భార్యనే కడతేర్చాడు. ఇద్దరు స్నేహితులతో కలిసి రెక్కి నిర్వహించి కిడ్నాప్ చేసి మరీ హత్యకు పాల్పడ్డాడు. ఈ విషాద సంఘటన శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందులో జరిగింది..

–ఇల్లెందు నమస్తే తెలంగాణ

వివరాలు 2లో



తాళ్లేసేతండ నుంచి తిరుమలాయపాలెం వరకు నిర్మించిన ఆర్అండ్‌బీ రహదారి

పాలేరు ప్రగతికి పెద్దపీట..

- మౌలిక వసతులు, సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.30కోట్లకు పరిపాలనా అనుమతులు
- ఆర్అండ్‌బీ కింద మరో రూ.40కోట్లు విడుదల
- త్వరలో గ్రామాల్లో పనులు ప్రారంభించనున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- హర్షం వ్యక్తం చేస్తున్న నియోజకవర్గ ప్రజలు

5

ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి పాలేరు ప్రగతే లక్ష్యంగా పనిచేస్తున్నారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. రాజకీయాలకతీతంగా అన్ని గ్రామాలకూ నిధులు కేటాయిస్తూ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు.. పాలేరు నియోజకవర్గంలోని ప్రతీ గ్రామానికి వెళ్లే ప్రధాన, లింక్ రహదారుల అభివృద్ధికి భారీ మొత్తంలో నిధులు కేటాయించడంతో పాటు, పల్లెల్లోని మౌలిక వసతుల కల్పనకూ కృషిచేస్తున్నారు.. ఒక్క రహదారులే కాకుండా.. మిషన్ భగీరథ పథకంతో ప్రతీ ఇంటికి తాగునీరు అందించాలనే లక్ష్యంతో పనులు సైతం పూర్తి చేస్తున్నారు. కాగా, నియోజకవర్గ అభివృద్ధికి భారీ మొత్తంలో నిధులు కేటాయించడం పట్ల పాలేరు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. -ఖమ్మం రూరల్



ఎంవీపాలెంలో పర్యటిస్తున్న మంత్రి తుమ్మల (ఫైల్)

24గంటల కరెంట్ ఘనత కేసీఆర్ సర్కార్‌దే..



13

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అజయ్‌కుమార్..

- అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని పాలిస్తున్నారు...
- ప్రభుత్వ సహకారంతో ఆడబిడ్డలందరికీ అండగా నిలబడతా..
- కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే అజయ్‌కుమార్
- లబ్ధిదారుల ఇంటి ముంగిట్లోకి వెళ్లి నేరుగా చెక్కులు అందజేత
- గ్రామగ్రామాన బ్రహ్మరథం పట్టిన పేదింటి ఆడపడుచులు

అభివృద్ధిని చూసే..

- జక్కేపల్లి ఎంపీటీసీ స్థానానికి కాంగ్రెస్, టీడీపీ అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ
- మరింత అభివృద్ధి చేయాలనే స్వచ్ఛందంగా విరమించుకున్నాం..
- టీఆర్ఎస్ అభ్యర్థికే మా సంపూర్ణ మద్దతు..
- విలేకర్ల సమావేశంలో ఉపేంద్రమ్మ, సక్కి..

5

భార్యను కిడ్నాప్ చేసి హతమార్చిన భర్త

- కాపురానికి రానందునే దుశ్చర్య
- నిందితునికి మరో మహిళతో వివాహేతర సంబంధం
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందులో ఘటన
- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ
- మృతురాలి కుటుంబాన్ని ఓదార్చిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



పద్మ మృతదేహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కోరం

ఇల్లెందు నమస్తే తెలంగాణ, జనవరి 5 : కట్టుకున్న భార్యను కడదాక కాపాడుకుంటానని వేదమంత్రాల సాక్షిగా హామీ ఇచ్చిన భర్త కాలయముడిగా మారాడు. మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకొని ఏడు అడుగులు నడిచిన భార్యను కడతేర్చాడు. ఇద్దరు స్నేహితులతో కలిసి రెక్కి నిర్వహించి కిడ్నాప్ చేసి ఆపై హత్యకు పాల్పడ్డాడు. ఈ విషాద సంఘటన శుక్రవారం ఇల్లెందులో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.. ఇల్లెందు పట్టణం కాకతీయ నగర్‌కు చెందిన బండారు పద్మ(30), కారేపల్లి మండలం తొడిదలగూడెం గ్రామానికి చెందిన బండారు ప్రభాకర్‌కు పదమూడేళ్ళ క్రితం ప్రేమ వివాహం జరిగింది. ఒక్కటే కులం కావడంతో ఇరు కుటుంబాలు అంగీకరించారు. పద్మ తండ్రి ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ మృతిచెందాడు. తండ్రి ఉద్యోగాన్ని పద్మకు ఇవ్వడంతో ఖమ్మం జడ్పీ కార్యాలయంలో టైపిస్టుగా పనిచేస్తుంది. ఖమ్మంలోనే నివాసం ఉంటూ ఇద్దరు పిల్లలు జయేంద్ర, రిషికలు రఘునాధపాలెం వీవీఎస్ స్కూల్‌లో చదివిస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న ప్రభాకర్‌కు ఇటీవల ఒక మహిళతో వివాహేతర సంబంధం ఏర్పడింది. ఈ విషయం పద్మకు తెలియడంతో ఇద్దరి మధ్య కలహాలు ఏర్పడ్డాయి. ఇంతకు ముందు భార్యభర్తల మధ్య ఇదే విషయంలో కలహాలు ఏర్పడగా బంధువులందరూ సర్దిచెప్పి ఇద్దరిని ఒప్పించారు. అయినప్పటికీ ప్రభాకర్‌లో మార్పు రాకపోవడంతో విసుగు చెందిన పద్మ తన తల్లి పోచమ్మ వద్దకు నెలరోజుల క్రితం వచ్చింది. ఇల్లెందు నుంచే ఖమ్మం రాకపోకలు నిర్వహిస్తూ ఉద్యోగం చేస్తుంది. ప్రభాకర్ ఇంటికి రావాలని పలుమార్లు పట్టుబట్టినప్పటికీ రానని పద్మ చెప్పింది.



హత్యకు గురైన పద్మ

అయితే పద్మ పేరు మీద ఖమ్మంలో ఒక అపార్ట్‌మెంట్, ఇతర ఆస్తులు ఉండడంతో పద్మను హతమార్చాలని ప్రభాకర్ భావించాడు. వరుసగా రెండు, మూడు రోజుల పాటు పద్మ ఖమ్మం నుంచి ఇల్లెందుకు వచ్చి పోయే సమయాలను తన స్నేహితులతో కలిసి గమనించాడు. గురువారం రాత్రి పద్మ రాక కోసం ఆమె ఇంటికెళ్ళే దారి కాకతీయనగర్‌లో ఆటోలో కాపుకాశారు. ఆమె ఆటో దగ్గరకు రాగానే ముగ్గురు వ్యక్తులు ఒకేసారి ఆటో దిగి అందరూ చూస్తుండగానే ఆటోలోకి లాగి కూర్చోబెట్టి బలవంతంగా కరెంటాఫీస్ వైపు తీసుకెళ్లారు. ఆమె పెనుగులాటలో చెప్పు కిందపడిపోవడం, కేకలు వేయడంతో వీధిలో ఉన్న మహిళలందరూ కేకలు వేశారు. కాకతీయనగర్‌లో కిడ్నాప్ చేసిన పద్మను కరెంటాఫీస్ నుంచి గౌతమబుద్ధ ఐటీఐ సమీపంలోని మొట్లగూడెం చెరువు వైపునకు తీసుకెళ్లారు. అక్కడే చున్నీతో మెడకు ఉచ్చు పోసి హతమార్చారు. ప్రభాకర్‌కు ఇద్దరు స్నేహితులు సహకరించడం వలనే ప్రభాకర్ హత్యకు పాల్పడ్డాడు. గురువారం రాత్రి కిడ్నాప్ కలకలం ఇల్లెందు పట్టణమంతా వ్యాపించడంతో పోలీసులు అప్రమత్తమై అన్ని చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు నిర్వహించారు. మిగతా పోలీస్‌స్టేషన్‌ను కూడా అలర్ట్ చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. నిందితులు పద్మను ఎక్కువ దూరం తీసుకెళ్లకుండా పట్టణం సమీపంలోనే హతమార్చారు. శుక్రవారం ఉదయం పోలీసులు నిందితులకోసం గాలిస్తుండగా హత్యకు గురైన పద్మ మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని అక్కడ నుంచి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి ఆమెకు పోస్టుమార్టం నిర్వహించారు. సంఘటనా స్థలాన్ని డీఎస్పీ ప్రకాశ్‌రావు, టేకులపల్లి సీఐ దోమల రమేష్, ఎస్సై కొమరెల్లిలు పరిశీలించారు. కాగా ఈ కేసు విషయమై ఇల్లెందు సీఐ సారంగపాణి విచారణ చేపట్టారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య, పద్మ మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రిలో సందర్శించారు. ఆమె కుటుంబ సభ్యులను, బంధువులను ఎమ్మెల్యే ఓదార్చారు.

భార్యను కడతేర్చిన వివాహేతర సంబంధం

పద్మ హత్యతో దిగ్భ్రాంతికి గురైన జడ్పీ ఉద్యోగులు

ఖమ్మం సిటీ, జనవరి 5 : జిల్లా పరిషత్ కార్యాలయంలో టైపిస్టుగా పనిచేస్తున్న బండారి పద్మను ఆమె భర్త ప్రభాకర్ ఇల్లెందు రూరల్ సమీపంలో హత్య చేసిన సంఘటన వెలుగులోకి రావడంతో తోటి ఉద్యోగులు దిగ్భ్రాంతికి గురయ్యారు. అందరితో కలివిడిగా ఉంటూ ఉన్నతాధికారుల మన్ననలను పొందుతున్న పద్మను స్వయంగా భర్తే హత్య చేయడం జిల్లా పరిషత్‌లో శుక్రవారం చర్చనీయాంశమైంది. హత్యకు పాల్పడిన ప్రభాకర్ జిల్లా పరిషత్ పరిధిలో ఖమ్మం రూరల్ మండలంలో పనిచేస్తున్న ఓ ఉద్యోగిని సోదరితో వివాహేతర సంబంధమే ప్రధాన కారణంగా జడ్పీ ఉద్యోగులు బాహాటంగా చర్చించుకుంటున్నారు. గత కొంత కాలంగా ప్రభాకర్ పద్మ దంపతుల మధ్య వివాదాలకు కారకులైన వారే ఈ హత్యను ప్రోత్సహించినట్లుగా ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. వీరిరువురి మధ్య కొనసాగిన ఘర్షణ సందర్భంలో ఉద్యోగ సంఘాల నాయకులు కూడా ఇరువురితో మాట్లాడి ఘర్షణను సద్దుమనిగేలా వ్యవహరించినా చివరకు పద్మ తన ఇద్దరు పిల్లలకు దూరం కావడం చాలా బాధాకరమని తోటి ఉద్యోగులు పేర్కొంటున్నారు. అయితే పద్మ హత్యకు కారకురాలైన ఓ మహిళ సోదరి ప్రభుత్వ ఉద్యోగే కావడం గమనార్హం. గతంలో అనేక మార్లు పంచాయతీలు జరిగిన సందర్భంలో ఈమె జోక్యం చేసుకున్నట్లు, ఆ కారణంగానే ప్రభాకర్ భార్యను హత్య చేసే వరకు వెళ్లాడని ఉద్యోగులు పేర్కొనడం విశేషం.

నేర రహిత సమాజానికి కృషి చేయాలి

పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్‌లో డీజీపీ ఎం. మహేందర్‌రెడ్డి




హైదరాబాబాద్ డీజీపీ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న రాష్ట్ర డీజీపీ ఎం మహేందర్‌రెడ్డి

ఖమ్మం క్రైం, జనవరి 5 : సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి క్రైమ్ అండ్ క్రిమినల్స్‌ను కంట్రోల్ చేస్తూ నేరరహిత సమాజ నిర్మాణం దిశగా పోలీస్ వ్యవస్థను మరింత పటిష్టపరిచే లక్ష్యంగా ముందుకు సాగాలని తెలంగాణ రాష్ట్ర డీజీపీ ఎం.మహేందర్‌రెడ్డి పోలీస్ అధికారులకు సూచించారు. శుక్రవారం పోలీస్ కమిషనరేట్ పోలీస్ కమిషనర్లు, జిల్లాల ఎస్పీలతో హైదరాబాబాద్ డీజీపీ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేరం ఎక్కడ చేసినా వెంటనే గుర్తించేందుకు దోహదపడే విధంగా పోలీస్ స్టేషన్ వారిగా గత 10 సంవత్సరాలు సీడీ ఫైల్స్ పరిశీలించి సమగ్ర నేరస్తుల జాబిత సిద్ధం చేయాలన్నారు. అందుకు అవసరమైన పోలీస్ బృందాలను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. అనంతరం నేరస్తుల వివరాలను ఫొటోతో సహా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి జియోట్యాగ్ అనుసంధానం చేయాలన్నారు. అదేవిధంగా ఇటీవల ప్రారంభించిన టీఎస్ కాప్ అప్లికేషన్‌పై సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని సూచించారు. సమావేశంలో అడిషినల్ డీసీపీ కే సురేష్‌కుమార్, ఏసీపీలు గణేష్, రాజేష్, ప్రసన్‌కుమార్, నరేష్‌రెడ్డి, సదానిరంజన్, వెంకటేశ్వర్లు, విజయబాబు, ఏఓ సత్యకుమార్, సీఐలు విజయకుమార్, ఆంజనేయులు, రమేష్, జారిరెడ్డి, వెంకన్నబాబు, నాగేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

పెళ్లి పేరుతో మోసం చేసిన వ్యక్తికి ఆరు నెలల జైలు

ఖమ్మం లీగల్, జనవరి 5 : ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి యువతిని మోసం చేసిన కేసులో నిందితుడు కుర్సం బాబురావుకు ఆరు నెలల కఠిన కారాగార జైలు శిక్ష తోపాటు రూ.10 వేల జరిమానా విధిస్తూ ఖమ్మం ప్రత్యేక మహిళా న్యాయస్థానం న్యాయమూర్తి ఎం లక్ష్మణ్ శుక్రవారం తీర్పు చెప్పారు. వివరాల్లోకి వెళ్తే.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలంలోని అచ్యుతాపురం గ్రామానికి చెందిన డాక్టర్‌గా పనిచేస్తున్న బాబురావు ఫిర్యాదితో పరిచయం పెంచుకుని పెళ్లి చేసుకుంటానని మాయ మాటలు చెప్పి శారీరకంగా లోబర్చుకున్నాడు. అనంతరం పెళ్లి చేసుకునేందుకు నిరాకరించడంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన దుమ్ముగూడెం పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో చార్జ్ షీటు దాఖలు చేశారు. కేసు పూర్వాపరాలను విచారించిన న్యాయమూర్తి నిందితునిపై నేరం రుజువు కావడంతో పై విధంగా తీర్పు చెప్పారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాపిక్యూటర్ కర్లపూడి శ్రీనివాసరావు వాధించగా లైజన్ ఆఫీసర్ నవీన్, కోర్టు కానిస్టేబుల్ నర్సింహులు, ఆయూబ్ సహకరించారు.

గుండెపోటుతో ఆర్టీసీ డ్రైవర్ మృతి



మృతి చెందిన నాగేశ్వరరావు

ఖమ్మం కమాన్‌బజార్, జనవరి 5 : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలోని ఖమ్మం డిపోలో డ్రైవర్‌గా పని చేస్తున్న నరాల నాగేశ్వరరావు(55) గుండెపోటుతో మృతిచెందారు. కార్మిక సంఘం నాయకులు తెలిపిన వివరాల ప్రకారం... గురువారం ఉదయం 10 గంటలకు విధుల నిమిత్తం ఖమ్మం నుంచి హైదరాబాద్‌కు బయలుదేరి తిరిగి రాత్రి 9.30 గంటలకు ఖమ్మం డిపోకు చేరుకున్నారు. డిపోలో ఆయిల్ బంక్‌లో బస్సును పెట్టి నగదును క్యాష్ కౌంటర్‌లో డిపాజిట్ చేసేందుకు వెళ్తుండగా ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. అక్కడున్న తోటి కార్మికులు చూసి వెంటనే 108కు సమాచారం అందించి నగరంలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షలు నిర్వహించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. వెంటనే కార్మికులు ఖమ్మం డిపో మేనేజర్‌కు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన డిపోకు వచ్చి వివరాలను తెలుసుకున్నారు. నరాల నాగేశ్వరరావుకు ఇద్దరు కుమారులున్నారు. మార్చిలో ఇతని ఉద్యోగ విరమణ ఉండటం గమనార్హం. నాగేశ్వరరావు మృతి పట్ల పలు సంఘాల నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

బాధిత మహిళలకు అండగా సఖి కేంద్రం



సభ్యులకు సూచనలిస్తున్న న్యాయమూర్తి వినోద్‌కుమార్

ఖమ్మం లీగల్, జనవరి 5 : ప్రభుత్వం ఏర్పాటు చేసిన సఖి సంస్థ బాధ్యులు బాధిత మహిళలకు అండగా నిలవాలని జిల్లా న్యాయసేవాసంస్థ కార్యదర్శి వినోద్‌కుమార్ అన్నారు. ఇటీవల సఖి కోసం నియమితులైన స్వచ్ఛంద సంస్థ సభ్యులు శుక్రవారం న్యాయమూర్తిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యాయ సహాయం, పోలీస్ సహాయం, వైద్య సహాయం వంటివన్నీ ఒకే కేంద్రంలో లభ్యమయ్యే ఈ సఖి కేంద్రంలోని సభ్యులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. మహిళలు, మైనర్ బాలికలకు అవసరమైన సమయంలో తక్షణమే స్పందించి సహాయం అందించాలన్నారు. సఖి కేంద్రానికి సంబంధించి ఎటువంటి న్యాయ సహాయాన్ని అందించడానికైనా న్యాయసేవా సంస్థ సిద్ధంగా ఉంటుందన్నారు. సఖి కేంద్రానికి వచ్చే కేసులకు సంబంధించి ఏమైనా కౌన్సెలింగ్ అవసరమైతే న్యాయసేవాసంస్థకు పంపవచ్చని సూచించారు. ఈ సందర్భంగా జాతీయ న్యాయసేవాసంస్థ రూపొందించిన వివిధ పథకాలను న్యాయమూర్తి వినోద్‌కుమార్ సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది లలిత, సాయిసంగీత తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో పూరిల్లు దగ్ధం



మంటలకు పూర్తిగా కాలిన పూరిగుడిసె

నేలకొండపల్లి, జనవరి 5 : మండలంలోని సుర్దేపల్లి గ్రామంలో శుక్రవారం ఉదయం ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు పూర్తిగా దగ్ధమైన సంఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన భార్యభర్తలు కర్నాటి శ్రీకాంత్, మానసలు నివసిస్తున్న పూరి గుడిసెలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగడంతో ఒక్కసారిగా మంటలు ఇంటిని వ్యాపించాయి. వెంటనే చుట్టు పక్కల వారు వచ్చి మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. ఇంట్లోని పలు గృహోపకరణాలు, ఇతర సామాగ్రి మంటలకు పూర్తిగా కాలడంతో సుమారు రూ.50 వేల రూపాయాల వరకు ఆస్తినష్టం జరిగింది.

గుట్కాలు తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

ఖమ్మం క్రైం, జనవరి 5 : ప్రజా ఆరోగ్య పరిరక్షణలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం నిషేధించిన గుట్కా, అంబర్ ప్యాకెట్లను తరలిస్తున్న వ్యక్తిని పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... టూటౌన్ పరిధిలోని లెనిన్ నగర్ ప్రాంతంలో అక్రమంగా గుట్కా రవాణా చేస్తున్నట్లు సమాచారం అందడంతో టాస్క్‌ఫోర్సు , టూటౌన్ పోలీసులు సంయుక్తంగా దాడి నిర్వహించగా అదే ప్రాంతానికి చెందిన ధార రవికుమార్ టీవీఎస్ మోటార్ వాహనంపై నిషేధిత గుట్కాను తరలిస్తుండగా అతడిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. అతని వద్ద నుంచి సుమారు రూ.50 వేల విలువ గల గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘనటపై టూటౌన్ సీఐ రాజిరెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ముగ్గుల సంస్కృతిని భావితరాలకు అందిద్దాం..



అల్లీపురంలో ముగ్గులు వేస్తున్న మహిళలు



బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే అజయ్, సతీమణి వసంతలక్ష్మి

రఘునాథపాలెం, జనవరి5 : ఇంటి వాకిళ్లలో ముగ్గులు వేసే తెలంగాణ సంస్కృతిని భావితరాలకు అందించి, మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుందామని ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ మహిళలకు సూచించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శుక్రవారం ఖమ్మం నగరం 7, 12, 13, 14, 15, 16డివిజన్లలో ముగ్గుల పోటీలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్, ఆయన సతీమణి పువ్వాడ వసంతలక్ష్మిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఇంటి ముంగిట్లో వేసిన ముగ్గు చూసే మహిళ ప్రావిణ్యాన్ని తెలుసుకోవచ్చునన్నారు.

ఏడాది ఖమ్మం నగరంలో ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి డివిజన్‌లోనూ నిర్వహించే ఈ ముగ్గుల పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేయడాన్ని చూస్తుంటే సంతోషంగా ఉందన్నారు. ముగ్గులు వేసే అనవాయితీ ప్రాచీన కాలం నుంచి మన తరాలు మనకిచ్చిన గొప్ప వరమన్నారు. ఈ నెల 12న జరిగే మెగా ముగ్గుల పోటీల్లో తమ సత్తా చాటి విలువైన బహుమతులను సొంతం చేసుకోవాలన్నారు. 7వ డివిజన్ అల్లీపురంలో టీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు రావూరి సైదుబాబు ఆధ్వర్యంలో జరిగిన ముగ్గుల పోటీల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కమర్తపు మురళి, గాజుల వసంత, మందడపు మనోహర్, చేతుల నాగేశ్వరరావు, టీఆర్‌ఎస్ జిల్లా నాయకులు రావూరి సైదుబాబు, డివిజన్ అధ్యక్షుడు సంక్రాంతి నాగేశ్వరరావు, పత్తిపాటి వెంకటేశ్వర్లు, వెనిగండ్ల నాగేశ్వరరావు, జవ్వాజి మస్తాన్, వీరస్వామి, రమణమ్మ, తాజుద్దీన్, రామారావు, పరమేష్, భిక్షపతి, సరళ, రెహమాన్, కోటయ్యరాజు, ఉపేందర్, కమర్తపు సరిత, లావణ్య, కురువెళ్ల మాదవి, నాగరాజు, సురేష్‌బాబు తదితరులు ఉన్నారు.

నూనె గింజల వాడకంపై

రక్షణాత్మక అంశాలేమిటి..?

పార్లమెంట్‌లో ఎంపీ పొంగులేటి లిఖితపూర్వక ప్రశ్న



ఖమ్మం సిటీ : ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ప్రకటన ప్రకారం జన్యుపరంగా సవరించిన ఆవపిండికి, దాని భద్రతపై వివరణాత్మక అధ్యయనం నిర్వహించకపోతే నూనె గింజల వాడకంపై రక్షణాత్మక అంశాలు ఏమైనా ఉన్నాయా..? అని ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పార్లమెంట్‌లో లిఖితపూర్వకంగా ప్రశ్నించారు. ఈ విషయంపై ప్రభుత్వం, శాస్త్రవేత్తలు, రైతులు, కార్యకర్తల సంస్థలు పర్యావరణ అంశాలపై ఏమైనా చర్చలు జరిపాయా..? అని అడిగారు. జన్యుపరంగా మార్పు చెందిన వాణిజ్య పంటల సాగుకు నిధుల మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వాలు సంప్రదింపులు జరిపాయా? అని అడిగారు. అందుకు ఫారెస్ట్ శాఖ మంత్రి డాక్టర్ మహేష్‌శర్మ సమాధానమిస్తూ ట్రాన్స్‌జెనిక్ ఆవాలు పర్యావరణ విడుదలకు సంబంధించి అంశాల విషయమై జన్యు ఇంజనీరింగ్ అప్రయిజ్ కమిటీ సూచన మేరకు 21-5-2017న జరిగిన 133వ సమావేశంలో ఆ విషయంపై సిఫార్సు చేసినట్లు తెలిపారు. అందులో వివిధ రకాల ప్రాతినిధ్యాల దరఖాస్తులను స్వీకరించిన ప్రభుత్వం వాటిని జన్యు ఇంజనీరింగ్ శాఖకు పరిశీలన నిమిత్తం పంపించిందన్నారు. ఈ విషయమై ప్రభుత్వం 2017న ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. జన్యుపరంగా మార్పు చెందిన పంటల ఉత్పత్తి, వినియోగం, ఎగుమతి, దిగుమతితో పాటు నిల్వలకు అనుగుణంగా ప్రమాదకర సూక్ష్మజీవులు పర్యావరణ చట్టం -1986 ప్రకారం నిర్ణయం తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అయినప్పటికీ ఏ రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నో -అబ్జక్షన్ సర్టిఫికెట్లు అవసరంలేదని స్పష్టం చేశారు.

25ఏండ్లకు కుటుంబం చెంతకు చేరిన వృద్ధుడు..



యాచారం సీఐ సమక్షంలో వృద్ధుని కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న అన్నం శ్రీనివాసరావు

రఘునాథపాలెం : అన్నం సేవాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న ఓ వృద్ధుడు 25ఏళ్ల తరువాత కుటుంబానికి చేరువ అయ్యాడు. అన్నం ఫౌండేషన్ అధినేత అన్నం శ్రీనివాసరావు గురువారం రంగారెడ్డి జిల్లా యాచారం పోలీసుల సమక్షంలో ఆ వృద్ధుడిని కుటుంబ సభ్యులకు అప్పగించాడు. అన్నం శ్రీనివాసరావు తెలిపిన ప్రకారం రంగారెడ్డి జిల్లా యాచారం మండలం నల్లవెల్లి గ్రామానికి చెందిన షేక్ చున్నుమియా 25ఏళ్ల క్రితం మతిస్థిమితం కోల్పోయి కుటుంబానికి దూరమయ్యాడు. ఈ క్రమంలో 6నెలల క్రితం రోటరీ నగర్ ప్రాంతంలో చెత్త కుప్పల వద్ద పడి ఉండగా స్థానికులు అన్నం శ్రీనివాసరావుకు సమాచారం అందించారు. స్పందించిన ఆయన చున్నుమియాకు సపర్యలు చేసి తన ఆశ్రమానికి చేర్చాడు. నాటి నుంచి ఆశ్రమంలో సేవలు పొందుతున్న చున్నుమియా ఇటీవలె మామూలు స్థితికి చేరుకుని తన కుటుంబ సభ్యుల వివరాలను అన్నం సభ్యులకు అందించాడు. దీంతో అన్నం శ్రీనివాసరావు శుక్రవారం రంగారెడ్డి జిల్లా యాచారంలో ఉండే చున్నుమియా కుటుంబాన్ని కలిసి సీఐ చంద్రకుమార్ సమక్షంలో అప్పగించాడు. అన్నం శ్రీనివాసరావు కృషిని చున్నుమియా కుటుంబసభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ సభ్యులు వేణుగోపాల్, అప్జల్ తదితరులు ఉన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ అమలుకు కృషి

ఎన్నెస్పీ గుడిసెవాసులకు ఆశ్రయం కల్పించేందుకు హామీ

నిర్వాసిత ప్రాంతాన్ని సందర్శించిన ఆర్జేసీ కృష్ణ



నిర్వాసితులతో మాట్లాడుతున్న ఆర్జేసీ కృష్ణ

మయూరిసెంటర్ : సాధారణ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నెస్పీ గుడిసెవాసులకు ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు కృషిచేస్తానని ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆర్జేసీ కృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం మమత రోడ్డులోని ఎన్నెస్పీ కాలువలపై గుడిసెలు వేసుకుని జీవిస్తున్న నిరుపేదల నివాసాలను ఇటీవల తొలగించిన విషయం తెలిసిందే. కాగా తమకు ఆశ్రయం కల్పించే విషయంపై ప్రభుత్వానికి నివేదించాలని కోరుతూ నిర్వాసితులు ఆర్జేసీ కృష్ణను సంప్రదించారు. దీంతో గుడిసెలు కూల్చివేసిన ప్రదేశాన్ని స్వయంగా సందర్శించిన ఆయన నిర్వాసితులతో మాట్లాడారు. సుమారు 15 సంవత్సరాలుగా తాము ఇక్కడే గుడిసెలు వేసుకుని జీవిస్తున్నామని, ఆక్రమణ పేరుతో తమగుడిసెలను తొలగించడంతో ఆవాసం కోల్పోయామన్నారు. దీంతో స్పందించిన ఆర్జేసీ కృష్ణ ఎన్నెస్పీ కాలువలపై గుడిసెలు వేసుకుని జీవిస్తున్న నిరుపేదలకు ఆశ్రయం కల్పిస్తామని ఎన్నికల సమయంలో కేసీఆర్ హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా ఇటీవల జరిగిన కార్పొరేషన్ ఎన్నికల సమయంలో స్పష్టమైన హామీ ఇచ్చారని వివరించారు. ఈ విషయమై ప్రభుత్వంతో చర్చించి నిర్వాసితులందరికీ ఆశ్రయం కల్పించేలా చర్యలు తీసుకుంటామని ఆర్జేసీ కృష్ణ స్పష్టం చేశారు.

సీపీ తఫ్సీర్ ఇక్బాల్‌కు ఎమ్మెల్యే మదన్‌లాల్ శుభాకాంక్షలు..



సీపీ తఫ్సీర్ ఇక్బాల్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మదన్‌లాల్

వైరా, నమస్తే తెలంగాణ, జనవరి 5 : ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్‌ను శుక్రవారం వైరా ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ ఖమ్మంలోని పోలీస్ కమిషనర్ కార్యాలయం నందు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో టీఆర్‌ఎస్ జిల్లా నాయకులు మచ్చా వెంకటేశ్వరరావు, వనమా విశ్వేశ్వరరావు, కట్టా కృష్ణార్జున్‌రావు, మండేపూడి సత్యనారాయణ, తిరపతయ్య, జర్నలిస్టులు కొత్తా వెంకటేశ్వరరావు, ఆదూరి ప్రేమ్‌కుమార్, పులి కృష్ణార్జున్‌రావు, నల్లబోలు వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

టీఆర్‌ఎస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



గోపీని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే అజయ్‌కుమార్

రఘునాథపాలెం, జనవరి5 : మండల పరిధి చిమ్మపూడి గ్రామానికి చెందిన టీఆర్‌ఎస్ కార్యకర్త దశరథ గోపి తండ్రి యల్లయ్య(75) ఇటీవలె అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే అజయ్‌కుమార్ చిమ్మపూడి చేరుకొని మృతుడు యల్లయ్య కుటుంబ సభ్యులను కలుసుకొని సానుభూతిని తెలియజేశారు. మృతుని కుమారుడు గోపికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు గుత్తా రవి, దొంతు సత్యనారాయణ, గ్రామశాఖ అధ్యక్షుడు సచ్చు రామారావు, గొర్రె శ్రీను, గుండ్ల ముత్తయ్య తదితరులు ఉన్నారు.

అత్యవసర సమావేశం ఏర్పాటు చేయండి..

కేఎంసీ కమిషనర్‌కు కార్పొరేటర్ల వినతి..

ఖమ్మం, నమస్తేతెలంగాణ : నగరంలో అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. భవన నిర్మాణ అనుమతులు, జనన, మరణ ధ్రువపత్రాలు, మ్యుటేషన్, ఓనర్‌షిప్ తదితర పత్రాల జారీలో నెలకొన్న జాప్యాన్ని నివారించే నిమిత్తం కలిసి చర్చిద్దామని కోరుతూ శుక్రవారం ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ ఆధ్వర్యంలో టీఆర్‌ఎస్ కార్పొరేటర్లు నగరపాలకసంస్థ కమిషనర్ సందీప్‌కుమార్‌ఝాకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు దాదాపు పది పద్నాలుగు అంశాలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. కార్యాలయంలో ఏ ఒక్క పనీ జరుగని కారణంగా డివిజన్ల పరిధిలో ప్రజలు తమని నిల దీస్తున్నారని, వారికి జవాబు చెప్పుకోలేక పోతున్నామని కార్పొరేటర్లు పేర్కొన్నారు. అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఒక్కో డివిజన్‌కు రూ.25 లక్షలు కేటాయించినప్పటికీ వాటికి అతీగతీ లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నగరపాలకంలో పుష్కలంగా నిధులు ఉన్నాయి, పనులు చేసుకోవటంలో వెనుకబడి పోయారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్ తమను నిలదీస్తున్నారని వారు వివరించారు. అదేవిధంగా కౌన్సిల్ సమావేశంలో ప్రవేశపెట్టేందుకు రూపొందిస్తున్న అజెండాల్లో కూడా తమప్రమేయం లేకపోవటం వలన ప్రజలకు అవసరమైన వసతులు చర్చకు రాకుండా పోతున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ముందస్తు సమావేశం ఏర్పాటు చేసి, కార్పొరేటర్ల అభిప్రాయాలను అడిగి తెలుసుకుని అజెండాలను రూపొందించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ సందీప్‌కుమార్‌ఝా పరిశీలించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. నగరాభివృద్ధికి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కలిసి పనిచేద్దామని ఆయన సూచించారు. కమిషనర్‌కు వినతిపత్రం అందించిన వారిలో డిప్యూటీ మేయర్ బత్తుల మురళీప్రసాద్, కార్పొరేటర్లు పగడాల నాగరాజు, ధరావత్ రామ్మూర్తి, పాలడుగు పాపారావు, మచ్చా నరేందర్, ఎండీ షౌకత్‌అలీ, జంగం భాస్కర్, పునుకుల నీరజ, కనకం లక్ష్మి, బుర్రి కృష్ణవేణి, నీలం జయమ్మ తదితరులు ఉన్నారు.


కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్లు

ఇంటింటికీ తాగునీరు అందించడమే ధ్యేయం

మయూరిసెంటర్ : ఇంటింటికీ తాగు నీటిని అందించడమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని డిప్యూటీ మేయర్ బత్తుల మురళీప్రసాద్ అన్నారు. శుక్రవారం నగరంలోని 24వ డివిజన్‌లో మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్నారని, బంగారు తెలంగాణలో మనమంతా భాగస్వామ్యమవుదామని ఆయన అన్నారు. డివిజన్‌లో సుమారు 16కిలోమీటర్ల పైప్‌లైన్ పనులకు ఆయన కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యకుడు కృష్ణమోహన్, మాజీ ఎంపీటీసీ శేఖర్, డివిజన్ నాయకులు రాము, కోటి, వెంకటేశ్వరరావు, రాధిక, శాంత, స్వరూపారాణి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ప్రీ స్కూల్ విద్యపై అవగాహన..

రఘునాథపాలెం : అంగన్‌వాడీ కేంద్రాల్లోనే గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు మంచి పౌష్టికాహారం లభిస్తుందని చిమ్మపూడి గ్రామ సర్పంచ్ రాగా యల్లమ్మ అన్నారు. శుక్రవారం మండలపరిధి చిమ్మపూడి గ్రామానికి చెందిన అంగన్‌వాడీ-3వ సెంటర్‌లో 4-5సంవత్సరముల పిల్లలకు చెప్పే ప్రీ స్కూల్ విద్యపై తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం జరిగింది. అంతేకాక చిన్నారులకు అందించే పోషక విలువలపై అంగన్‌వాడీ టీచర్ శ్రీలక్ష్మి తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం చిన్నారుల పురోగతిని తెలియజేసే ప్రోగ్రెస్‌కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రం టీచర్ శ్రీలక్ష్మి, ఆయా నాగమణి, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు నోట్‌బుక్స్ వితరణ..

రఘునాథపాలెం, జనవరి5 : ఖమ్మం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని కొత్తగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్ల వితరణ కార్యక్రమం జరిగింది. లయన్స్ క్లబ్ బాధ్యులు తన్నీరు శోభారాణి, వజ్రపు సత్యనారాయణ, అచ్చిరెడ్డిలు పాల్గొని విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సీహెచ్ నాగేశ్వరరావు, హెచ్‌ఎం వీ వినోదరాణి, కమిటీ చైర్మన్ జి శ్రీనివాసరావు, హైస్కూల్ హెచ్‌ఎం నందూలాల్, టీఆర్‌ఎస్ పార్టీ ప్రధానకార్యదర్శి సత్తి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల సాధనకు కృషిచేయండి..

ఖమ్మం క్రైం, జనవరి5 : బాలల పట్ల అందరూ స్నేహపూర్వకంగా మెలగాలని, వారి హక్కులను కాపాడటానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ అన్నారు. శుక్రవారం సీపీ కార్యాలయంలో 'బాలల స్నేహ పూరిత ప్రదేశాలు, బాల్య వివాహాల ద్వారా బాలల కలలకు తాళం వేయవద్దు' అనే అంశంతో ఉన్న బాలల హక్కుల పోస్టర్‌ను సీపీ తఫ్సీర్ ఇక్బాల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల హక్కులను కాపాడే క్రమంలో బాలల సంక్షేమ సమితి, పోలీస్, బాలల వసతిగృహాలు తగు చర్యలు తీసుకోవాలని, బాల్య వివాహాలపై అందరికీ అవగాహన కల్పించి వాటిని నిరోధించాలన్నారు. అందరి సహకారంతో బాలలకు స్నేహపూరిత సమాజాన్ని అందిచవచ్చు అన్నారు. ఆపరేషన్ స్మైల్ ఫేస్-4 ద్వారా తప్పిపోయిన బాలల, బాలకార్మికులు, బడిమానేసిన బాలల వివరాలను సేకరించటం జరుగుతుందని తెలిపారు. స్కోప్ ఆర్టి గర్ల్స్ అడ్వొకసి అలయెన్స్, చైల్డ్‌లైన్ 1098 ద్వారా బాలల పరిరక్షణకు సంబంధించి వివిధ కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ కొల్లు సురేష్‌కుమార్, డాక్టర్ కూరపాటి ప్రదీప్, స్కోప్ ఆర్టి జీఏఏ సమన్వయకర్త అరుణసందీప్, చైల్డ్‌లైన్ సమన్వయకర్త శ్రీనివాస్,రాణి, రఘురాం, కొండల్, భారతి, నాగమణి, విద్యార్థినులు ఆసిఫానూర్, గాయత్రి, అఖిలా తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్

ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ నేటి పర్యటన..



ఖమ్మం, నమస్తే తెలంగాణ: ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ నేడు పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని ఆయన వ్యక్తిగత సహాయకుడు రవికిరణ్ తెలిపారు. శనివారం ఉ. 9గంటల నుంచి మల్లేపల్లి, రాంక్యాతండా, ఈర్లపుడి, పంగిడి పంచాయతీ పరిధుల్లో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేస్తారు. సాయంత్రం 5గంటల నుంచి 6, 12, 18, 19, 20, 21 డివిజన్లలో జరుగు ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేయనున్నారు.

సీనియర్ సిటిజన్స్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

మయూరిసెంటర్, జనవరి5 : సీనియర్ సిటిజన్స్ సంఘం చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి, చీఫ్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ (హైద్రాబాద్) అన్నారు. శుక్రవారం నగరంలోని ఐఎంఏ హాల్‌లో జరిగిన సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఇండియన్ రెడ్‌క్రాస్‌సొసైటీ లక్ష్యాలను, ఉద్దేశాలను ఆయన వివరించారు. రెడ్‌క్రాస్ సొసైటీ సంస్థ సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని ఆయన సూచించారు. రెడ్‌క్రాస్ సొసైటీ కార్యాలయం కోసం ప్రభుత్వ స్థలంను సేకరించి సేవలను విస్తృతపర్చాలని ఆయన అన్నారు. అనంతరం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ రాజేష్‌గార్గే, సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్, కలివెల్లి విజయ్‌కుమార్‌లు మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సొసైటీ సేవలతో పాటు వయోవృద్ధుల సంక్షేమం కోసం పాటుపడుతూ సేవపరమావధిగా ముందుకు వెళ్తున్నామని వారన్నారు. ఖమ్మం జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఎగ్జిక్యూటీవ్ అధ్యక్షుడు డాక్టర్ జయచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడా సామగ్రి పంపిణీ

ఖమ్మం ఎడ్యుకేషన్ : లయన్స్ క్లబ్ ఆఫ్ డైమండ్ ఆధ్వర్యంలో ఎన్ఎస్‌పీ కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రూ.11వేల విలువైన క్రీడా సామగ్రి శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ గవర్నర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ...పిల్లలకు చదువుతో పాటు ఆటలు కూడా మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ చైర్మన్ యలమద్ది వెంకటేశ్వర్లు, చక్రధర్‌రావు, ఎస్ఎంసీ చైర్మన్ సంగీత, సత్యనారాయణరెడ్డి, మోత్కూరి పాపారావు, లక్ష్మణమూర్తి పాల్గొన్నారు.

ఒప్పంద అధ్యాపకుల క్యాలెండర్ ఆవిష్కరణ..

ఒప్పంద అధ్యాపకుల సంఘం క్యాలెండర్‌ను శుక్రవారం నయాబజార్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్స్ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కేఎస్ రామారావు, అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షుడు సతీష్, విజయలక్ష్మి, శంకర్‌రాజు పాల్గొన్నారు.

అసాంఘిక శక్తుల ఆటకట్టిస్తాం..: కమిషనర్

ఖమ్మం, నమస్తే తెలంగాణ : నగర పాలకసంస్థ పరిధిలోని దానవాయిగూడెం డంపింగ్‌యార్డుకు గత రెండు రోజుల క్రితం గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. దీంతో డంపింగ్‌యార్డులో మంటలు చెలరేగాయి. తద్వారా ఒకరకమైన దుర్వాసన, విపరీతంగా పొగ వ్యాపించటంతో పరిసర ప్రాంతాలైన దానవాయిగూడెం, రామన్నపేట, టీఎన్జీవోస్ కాలనీ, బీసీ కాలనీలకు చెందిన ప్రజలు ఉక్కిరి బిక్కిరి అయ్యారు. సమాచారం అందుకున్న కేఎంసీ కమిషనర్ సందీప్‌కుమార్‌ఝా తక్షణమే రంగంలోకి దిగారు. అర్ధరాత్రి డంపింగ్‌యార్డుకు వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. ఇంజనీరింగ్, పారిశుద్ధ్యం విభాగాల అధికారులను, సిబ్బందిని రప్పించి మంటలను అదుపు చేసేందుకు శతవిధాలా ప్రయత్నించారు. నగరపాలకం వాటర్ ట్యాంకర్లు, అగ్నిమాపకశాఖ యంత్రాంగం సహకారంతో మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ సందీప్ మాట్లాడుతూ దానవాయిగూడెం కాలనీకి సమీపంలోని డంపింగ్‌యార్డుకు కొందరు అసాంఘిక శక్తులు నిప్పు పెడుతున్నాయని పేర్కొన్నారు. వాతావరణ కాలుష్యాన్ని కలుగజేసేందుకు, నగరపాలకసంస్థపై అపవాదులు సృష్టించేందుకే వారు ఇటువంటి ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. ఈ విషయాన్ని నగర, డంపింగ్‌యార్డు స్థానిక ప్రజలు గ్రహించాలని కోరారు. త్వరలోనే అసాంఘిక శక్తుల ఆటలు కటిస్తామని కమిషనర్ సందీప్ హెచ్చరించారు.


మంటలను అదుపు చేస్తున్న సిబ్బంది

ఐసీడీఎస్ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

మామిళ్లగూడెం : జిల్లా స్త్రీ శిశు, వికలాంగుల, వయోవృద్ధుల శాఖ ఉద్యోగుల నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ శుక్రవారం నగరంలోని టీఎన్‌జీవో ఫంక్షన్‌హాల్‌లో జరిగింది. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తుల రవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీఎన్‌జీవో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పీ రామయ్య, బాలకృష్ణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఉద్యోగులతో కలిసి క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..రానున్న రోజుల్లో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అభివృద్ధిలో ఉద్యోగులు ముందంజలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవో నగర అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసరావు, శ్రీధర్, నాయకులు బుల్లెట్ శ్రీను, నగర ప్రచార కార్యదర్శి అచ్యుత్‌రావు, లక్ష్మీకుమారితో పాటు జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల్లో పనిచేస్తున్న ఐసీడీఎస్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ బిల్లు ఆమోదింపచేయాలని వినతి..

మయూరిసెంటర్, జనవరి5 : ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదింపచేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ పిచ్చయ్య ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని బీజేపీ కార్యాలయ ఆవరణలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి శ్రీధర్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పిచ్చయ్య మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ సమస్యను పరిష్కరిస్తామని ఆనాడు బీజేపీ బాధ్యులు తెలిపారని, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఆయన వినతిలో కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకుడు తూరుగంటి అంజయ్య మాదిగ, నాయకులు వెంకటేశ్వర్లు, నాగభూషణం, ప్రభాకర్, రాము, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నగరంలో ముమ్మరంగా ఎస్సీ లబ్ధిదారుల ఎంపికలు..

ఖమ్మం, నమస్తేతెలంగాణ : తెలంగాణ ప్రభుత్వం 2017-2018 సంవత్సరానికి గాను ప్రకటించిన ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు సంబంధించి లబ్ధిదారులను ఎంపికచేసే ప్రక్రియ నగరంలో ముమ్మరంగా సాగుతున్నది. మునుపటికి భిన్నంగా ఒక ప్రణాళికా బద్ధంగా కార్యాచరణ రూపొందించిన కమిషనర్ సందీప్‌కుమార్‌ఝా వార్డు సభలను నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగానే శుక్రవారం నగరంలోని పలు డివిజన్లలో ఎస్సీ రుణాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో కేఎంసీ మేయర్ పాపాలాల్, కమిషనర్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.


డ్రా తీస్తున్న దృశ్యం

వెలుగుమట్ల పాఠశాలను తనిఖీ చేసిన డీఈవో..

రఘునాథపాలెం, జనవరి5 : ఖమ్మం నగరం గొల్లగూడెంలో గల వెలుగుమట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖాధికారి వాసంతి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఉదయం ప్రార్థన సమయానికి 15నిమిషాల ముందే పాఠశాలకు చేరుకొని ఉపాధ్యాయులు సరైన సమయానికి హాజరౌతున్నారా..లేదా..? ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం పాఠశాల నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడ రికార్డులను పరిశీలించారు.

పాలేరు ప్రగతికి పెద్దపీట..!



- మౌలిక వసతులు, సీసీ రోడ్ల నిర్మాణానికి రూ. 30కోట్లకు పరిపాలనా అనుమతులు
- ఆర్అండ్‌బీ కింద మరో రూ.40కోట్లు విడుదల
- త్వరలో గ్రామాల్లో పనులు ప్రారంభించనున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- హర్షం వ్యక్తం చేస్తున్న నియోజకవర్గ ప్రజలు

ఖమ్మం రూరల్, జనవరి 5 : రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తుమ్మల నాగేశ్వరరావు పాలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం పాలేరు అభివృద్ధికి పెద్దపీట వేశారు. అందులో భాగంగానే నియోజకవర్గం లోని రోడ్లకు మహర్దశ పట్టింది. ప్రతీ గ్రామానికి బీటీ రోడ్డు, మండల కేంద్రా లకు డబుల్ రోడ్డు నిర్మించి రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచారు. అలాగే నియోజకవర్గంలోని మున్నేరు, ఆకేరు, పాలేరులపై చెక్‌డ్యామ్, వంతెనల నిర్మాణానికి రూ. 80కోట్లు కేటాయించి ప్రారంభ పనులకు మంత్రి తుమ్మల శంకుస్థాపన చేశారు. ఖమ్మం రూరల్ మండలంలోని ఐదు రహదారులు, తిరు మలాయపాలెం మండలానికి నాలుగు రహదారులకు గాను రూ.40.27కోట్లు నిధులు మంజూరు చేశారు. వాటిలో ఇప్పటికే తెల్దారుపల్లి- వెంకటగిరి రహ దారి నిర్మాణ పనులకు గాను రూ.4.50కోట్లు, రెడ్డిపల్లి మారెమ్మతల్లి ఆలయం నుంచి కేంద్రీయ విద్యాలయం వరకు రూ.3.80కోట్లు, మంగళగూడెం-లకా వత్‌తండా వరకు రహదారి నిర్మాణానికి గాను రూ.2.62కోట్లు, ఎం.వీపా లెం-తిరుమలాయపాలెం రహదారి వరకు గాను రూ. 2.75కోట్లు, గుండాల తండా-తోడియాలగూడెం వయా తనగంపాడు లింక్ రహదారి నిర్మాణానికి కలిపి 9.50కోట్లు, తిరుమలాయపాలెం మండలంలోని తాళ్లచెరువు నుంచి ఖమ్మం రోడ్డు వరకు రూ.4.25కోట్లు, చింతపల్లి క్రాస్ రోడ్డు-తిరుమలాయ పాలెం ఎంపీడీవో కార్యాలయం వయా కొక్కిరేణి రహదారికినుంచి రూ.4.40కోట్లు, మంగళిబండతండా- గుండెపుడి రహదారి నిర్మాణానికి గాను రూ. 2.50కోట్లు, చెగొమ్మ- తెట్టెలపాడు వయా గోపాలపురం రోడ్డు నిర్మాణానికి గాను రూ. 5.95కోట్లు నిధులు విడుదల చేశారు. వీటికి సంబం ధించి పనులకు త్వరలో మంత్రి తుమ్మల శంకుస్థాపన చేయనున్నారు.

నియోజకవర్గంలో మౌలిక వసతులు, సీసీరోడ్లకు రూ. 30కోట్లు మంజూరు.. రూరల్ మండలంలోని 16 పనుల్లో సీసీరోడ్లకు, పంచాయతీ భవన నిర్మాణా లకు గాను రూ. 76లక్షల నిధులు విడుదల చేయడం జరిగింది. నేలకొండపల్లి మండలంలో గల గ్రామాల్లో సీసీ రోడ్లకు గాను రూ. 50లక్షలు. కూసుమంచి మండలంలోని వివిధ గ్రామాల్లో 11 సీసీ రోడ్ల నిర్మాణానికి గాను రూ.55లక్షలు. తిరుమలాయపాలెం మండలంలోని 15 పనులకు గాను రూ.54లక్షలు మంజూరయ్యాయి. వాటిలో రూరల్ మండలంలోని గోళ్లపాడు పంచాయతీ భవన నిర్మాణ పూర్తికోసం రూ.5లక్షలు, ముత్తగూడెం పంచా యతీ భవన నిర్మాణానికి రూ.5లక్షలు, తనగంపాడు పంచాయతీ భవన నిర్మా ణానికి రూ.5లక్షలు, మంగళగూడెంలో ప్రార్ధన మందిరం కోసం రూ.5లక్షలు, ఎస్సీ కమ్యూనిటీ హాల్ మద్దులపల్లిలో నిర్మాణానికి గాను రూ.5లక్షలు, మిగి లిన నిధులను సీసీరోడ్లకు కేటాయించారు. నేలకొండపల్లిలోని ముజ్జుగూ డెంలో కబరస్థాన్ వాల్ నిర్మాణానికి రూ. 5లక్షలు, బోదులబండ పీహెచ్‌సీ ప్రహరీ నిర్మాణానికి రూ. 5లక్షలు కాగా మిగిలిన నిధులను సీసీ రోడ్లకు కేటా యించారు. కూసుమంచి మండలంలోని 11 పనులు సీసీరోడ్లకే నిధులు కేటా యించారు. తిరుమలాయపాలెం మండలంలోని సబ్‌సెంటర్ భవనం మేడే పల్లికి రూ.5లక్షలు, గోపాలమిత్ర భవనం, ప్రహరీకి మేడపల్లికి రూ. 8లక్షలు, బీరోలు పంచాయతీ భవనం పూర్తికి రూ.5లక్షలు, తిరుమలాయపాలెం పంచాయతీ భవనం పూర్తికి రూ. 5లక్షలు, బచ్చోడు హైస్కూల్ ప్రహరీ నిర్మా ణానికి రూ.5లక్షలు, హైదర్‌సాయిపేట కమ్యూనిటీ హాల్‌కు రూ.3లక్షలు, తిరు మలాయపాలెం మండల పరిషత్ కార్యాలయం ప్రహరీకి రూ. 5లక్షలు, మిగి లిన నిధులు సీసీరోడ్లకు కేటాయించారు. వచ్చే వేసవి వరకు నియోజకవర్గం లోని రహదారులన్నీ సరికొత్త శోభను సంతరించుకోనున్నాయి. రహదారుల నిర్మాణ పనుల నాణ్యతలో తేడా లేకుండా పనులు జరిగేలా సంబంధిత అధి కారులు పర్యవేక్షణ చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. రహదారులను అందంగా నిర్మాణం చేయాలని మంత్రి తుమ్మల సంబంధిత అధికారులకు జారీ చేశారు. రాజకీయాలకతీతంగా నిధులు కేటాయించి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తుండడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవ ర్గంలోని ఒక్క రహదారులే కాకుండా మిషన్ భగీరథ పథకంతో ప్రతి ఇంటికి తాగునీరు అందించాలనే లక్ష్యంతో రూ.558కోట్లతో పనులు పూర్తయ్యాయి. ఈ వేసవికాలంలో నియోజకవర్గంలోని పలు గ్రామాలకు తాగునీరు ఇవ్వా లనే లక్ష్యంతో మంత్రి తుమ్మల ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన మారుమూల గ్రామాలకు పైపులైనుమార్గాలను ఏర్పాటు చేస్తున్నారు. మిషన్‌భగీరథ అధికారులు సైతం అకుంఠిత లక్ష్యంతో పనిచేస్తున్నారు. త్వరలో రాష్ట్రరోడ్లు భవనాల శాఖ మంత్రి కేటాయించిన సీసీరోడ్లు, మౌలిక వసతులు, ఆర్అండ్‌బీ రహదారు లకు ఆయన శంకుస్థాపనలు చేయనున్నారు. ప్రారంభ పనులకు సంబంధిత అధికారులు సమాయత్తం అవుతున్నారు.

అభివృద్ధే మంత్రంగా మంత్రి పనిచేస్తున్నారు : ఆత్మ చైర్మన్ మద్ది మల్లారెడ్డి



పాలేరులో అభివృద్ధే మంత్రంగా పనిచే స్తున్న మంత్రి తుమ్మలను నియోజకవర్గ ప్రజలు ఎన్నటికీ మరవరు. ఆయన చేస్తున్న పనులు చిరకాలం గుర్తుండేలా ఉన్నాయి. ఇరిగేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ కనబ రిచి అధిక నిధులు కేటాయించారు. దీంతో పాటు గ్రామాల్లో సీసీరోడ్లు, మౌలిక వసతులకు సైతం ఇంత పెద్ద సంఖ్యలో నిధులు కేటాయించడం హర్షిం చదగింది. వచ్చే ఎన్నికల్లో పాలేరులో అన్నిపార్టీలు స్వచ్ఛందంగా మంత్రి తుమ్మలనే బలపరచాలి. ఆ దిశగా పార్టీలు ఆలోచించాలి.

అభివృద్ధి కోసమే నామినేషన్ల ఉపసంహరణ

మరింత అభివృద్ధి చేయాలనే స్వచ్ఛందంగా విరమించుకున్నాం

విలేకర్ల సమావేశంలో ఎంపీటీసీ అభ్యర్థులు ఉపేంద్రమ్మ, సక్కి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీటీసీ అభ్యర్థులు

కూసుమంచి, నమస్తే తెలంగాణ : కూసుమంచి మండలం మరింత అభి వృద్ధి కోసమే స్వచ్ఛందంగా నామినేష న్‌ను విరమించుకున్నామని ఎంపీటీసీ నామినేషన్ వేసిన అభ్యర్థులు ఉపేం ద్రమ్మ, సక్కిలు తెలిపారు. జక్కేపల్లి ఎంపీటీసీ ఉప ఎన్నిక కోసం నాలుగు పార్టీలకు చెందిన అభ్యర్థులు నామినే షన్ దాఖలు చేయగా, శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బోడ ఉపేం ద్రమ్మ, టీడీపీ అభ్యర్థి బానోతు సక్కి తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. ఈ మేరకు ఉపసంహరణ పత్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ధన్‌రాజుకు అందించగా, అనంతరం కూసుమంచి మండల కేంద్రంలోని వీరవెల్లి నాగేశ్వరరావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎంపీటీసీ అభ్యర్థులు మాట్లాడారు. సీమాంధ్ర పాల నలో పాలేరు నియోకజకవర్గం అత్యంత కరువు పీడిత ప్రాంతంగా ఉండేదని అన్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అద్భుతంగా పాలేరు నియోజకవర్గాన్ని అభి వృద్ధి చేస్తున్నారని అన్నారు. గోరిలపాడుతండా ప్రజలు 60ఏళ్లుగా వంతెన లేక ఇబ్బందులు పడుతున్నా రని, ఏ ప్రభుత్వం కూడా అక్కడ వంతెనను మంజూరు చేయలేదని, కానీ మంత్రి గోరిలపాడుతండా టూ బురేన్‌గుంటతండా మార్గానికి ఎన్ఎస్‌పీ కాలువపై వంతెనను మంజూరు చేశారని, తద్వారా మా కష్టాలకు ఫుల్‌స్టాప్ పడినట్లేనన్నారు. ఉపేంద్రమ్మ మాట్లాడుతూ.. మా గ్రామానికి సీసీ రోడ్లు ఇచ్చిన ఘనత మంత్రి తుమ్మల నాగేశ్వరరావుదేనన్నారు. ఆయన వల్ల మండలం, నియోజకవర్గం మరింత అభి వృద్ధి అవుతుందనే ఉద్దేశంతోనే మే నిర్ణయించుకున్నామని అన్నారు. అందుకే స్వచ్ఛందంగా విత్‌డ్రాలు చేసుకున్నామన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మా నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి చేస్తారని, మరింత అభివృద్ధి కనిపిస్తుందనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ జూకూరి గోపాల్‌రావు, ఎంపీపీ రామసహాయం వెంకట్‌రెడ్డి, జడ్పీటీసీ వడ్తియా రాంచంద్రునాయక్, వైస్ ఎంపీపీ బారీ శ్రీను, జిల్లా రైతు సమితి సభ్యులు వీరవెల్లి నాగేశ్వరరావు, జర్పుల బాలాజీ నాయక్, మండల కోఆర్డినేటర్ జొన్నలగడ్డ రవికుమార్, మాజీ ఎంపీపీ యడవల్లి ముత్యయ్య, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు బి.సుధాకర్‌రెడ్డి, ఆసీఫ్‌పాషా, బారీ వీరభద్రం, మల్లీడు వెంకటేశ్వరరావు, కోఆప్షన్ సభ్యుడు అహ్మద్‌అలీ, మాదాసుఉపేందర్, చందా, ఎండీ.ఆజీజ్, వడ్తియా జగిత్యా, ఎంపీటీసీ బానోతు శ్రీనునా యక్, పూల్‌సింగ్ పాల్గొన్నారు.

ఇద్దరు అభ్యర్థుల నామినేషన్ ఉపసంహరణ : ఎన్నికల రిటర్నింగ్ అధికారి ధన్‌రాజ్

జక్కేపల్లి ఎంపీటీసీ ఉప ఎన్నిక కోసం నామిషన్ దాఖలు చేసిన ఇద్దరు అభ్యర్థులు నామినేషన్లు ఉపసం హరించుకున్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ధన్‌రాజ్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. జక్కేపల్లి ఎంపీటీసీ ఉపఎన్నిక కోసం టీఆర్ఎస్ అభ్యర్థిగా బానోతు వీరభద్రమ్మ, కాంగ్రెస్ అభ్యర్థిగా బోడ ఉపేంద్రమ్మ, టీడీపీ అభ్యర్థిగా బానోతు సక్కి, సీపీఎం అభ్యర్థిగా బానోతు భారతి నామి నేషన్ దాఖలు చేశారని తెలిపారు. అయితే ఈనెల 5 నుంచి 6 వరకు అభ్యర్థుల నామినేషన్ ఉపసంహ రణ కార్యక్రమం ఉందని, అందులో భాగంగానే శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బోడ ఉపేంద్రమ్మ, టీడీపీ పార్టీ అభ్యర్థి బానోతు సక్కిలు నామినేషన్లను ఉపసంహరించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో విద్యాచందన, ఈవోపీఆర్డీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు : ఎంపీటీసీ ఉపఎన్నికకు టీఆర్ఎస్ అభ్యర్థి బానోతు వీరభద్రమ్మకు పలు పార్టీల అభ్యర్థులు సంపూర్ణ మద్దతు తెలిపారు. నియోజకర్గంలో అభివృద్ధికి ఆకర్షితులైన కాంగ్రెస్ అభ్యర్థి ఉపేంద్రమ్మ, టీడీపీ అభ్యర్థి సక్కిలు స్వచ్ఛందంగా మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లి నామి నేషన్లను ఉపసంహరించుకున్నారు. మాపై ఎలాంటి ఒత్తిడి లేదని, స్వచ్ఛందంగా అభివృద్ధి పథకాలను చూసి విత్‌డ్రా చేసుకున్నామని తెలిపారు. అందుకే టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి సంపూర్ణ మద్దతు తెలిపా మని స్పష్టం చేశారు.

ఐసీడీఎస్ అభివృద్ధిలో ఆయాలదే కీలకపాత్ర

- వరంగల్ రీజినల్ ఆర్జేడీ పీ రాములు
- బాలలకు సేవ చేస్తే భగవంతునికి చేసినట్లే
- ఆయాల అవగాహన సదస్సులో డీడబ్ల్యూపీ వరలక్ష్మి





సదస్సుకు హాజరైన ఆయాలు, మాట్లాడుతున్న ఐసీడీఎస్ ఆర్జేడీ పీ రాములు

మామిళ్లగూడెం, జనవరి 5 : స్త్రీ శిశు సంక్షేమ శాఖ అభివృద్ధిలో అంగన్‌వాడీ ఆయాలదే కీలకపాత్ర అని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ వరంగల్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ పీ రాములు అన్నారు. గురువారం నగరంలోని మహిళా ప్రాంగణంలో జిల్లా వ్యాప్తంగా ఎంపికైన నూతన అంగన్‌వాడీ ఆయాలకు శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. రెండురోజుల పాటు జరిగే ఈ శిక్షణ కార్యక్ర మాన్ని జేడీ రాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాతా శిశు సంరక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయడం జరు గుతుందన్నారు. అందులో భాగంగానే గత కొద్ది రోజుల క్రితం జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా టీచర్ పోస్టులను సైతం భర్తీ చేశామన్నారు. రానున్న రోజుల్లో అంగన్‌వాడీ కేంద్రా లకు వచ్చే లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందించి వారి మన్న నలు చూరగొందాలని ఆయన సూచించారు. ముఖ్యంగా అంగ న్‌వాడీ కేంద్రాల బలోపేతంలో ఆయాలు ముఖ్యభూమిక పోషిం చాల్సి ఉంటుందన్నారు. కేంద్రాలకు వచ్చే చిన్నారులను కంటికి రెప్పలా చూసుకుంటూ వారికి నాణ్యమైన పోషకపదార్థాలను అందించాలన్నారు. కేంద్రాలలో వంట పాత్రలు, పోషక పదా ర్థాల్లో ఈగలు, దోమలు రాకుండా చూసుకోవాలన్నారు. గ్యాస్, కరెంట్ తదితర విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. కేంద్రాలకు వచ్చే గర్భిణులు, బాలింతల పట్ల మర్యాదగా ప్రవర్తించి వారి మన్ననలను చూరగొందాలని ఆయన పేర్కొన్నారు. కేంద్రం పరిధిలోని పిల్లలందరూ కేంద్రా లకు వచ్చే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. త్వరలోనే తాను జిల్లా అధికారులతో కలిసి అన్ని ప్రాజెక్టులలో అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోనే ఖమ్మం జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన సూచించారు. జిల్లాలో ఐసీడీఎస్ అభివృద్ధికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ఆయన తెలిపారు.

బాలలకు సేవ చేస్తే భగవంతునికి చేసినట్లే : జిల్లా సంక్షేమ అధికారి రాయపూడి వరలక్ష్మి

పిల్లలు దేవుడుతో సమానమని పిల్లలకు సేవ చేస్తే దేవునికి సేవ చేసినట్లేనని జిల్లా సంక్షేమ అధికారి రాయపూడి వరలక్ష్మి అన్నారు. మహిళా ప్రాంగణంలో నూతన ఆయాలకు జరుగు తున్న శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా ఆర్జేడీతో పాటు హాజరయ్యారు. ఆయాల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో ఉన్నత చదువులు చదివిన వారు కూడా ఉన్నారన్నారు. అయితే పిల్లలకు సేవలు చేసే సమయంలో తాము ఎంతో చదివామని, ఇలాంటి సేవలు చేయడమేమిటనే ఆలోచన రాకుండా సొంత తల్లుల వలే పిల్లలను చూసుకోవాలన్నారు. సమాజంలో నాల్గవ తరగతి ఉద్యోగిగా పనిచేసిన వారెందరో రాష్ట్ర, దేశ స్థాయి అధి కారులు అయిన సందర్భాలు ఉన్నాయని ఆమె తెలిపారు. చివరి మెట్టుకు చేరుకోవాలంటే మొదటి మెట్టు ఎక్కడంతోనే సాధ్యప డుతుందనే మాట గుర్తు పెట్టుకోవాలని ఆమె సూచించారు. ప్రస్తుతం ఎంపికైన వారిలో 25 సంవత్సరాలలోపు వారే ఉండటం సంతోషదాయమన్నారు. యువతులు ఎక్కువగా ఉండటం కూడా ఐసీడీఎస్‌కు కలిసివచ్చే అవకాశముందన్నారు. రానున్న రోజుల్లో అంగన్‌వాడీ ఆయాలే విద్యార్హతలను బట్టి టీచర్లు అయ్యే అవ కాశం కూడా ఉంద న్నారు. ఈ విషయా న్ని దృష్టిలో ఉంచు కుని అంకితభావంతో పనిచేసి కేంద్రానికి, సెక్టార్‌కు, ప్రాజెక్టుకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆమె సూచించారు. కార్యక్ర మంలో ఖమ్మం అర్బన్ ప్రాజెక్టు అధి కారి కవిత, హైదరా బాద్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ నుంచి శిక్షకులు, వివిధ మండలాల నుంచి వచ్చిన అంగన్ వాడీ ఆయాలు తదిత రులు పాల్గొన్నారు.

10 నుంచి వారబంధీ

వైరా, నమస్తే తెలంగాణ, జనవరి 5: వైరా రిజర్వాయర్ ఆయకట్టు కింద పంటలు సాగుచేస్తున్న రైతులకు ఈనెల10 నుంచి వారబంధీ అమలు చేస్తున్నామని నీటిపారుదలశాఖ డీఈ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 5వ తేది నుంచి అమలు చేయాల్సిన వారబంధీని 10 నుంచి అమలు చేస్తున్నామని, ప్రస్తుతం రైతులు రిజర్వాయర్‌లో నీటి నిల్వ తక్కువగా ఉండటం వలన నీటిని పొదుపుగా వాడుకోవాలని తెలిపారు. ఈ నెల10నుంచి వారబంధి ప్రారంభమవుతుందని, ఈ వారబంధిని జనవరి 17 నుంచి 24వరకు, 31 నుంచి ఫిబ్రవరి 7 వరకు, 14 నుంచి 21 వరకు, ఫిబ్రవరి 28 నుంచి మార్చి7 వరకు, 14 నుంచి 21 వరకు, మార్చి 28 నుంచి ఏప్రిల్ 4 వరకు నీటిని విడుదల చేయనున్నట్లు తెలిపారు.

గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకుందాం...


గ్రామ సభలో మాట్లాడుతున్న సర్పంచ్ లూసీ

కామేపల్లి రూరల్,జనవరి 5: గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయిలూసీ అన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ లూసీ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో సర్పంచ్ గ్రామంలో పలు సమస్యలను పరిష్కరించడానికి తీర్మానాలు చేశారు. అదే విధంగా గ్రామంలో పరిష్కరించుకోవాల్సిన వివిధ సమస్యల పై గ్రామస్తులతో చర్చించారు. గ్రామాభివృద్ధికి నిర్వహించుకోవాల్సిన పనులను గుర్తించడం జరిగిందన్నారు. గ్రామంలో అభివృద్ధి ప్రణాళికలు ,స్వచ్ఛత పై చర్యలు ,నీరు,విద్యుత్ వినియోగం ,పారిశుద్ధ్య లోపం,మరుగుదొడ్ల వినియోగం వంటి పలు విషయాల పై చర్చించారు.సమావేశంలో ఎంపిటిసి తీర్థాల చిదంబరం,ఇవోపిఆర్‌డి పి.ఉమాకుమారి,పంచాయితీ కార్యదర్శి యాకలక్ష్మి,వార్డు సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన


పనులను పరిశీలిస్తున్న ఈఈ లక్ష్మణ్‌గౌడ్

ఏన్కూరు, జనవరి 5: ఏన్కూరు మార్కెట్ యార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆ శాఖ ఈఈ లక్ష్మణ్‌గౌడ్ శుక్రవారం పరిశీలించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా సక్రు నాయక్‌తో కలిసి కవర్‌షెడ్ నిర్మాణం, సీసీ రోడ్ల నిర్మాణాలతో పాటు ఇతర నిర్మాణాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. సంబంధిత ఇంజనీరింగ్ సిబ్బందితో ఈ పనులపై చర్చించారు. ఆయన వెంట మార్కెట్ సెక్రటరీ శ్రీనివాసరావు, రాజేంద్రప్రసాద్, నిర్మల, గుత్తేదారు గాలీబ్ తదితరులు ఉన్నారు.

మాదారం డోలమైట్ కార్మికుల ఆందోళన

కారేపల్లి రూరల్, జనవరి 5: విశాఖ స్టీల్‌ప్లాంట్ అనుబంధ మాదారం డోలమైట్ కర్మాగారం వద్ద కార్మికులు శుక్రవారం ఆందోళన నిర్వహించారు. ఆర్ఐఎన్ఎల్ 10శాతం వాటాల విక్రయాల ప్రతిపాదనను విరమించుకోవాలని, వీఎస్‌పీకి సొంత గనులు కేటాయించాలని, మాదారం డోలమైట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డోలమైట్ మైన్స్ ప్రధాన గేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్మికసంఘాల నాయకులు జి.నర్సింహారావు, వెంకటేశ్వర్లు, కొల్లు వీరయకయ, వీరూ, బాలాజీ, ప్రసాద్, నరహరి తదితరులు పాల్గొన్నారు.


ఆందోళనలో పాల్గొన్న కార్మికులు

గాలికుంటు వ్యాధి సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

కామేపల్లి రూరల్, జనవరి 5: పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా ముందస్తు జాగ్రత్తగా టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి రాకేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని లింగాల,గోవింద్రాల,పొన్నెకల్లు తదితర గ్రామాల్లో పశువులకు గాలికుంటు టీకాలను వేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వ్యాధి సోకిన తరువాత జాగ్రత్తలు తీసుకునే దాని కంటే ముందుగానే నివారణ చర్యలు తీసుకోవడం ఉత్తమమని అన్నారు. 4నెలలు వయస్సు నిండిన పశువులు,జీవాలకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలన్నారు.ప్రతి ఆరు నెలలకు ఓ టీకాను వేయిస్తే పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా ఉంటుందని తెలిపారు.వ్యాధి సోకిన బర్రె పాలను దూడలకు తాగించకూడదన్నారు.కార్యక్రమంలో సిబ్బంది సర్వేశ్వరావు,నాగు తదితరులు పాల్గొన్నారు.

ఈఎన్టీ సేవలు వినియోగించుకోవాలి

కారేపల్లి, జనవరి 5: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతీ వారం ఏర్పాటు చేస్తున్న వైద్యశిబిరంలో ఈఎన్టీ సేవలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి యాసా హన్మంతరావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతీ ఆదివారం సాయంత్రం 5 గంటల నుంచి చెవి, ముక్కు, గొంతు వ్యాధి నిపుణుడు శ్రీనివాస్ పీహెచ్‌సీలో అందుబాటులో ఉంటూ వైద్యసేవలను అందిస్తారని, ఈనెల 8వ తేదీన కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కు.ని ఆపరేషన్‌లు చేయించుకోదలిచిన మహిళలు, పురుషులు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

కామేపల్లి, జనవరి 5: ఉద్యోగులు,ఉపాధ్యాయులు వ్యతిరేకిస్తున్న కాంట్రిబ్యూటరి పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు టిఎస్‌సిఎస్‌ఈయు జిల్లా కార్యదర్శి రాయల కరుణాకర్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మండల కేంద్రమైన కామేపల్లిలో ఈ నెల 7న గజ్జెల్‌లలో నిర్వహించే ఆయుత ధర్మ దీక్ష కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ఉద్యోగులకు ప్రమోషన్లు,బదిలీలు చేపట్టాలని కోరారు.ఉద్యోగులు,ఉపాధ్యాయులు,కార్మిక సంఘాలు పాత పెన్షన్ విధానాన్ని వ్యతిరేఖిస్తున్నాయని తెలిపారు. రెండు సంవత్సరాలు నుండి ఎన్నో ఉద్యమాలు చేశామని, రాష్ట్ర ప్రభుత్వం కాంట్రిబ్యూటరి విధానాన్ని రద్దు చేయడం లేదని తెలిపారు.కాంట్రిబ్యూటరి విధానం వలన ఉద్యోగులతో పాటు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నష్టపోతున్నాయని అన్నారు.ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పరిష్కారించి ఆదుకోవాలని కోరారు. ధర్మ దీక్షకు జిల్లా నుండి ఉద్యోగులు భారీగా హజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ యాకూబ్ పాషా, పంచాయతీ కార్యదర్శులు వీరాబాబు, యాకలక్ష్మి, మౌనిక, వీఆర్వోలు సిహెచ్. నాగేశ్వరావు, బి.జానకిరాములు, సుమన్, నరేష్, లక్ష్మణ్, అరుణ్‌కుమార్,ఎఇవోలు జి.ఉష,కె.ప్రతిభ,ఎస్‌కె ముని తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

వీఆర్‌ఏలపై దాడులు నివారించాలి


వినతి పత్రం ఇస్తున్న వీఆర్‌ఏలు

ఏన్కూరు, జనవరి 5: విధి నిర్వహణలో భాగంగా గ్రామ రెవెన్యూ సహాయాధికారులు అక్రమంగా తరలి వెళ్తున్న ఇసుకను అడ్డుకున్న వీఆర్‌ఏను ట్రాక్టర్‌తో ఢీ కొట్టి హత్య చేయడాన్ని నిరసిస్తూ ఏన్కూరు గ్రామ రెవెన్యూ సహాయకులు శుక్రవారం డీటీ నాగరాజుకు వినతి పత్రాన్ని అందజేశారు. కామారెడ్డి జిల్లా పిట్లం మండలం కౌబాపూర్ వీఆర్‌ఏ సాయిలు విధినిర్వహణలో ఉండగా ట్రాక్టర్ ఢీ కొట్టిందని, అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏలు రాములు, పాషా, లాలయ్యతదితరులు ఉన్నారు.

కేజీబీవీని పరిశీలించిన రాష్ట్ర బృందం


రికార్డులను పరిశీలిస్తున్న మానిటరింగ్ బృందం సభ్యులు

ఏన్కూరు, జనవరి 5: త్రీఆర్స్ కార్యక్రమం అమలు తీరుతెన్నులపై మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను శుక్రవారం స్టేట్ మానిటరింగ్ బృందం సభ్యులు శ్రీనివాసరావు, రాజేశ్వరరావు పరిశీలించారు. సమగ్ర మూల్యాకనం, చదవడం, రాయడం వంటి వాటిపై విద్యార్థులతో ముచ్చటించారు. తరగతి గదుల్లో పోస్టర్లు ప్రదర్శించడం, త్రీ ఆర్స్‌పై విద్యార్థుల ఆసక్తిని వారు గమనించారు. ఎంఈవో జయరాజు, సీఆర్‌పీ కృష్ణప్రసాద్, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ వింద్య తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా మారిన వైరా-మధిర ప్రధాన రహదారి

- అడుగడుగునా ఏర్పడిన గుంతలు
- తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు

వైరా, నమస్తే తెలంగాణ, జనవరి 5 : వైరా-మధిర ప్రధాన రహదారి గుంతలమయంగా మారి ప్రమాదకరంగా తయారైంది. వైరా నుంచి మధిర వరకు రోడ్డు మొత్తం పెచ్చులూడిపోయి నిరంతరం ప్రమాదాలకు నిలయంగా మారింది. వైరా మండలంలో సోమవరం, తాటిపూడి, జింకలగూడెం, గొల్లపూడి, పాలడుగు గ్రామాల్లో వైరా-మధిర రహదారి అత్యంత అధ్వానంగా ఉంది. ఆయా గ్రామాల్లో రోడ్డుపై గుంతలు ఏర్పడి దర్శనమిస్తున్నాయి. ప్రధానంగా తాటిపూడి గ్రామ ప్రధాన సెంటర్‌లో మోకాళ్ళలోతు గుంతలు ఏర్పడటంతో నిత్యం ఆ ప్రాంతం లో ప్రమాదాలు జరుగుతున్నాయి. అంతేకాకుండా పాలడుగులో కూడా రోడ్డు ప్రమాదభరితంగా మారింది. ఆర్అండ్‌బీ రోడ్డు ఆసాంతం అధ్వానంగా మారినా సంబంధిత శాఖ అధికారులు కనీసం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. రోడ్డు నిర్వాహణ కాంట్రాక్టర్ రోడ్డుకు మరమ్మతులు చేయకుండా బాధ్యతారాహిత్యంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. నిత్యం వందలాది వాహనాలు ప్రయాణించే వైరా-మధిర ప్రధాన రహదారి గురించి పట్టించుకునే వారే కరువయ్యారు. ఈ రహదారిపై ఉన్న గోతుల గురించి తెలవని వాహన చోదకులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు.అంతేకాకుండా ద్విచక్ర, ఆటోలు, కార్లు టైర్లు పగలడంతో పాటు పలు సామాగ్రి ధ్వంసమై ఆర్థికంగా వాహన చోదకులు నష్టపోతున్నారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బీ శాఖ అధికారులు వెంటనే స్పందించి వైరా-మధిర ప్రధాన రహదారిపై గోతులకు మరమ్మత్తులు చేయాలని ప్రయాణీకులు, వాహన చోదకులు కోరుతున్నారు.


తాటిపూడిలో ప్రమాదకరంగా మారిన రోడ్డు

NEET MODEL PAPER



Continue From Jan 5th

53) (A): Ovulation takes place When the blood level of luteinizing hormone is high
(R): Luteinizing hormone is responsible for ovulation
1) If both A & R are true and R is the correct explanation of the A
2) If both A & R are true but R is not the correct explanation of the A
3) If A is true, but R is false
4) If both A & R are false

54) Correct sequence of hormone secretion from the beginning of menstruation is
1) FSH, progesterone, estrogen
2) Estrogen, FSH, Progesterone
3) FSH, estrogen, progesterone
4) Estrogen, progesterone, FSH

55) Which of the following chemicals can be used under chemical methods for contraception ?
1) Lactic acid 2) Boric acid
3) Citric acid 4) All of these

56) Find the correct match

Column I	Column II
a) Phenotype	i) G. Shull
b) Heterosis	ii) Johansson
c) Heterozygous	iii) Correns
d) Incomplete dominance	iv) Bateson

1) a-ii,b-I,c-iv,d-iii 2) a-ii,b-I,c-iii,d-iv
3) a-iv,b-I,c-iii,d-ii 4) a-I,b-ii,c-iii,d-iv

57) When red and white flowered Mirabilis plants are crossed all pink flower are produced in F1 generation . When F_1 progeny is selfed, the expected phenotypic and genotypic ratios are, respectively
1) 1:2:1 & 3:1 2) 3:1 & 1:2:1
3) 1:2:1 & 1:2:1 4) 1:1 & 1:1:1

58) In a cross in Drosophila, the heterozygous member with gray body (b+) and long wings (vg+) was crossed with the one with black body and vestigial wings. The progeny had the following ratio: grey vestigial-24; grey long- 126; black long -26; black vestigial-124;. What is the frequency of recombinants in the population ?
1) 15.8% 2) 16.7 %
3) 17.5 % 4) 14.5 %

59) According to Mendelism, which character is showing dominance ?
1) Terminal position of flower
2) Green color in seed coat
3) Wrinkled seeds
4) Green pod color

60) Hemophilia is more commonly seen in human males than in human females because
1) This disease is due to a Y-linked recessive mutation
2) This disease is due to a x-linked recessive mutation
3) This disease is due to a x-linked dominant mutation
4) A greater proportion of girls die in infancy

61) ABO blood group in humans are controlled by gene I. It has three alleles- IA, IB and I. Since there are three different alleles ,six different genotypes are possible . How many phenotypes can occur ?
1) Three 2) One 3) Four 4) Two

62) In Which one of the following combinations , 1-4, of the number of chromosomes is the present day hexaploid wheat correctly represented ?

Combination	1	2	3	4
Monosomic	21	7	21	41
Haploid	28	28	7	21
Nullisomic	42	40	42	40
Trisomic	43	42	43	43

63) Which one of the following triplet codes is correctly matched with its specificity for an amino acid in protein synthesis or as a start or stop codon ?
1) UCG-Start 2) UUU-Stop
3) UGU-Leusine 4) UAC-Tyrosine

64) The production of a human protein in bacteria by genetic engineering is possible because
1) Bacterial cell can carry out the RNA splicing reactions
2) The mechanism of gene regulation is identical in humans and bacteria
3) The human chromosome can replicate in bacterial cell
4) The genetic code is universal

65) During transcription , holoenzyme RNA polymerase binds to a DNA sequence and the DNA assumes a saddle-like structure at that point. What is that sequence called ?
1) CAAT box 2) GGTT box
3) AAAT box 4) TATA box

66) Which one of the following statement is true for protein synthesis (translation) ?
1) Amino acids are directly recognized by mRNA
2) The third base of the codon is less specific
3) Only one codon codes for an amino acid
4) Every tRNA molecule has more than one amino acid attachment site

67) Which one correctly describes homologous structures ?
1) Organs with anatomical similarities but performing different functions
2) Organs with anatomical similarities but performing same functions
3) Organs that have no function now but had an important function in ancestors
4) Organs appearing only in embryonic stage and disappearing later in the adult

68) Potato and sweet potato have edible parts that are
1) Homologous 2) Analogous
3) Recent introductions
4) Two species of the same genus

69) Which of the following is the correct sequence of events in the origin of new species according to Darwinism ?
1) Natural selection, variation & their inheritance , survival of fittest, struggle for existence , high rate of reproduction
2) High rate of reproduction ,constancy in number, struggle for existence, inheritable variations, survival of fittest natural selection
3) High rate of reproduction, variations, constancy in number, struggle for existence, survival of fittest
4) Variation, high rate of reproduction , constancy in number, struggle for existence, survival of fittest, natural selection

70) A prescription letter reads the following treatment advise – Metronidazole, Tinidazole, Emetine. Which amongst the following diseases is it dealing with ?
1) Dengue 2) Malaria
3) Amoebiasis 4) Pneumonia

71) Which of the following immunity is conferred by the transfer of immune products such as antibodies from an individual into a non-immune individual ?
1) Adaptive immunity
2) Specific immunity
3) Active immunity
4) Passive immunity

72) The use of cannabis products(bhang, charas,ganja,marijuana, and hashish)
1) Causes depression of brain activity and feeling of calmness
2) Alters thought , perception, and feelings
3) Suppresses brain function and relieves pain
4) Stimulates the nervous system and increases alertness and activity

73) Cybrid is a result of
1) Fusion of cytoplasm and nuclei of the two somatic cells
2) Fusion of cytoplasm of two somatic cells but the nuclei remain unfused
3) Fusion of cytoplasm of two somatic cells, but the nucleus of one cell persists and the nucleus of the second cell degenerates
4) Fusion of cytoplasm of two somatic cells, but one part of the nucleus of one cell fuses with the entire nucleus of the second cell

74) Which one of the following is an example of carrying out biological control of pests/diseases using microbes ?
1) Nucleo polyhedral virus against white rust in Brassica
2) Bt-cotton to increase cotton yield
3) Lady bird beetle against aphids in mustard
4) Trichoderma sp. against certain plant pathogens

75) The conventional method for naming restriction enzymes is followed. In case of Eco RI, the "R" indicates
1) Genus 2) Species
3) Name of the scientist 4) Strain

76) Restriction endonucleases are most widely used in recombinant DNA technology . They are obtained from
1) Bacteriophage 2) Bacterial cells
3) Plasmids 4) All prokaryotic cells

77) DNA fingerprinting refers to
1) Techniques used for the identification of fingerprints of individuals
2) Molecular analysis of profiles of DNA samples
3) Analysis of DNA samples using imprinting devices
4) Techniques used for molecular analysis of different specimens of DNA

78) Which of the following cry gene codes for the protein which can control the corn borer effectively ?
1) cry I Ac 2) cry II Ab
3) cry I A b 4) cry II Ac

79) Which of the following techniques is based upon the principle of antigen-antibody interaction ?
1) PCR 2) ELISA
3) Recombinant DNA technology
4) RNA interference

80) The capacity to blend with surroundings is called
1) Hibernation 2) Mimicry
3) Camouflage 4) Aestivation

Nakrekanti Seenaiah
Senior Lecturer
Expert in Neet
Hyderabad



81) The increased number & density of species in the region of ecotone is called
1) Edge effect
2) Sympatric speciation
3) Dominance 4) Abundance

82) The interaction between two living organisms of different species which is beneficial to both but is not obligatory because they can live without each other is known as
1) Proto-cooperation
2) Mutualism or symbiosis
3) Commensalism 4) Amensalism

83) Sacred groves are especially useful in
1) Generating environmental awareness
2) Preventing soil erosion
3) Year-round flow of water in rivers
4) Conserving rare and threatened species

84) The amount of living material & nutrients present in different trophic levels & soil at any given time are called, respectively
1) Standing state & standing crop
2) Standing crop & standing state
3) Standing state & standing quality
4) Biomass & standing crop

85) Which one of the following is not a functional unit of an ecosystem ?
1) Decomposition 2) Productivity
3) Stratification 4) Energy flow

86) Threats to biodiversity come from
1) Habitat loss
2) Over exploitation
3) Intensive agriculture
4) All of the above

87) Establishment of national parks and sanctuaries is a strategy for
1) Conservation of wildlife
2) Studying wildlife biology
3) Creating awareness about wildlife
4) Preventing wild animals entering villages

88) Greenhouse gases are
1) Absorbers of long-wave radiations from the earth
2) Transparent to both solar radiations and long-wave radiation from the earth
3) Absorbers of solar radiations for warming the atmosphere
4) Transparent to emissions from the earth for passage into outer space

Key

53) 1	54) 3	55) 4	56) 1	57) 3	58) 2
59) 4	60) 2	61) 3	62) 4	63) 4	64) 4
65) 4	66) 2	67) 1	68) 2	69) 2	70) 3
71) 4	72) 2	73) 3	74) 4	75) 4	76) 2
77) 2	78) 3	79) 2	80) 3	81) 1	82) 1
83) 4	84) 2	85) 3	86) 4	87) 1	88) 1

What is dimensional analysis?

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

P. Sreenivas
Physics Sr.Faculty,
Hyderabad
9700724464



Long Answer Questions

Continue from Dec 24th **Senior inter**

10) State basic postulates of Bohr's model of Hydrogen atom & hence derive an expression for the radius or orbit and the energy of orbital electron in a hydrogen action.

A) **BOHR'S POSTULATES: -**

→ Electron can revolve around the nucleus in certain orbits called stationery orbits. And the coulombs force of attraction between electron and positively charged nucleus provides necessary centripetal force $\frac{K(Ze)(e)}{r^2} = \frac{mv^2}{r}$

→ The angular momentum of the electron is equal to integral multiple of $\frac{h}{2\pi}$ i.e., $mvr = \frac{nh}{2\pi}$, where n – 1, 2, 3, ... principle quantum numbers.

→ Electrons in the stationary orbits have a definite amount of energy which equals to the total energy of the electron in that orbit. So, they revolve without radiating energy

→ Energy is radiated or absorbed when an electron jumps from one stationery orbit to another stationery orbit. This energy is equal to the energy difference between these two orbits and emitted or absorbed as one quantum of radiation of frequency (v) given by planck's equation

$E_2 - E_1 = hv \Rightarrow E_2 - E_1 = hv = \frac{hc}{\lambda}$

This frequency is called Bohr's frequency condition or Bohr's frequency

RADIUS OF BOHR'S ORBIT: When mass of the nucleus is large compared to revolving electron then electron revolues around the nucleus in circular orbit. According to first postulate $\frac{K(Ze)(e)}{r^2} = \frac{mv^2}{r}$ .... ①

According to 2nd postulate $mvr = \frac{nh}{2\pi}$ (OR) $V = \frac{NH}{2\pi MR}$ ---- ②

After solving equations $r = \frac{n^2h^2}{4\pi^2KZe^2m}$

For nth orbit $r_n = \left[\frac{n^2}{4\pi^2Kme^2}\right]\frac{n^2}{z}$ ---------- ③

→ For hydrogen atom z = 1, radius of the 1st orbit

$r_1 = 0.529 \times 10^{-10}$ m ≅ 0.53 A^0

This value is called Bohr's radius & orbit is called Bohr's orbit

→ In general radius of nth orbit of a hydrogen like atom is given by $r_n = 0.53 \times \frac{n^2}{z} A^0$

ENERGY OF ELECTRON IN THE ORBIT: The kinetic energy of electron revolving round the nucleus in nth orbit is given by

$K_n = \frac{1}{2}mv^2 = \frac{2\pi^2K^2e^4m}{n^2}\cdot\frac{z^2}{n^2}$ ---------- ④ $\therefore K_n \alpha \frac{z^2}{n^2}$

→ If the reference level is at infinite then electrostatic P.E. is given by $U_n = \frac{-K(Ze)(e)}{r_n} = -Ke^2\left[\frac{4\pi^2KMZe^2}{n^2h^2}\right]$

$\therefore U_n = \frac{-4\pi^2K^2e^2M}{h^2}\left(\frac{z^2}{n^2}\right)$ ------ ⑤

Total energy of the $E_n = K_n + U_n = \frac{-2\pi^2K^2mz^2e^4}{n^2h^2}$ in the nth orbit $En = \frac{-2\pi^2K^2e^4m}{n^2}\left(\frac{z^2}{n^2}\right)$ ....⑥

Above equation can be simplified as $En = -13.6\frac{z^2}{n^2}ev$


→ When -13.6 ev in the T.E. of the e- in the ground state of an Hydrogen atom

∴ P.E. : K.E.: T.E = - 2:1:-1.

11) Explain the principle and working of a nuclear reactor with the help of a diagram

A) **NUCLEAR REACTOR: -** A nuclear reactor is a device in which nuclear fission can be carried out through sustained & a controlled chain reaction. By making use of Uranium as a fuel, the products such as neutrons, Radio isotopes & heat energy are produced.

Construction: A nuclear reactor consists of thick blocks of carbon surrounded by thick absorbing walls of concrete as in fig



→ The other parts of the nuclear reactor are as follows

1) **Nuclear Fuel: -** The fissionable material used in the reactor is called nuclear fuel. The nuclear fuels used are natural Uranium, enriched uranium platinum U – 233

2) **Moderator:** Moderators are used to slow down the fast moving neutrons those participate in fission process. Heavy water, graphite are used as moderators.

3) **Control Rods: -** Control rods absorb the neutrons and control the chain reaction. Cadmium & boron are used as control rods.

4) **Coolant:** -The heat generated in fuel elements is removed by using suitable coolant to flow around them. The coolants used are water, molten sodium etc.

5) **Protective Shield: -** Nuclear radiations are harmful for human body. To protect from these radiations thick walls of cement, concrete & lead is provided around the reactor. This is called shielding.

Working of Reactor: - Uranium fuel rods are placed in the aluminum cylinders which are separated by some distance. The graphite moderator is placed in between the fuel cylinder. When a few ^{235}U nuclei undergo fission, fast neutrons are liberated. These neutrons pass through graphite moderator, it slows down the fast moving neutrons. These are captured by U^{235} to carry out chain reaction the heat generated is used for heating water & produce steam. This steam is made to rotate turbines and generate electricity

Uses:

i) To generate electric power

ii) To produce nuclear fuel plutonium – 239 & other Radioactive materials

INTER SPECIAL PHYSICS

12) What is radioactivity? State the law of radioactive decay, show that radioactive decay is exponential in nature.

A) **Radio – Activity: -** It is a nuclear phenomenon in which an unstable nuclei disintegrate spontaneously by emitting α, β, γ rays is called Radio – activity.

Law of Radioactivity Decay: -

The no of nuclei decaying per unit time at any instant is directly proportional to the number of nuclei (N) present at that instant & is independent of the external physical conditions like temperature, pressure, chemical composition etc.

Explanation: -

→ Let N be the number of radioactive atoms present at a time t & N_0 is the initial no of radioactive nuclei

→ Let d_N atoms disintegrates in time dt according to the law of radioactive decay $\frac{dN}{dt} \alpha N \Rightarrow \frac{dN}{dt} = -\lambda N$ ------ ①

Where λ - proportionality constant & is called decay constant (or) disintegration constant

→ -ve sign indicates that as time increased N decreases

$\frac{dN}{N} = -\lambda dt$ I.O.B.S

$Log_e N = -\lambda t + C$, C – constant of integration


At time t = 0, N = N_0

We get $\log_e N_0 = e$

$\log_e N = -\lambda t + \log_e N_0$

$\log_e N - \log_e N_0 = -\lambda t$

$\log_e\left(\frac{N}{N_0}\right) = -\lambda t$ ∴ $N = N_0 e^{-\lambda t}$



→ Above equation is known as the decay law. It is an exponential law

Very Short Answers

1. PHYSICAL WORLD **Junior inter**

1) What is Physics?

A) i) Physics deals with the study of the basis laws of nature and their manifestation in different phenomena

ii) The basic laws of physics are universal and apply in widely different context and conditions

2) What is discovery of C.V. Raman?

A) Sir C.V. Raman discovered Raman effect scattering of light by molecules is known as Raman effect

3) Which of the following has symmetry

a) Acceleration due to gravity (b) law of gravitation

A) a) Acceleration due to gravity is symmetry

b) Law of gravitation is symmetry

4) What is contribution of S. Chadra Sekhar to Physics?

A) Chadra Sekhar limit structure and evolution of stars i.e. Chadra sekhar limt = 1.4 times of mass of sun

5) What are the fundamental forces in nature?

A) They are four fundamental forces in nature

1) The Gravitational force
2) The Electromagnetic force
3) The strong nuclear force and
4) The weak nuclear force

2. UNITS AND MEASUREMENTS

1) Distinguish between Accuracy and Precision?

A)

Accuracy	Precision
1) The degree of closeness of a measured value to its true value is accuracy	1) The degree of closeness among several measured value is precision
2) It depends on the errors	2) Precision depends on the least count of the measuring instrument

2) What are the different types of errors that can occur in a measurement?

A) Mainly they are three types of errors

1) Systematic errors
2) Random errors
3) Gross erros

3) Distinguish between fundamental units and derived units?

A) Fundamental units: - The units of the fundamental physical quantities are called "Fundamental units".

Ex: - Meter, Kilogram, Second etc

4) Express unified atomic mass unit in Kg?

A) 1 unified atomic mass unit = 1 amu = $\frac{1}{12}$ of the mass of carbon 12 atom. 1 amu = 1.66 x 10^{-27} Kg.

5) What is dimensional analysis?

A) The analysis in which a physical quantity is represented as mathematical powers of fundamental physical quantities is called the dimensional analysis

Ex: - [Force] = mLT^{-2}

6) The velocity of a body is given by V = At^2 + Bt + C if V and t are expressed in SI, what are the units of A, B and C ?

A) Here V = At^2 + Bt + C according to principle of Homogeneity

$[V] = [At^2] = [Bt] = [C]$

$[V] = [At^2] \Rightarrow LT^{-1}$

$LT^{-1} = [A].T^2 \Rightarrow [A] = LT^{-3}$

So, unit of A is ms^{-3} similarly

And $[V] = [C] \Rightarrow [C] = LT^{-1}$ so unit of C is ms^{-1}

7) State the number of significant figures in the following

a) 6729 b) 0.024 c) 0.08240 d) 6.032 e) 4.57 x 10^8

A) a) 6729 contains four significant figures

b) 0.024 contains only two significant figures

c) 0.08240 contains four significant figures

d) 6.032 contains four significant figures

e) 4.57 x 10^8 contains three significant figures

8) How can systematic errors be minimized or eliminated?

A) By improving experimental techniques, selecting better instruments

9) The error in measurement of radius of a sphere is 1% What is the error in the measurement of volume?

A) Given

Volume of sphere

$(v) = \frac{4}{3}\pi r^3$ i.e $v \propto r^3$

$\Rightarrow \frac{\Delta v}{v} = 3\left(\frac{\Delta r}{r}\right)$

$\therefore \frac{\Delta v}{v} \times 100 = 3\left(\frac{\Delta r}{r} \times 100\right)$

$\Rightarrow \frac{\Delta v}{v} \times 100 = 3(1\%)$

$\Rightarrow \frac{\Delta v}{v} \times 100 = 3\%$

10) The parentage error in the mass and speed are 2% and 3% respectively. What is the maximum error in kinetic energy calculate using these quantities.

A) Given:-

$\frac{\Delta m}{m} \times 100 = 2\%$

$\frac{\Delta v}{v} \times 100 = 3\%$

But K.E = $\frac{1}{2}mv^2$

i.e, K.E $\alpha\ mv^2$

$\Rightarrow \frac{\Delta KE}{KE} \times 100$

$\Rightarrow \frac{\Delta m}{m} \times 100 + 2\frac{\Delta v}{v} \times 100$

3. MOTION IN A STRAIGHT LINE

1) The states of motion are relative explain?

A) Motion is relative a person standing in a moving bus is at rest with respect to bus and is in motion with respect to observer.

2) How is the average velocity different from instantaneous velocity?

A) Average velocity is defined as the ratio of total displacement to the total time.

Velocity of a particle at a particular instant of time is known as instantaneous velocity.

Incase of uniform motion instantaneous velocity = average velocity

3) Give an example where the velocity of an object is zero but the acceleration is not zero?

A) For a body vertically projected, it reaches maximum height velocity v = 0, acceleration due to gravity 'g' acts on it.

4) A vehicle travels half the distance 'L' with speed v_1 and the other half with speed v_2 . what is the average velocity?

A) Average speed = $\frac{\text{Total distance}}{\text{Total time}}$

$s_1 = \frac{L}{2}; t_1 = \frac{L}{2v_1}$

$s_2 = \frac{L}{2}; t_2 = \frac{L}{2v_2}$

$(v) = \frac{\frac{L}{2}+\frac{L}{2}}{\frac{L}{2v_1}+\frac{L}{2v_2}} = \frac{\frac{2L}{2}}{\frac{L}{2}\left[\frac{1}{v_1}+\frac{1}{v_2}\right]}$

$|v| = \frac{2}{\left[\frac{v_1+v_2}{v_1v_2}\right]}$

$\boxed{[v] = \frac{2v_1v_2}{v_1+v_2}}$

4. MOTION IN A PLANE

1) The vertical component of a vector is equal to its horizontal component. What is the angle made by the vector with x-axis?

A) Let the vector is $\bar{A}$

Vertical component of $\bar{A}$ = A sinθ

Horizontal component of $\bar{A}$ = A cosθ

When θ is the angle with x -axis

Given A sinθ = A cos θ

$\Rightarrow \frac{\sin\theta}{\cos\theta} = 1 \Rightarrow Tan\theta = 1$

$\therefore \boxed{\theta = 45}$

2) A vector $\bar{v}$ makes an angle with the horizontal the vector is rotated through an angle α. Does this rotation change the vector $\bar{v}$?

A) Magnitude remains constant direction changes for any value of α other than 2Tv, 4Tv, 6Tv......

3) Two forces of magnitude 3 units and 5 units acts at 60° with each other what is the magnitude of their resultant?

A) Given $|\bar{P}| = 3$ $|\bar{Q}| = 5, Q = 60^0$

Magnitude of resultant

$R = \sqrt{P^2+Q^2+2PQ\cos\theta}$


$R = \sqrt{3^2+5^2+2.3.5\cos 60}$

R = ≠ units

4) $\bar{A} = i + j$ what is the angle between the vectors and x -axis

A) $\bar{A} = i + j$

If α is the angle made with x - axis



$Tan\alpha = \frac{AY}{AX} = 1$ $\boxed{\alpha = 45^0}$

5) If $\bar{P} = 2i + 4j + 14K$ and $\bar{Q} = 4i + 4j + 10K$. Find the magnitude of $\bar{P} + \bar{Q}$?

A) $\bar{P} + \bar{Q} = (2+4)i + (4+4)j + (10+14)K$

$\bar{P} + \bar{Q} = 6i + 8j + 24K$

Magnitude of P + Q = $|\bar{P} + \bar{Q}|$

$= \sqrt{36+64+576}$

$= \sqrt{676}$

= 26 units

6) Can vector of magnitude zero have non zero components?

A) A vector of magnitude zero cannot have non zero components magnitude of a vector is,

If $\bar{a} = axi + ayj + az\bar{K}$ then its magnitude is

$a = \sqrt{a^2x + a^2y + a^2z}$ Here $a = 0$ only when $ax = 0, ay = 0, az = 0$

7) What is the acceleration of a projectile at the top of its trajectory ?

A) Acceleration of a projectile at the top of its trajectory is equal to acceleration due to gravity (g) .

8) When two right angled vectors of magnitude 7 units and 24 units combine, what is the magnitude of their resultant?

A) Let $|\bar{P}| = 7$ $|\bar{Q}| = 24$

Given , angle between $\bar{P}$ and $\bar{Q}$, $\theta = 90^0$

Magnitude of their resultant,

$R = \sqrt{P^2+Q^2+2PQ\cos\theta}$

$R = \sqrt{7^2+24^2+2\cdot7\cdot24\cos90^0}$

$R = \sqrt{625}$

R = 25 units

పుస్తకాల బరువు తగ్గాలంటే పుస్తక నిర్మాణం మారాలి





సత్తుపల్లి: రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు, వేమన భాషామృతం పుస్తకాలు అందిస్తున్న ఉపాధ్యాయులు, కల్లూరు: పాఠశాలను తనిఖీ చేస్తున్న రాష్ట్ర బృందం

సత్తుపల్లి, నమస్తే తెలంగాణ/కల్లూరు, జనవరి 5: పుస్తకాల సంచి బరువు తగ్గాలంటే పుస్తక నిర్మాణం మారాలని రాష్ట్ర పరిశీలకులు మల్లికార్జునశర్మ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న 3 ఆర్స్ ఫలితాలను రాష్ట్ర పరిశీలక బృందం శుక్రవారం పరిశీలించింది. మండలంలోని సిద్ధారం ప్రాథమిక పాఠశాలలో రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసింది. ఈసందర్భంగా సత్తుపల్లి కాంప్లెక్స్ ఉపాధ్యాయులు రూపొందించిన మాదిరి పాఠ్యపుస్తకం, వేమన భాషామృతాన్ని మల్లికార్జునశర్మకు హెచ్ఎం మధుసూదన్‌రాజు అందజేశారు. పాఠ్యపుస్తకం, కృత్య పుస్తకం, నోటు పుస్తకం అన్నీ కలిపి ఒకే పుస్తకంగా తయారైన వేమన భాషామృతం ఆచరణీయంగా ఉందని, ఈనెల 10వ తేదీన ఈ భాషామృతాన్ని అందజేస్తానని మల్లికార్జునశర్మ తెలిపారు. సిద్ధారం పాఠశాలను పరిశీలించిన రాష్ట్ర పరిశీలక బృందంలో రవీందర్, ఎంఈవో రాములు, రేజర్ల హెచ్ఎం వెంకటాచార్యులు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని సత్తుపల్లి గాంధీనగర్ పాఠశాల, గంగారం జడ్పీఎస్ఎస్, సిద్ధారం యుపీఎస్, ఎస్టీ కాలనీ పీఎస్, రేజర్ల హైస్కూల్‌ను ఈ బృందం పరిశీలించింది.

పాఠశాలలను పరిశీలించిన రాష్ట్ర బృందం

రాష్ట్ర విద్యాశాఖాధికారులు, మానిటరింగ్ బృందాల ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని పలు పాఠశాలల్లో తనిఖీ చేశారు. పట్టణంలోని గాంధీనగర్ ప్రాథమిక పాఠశాలలో బృందం పాఠశాలల్లోని పరీక్షల విభాగానికి సంబంధించిన రికార్డులు, పరీక్షా సమాధాన పత్రాలు, ప్రగతి నమోదు పత్రాలు, నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, పాఠశాలకు సంబంధించిన రిజిస్టర్లు, నిరంతరం సమగ్ర మూల్యాంకనం రిజిస్టర్లు, రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలికులు మల్లికార్జున్ శర్మ, ఎంఈవో బీ.రాములు, జిల్లా మానిటరింగ్ అధికారి రవీంద్ర, వెంకటాచార్యులు, పాఠశాల హెచ్ఎం చక్రపాణి పాల్గొన్నారు.

3ఆర్స్ అమలుపై పాఠశాలలను పరిశీలన

కల్లూరు: పాఠశాలలో జరుగుతున్న ఎల్ఈపీ, 3ఆర్స్, సీసీఈ అమలుపై శుక్రవారం మండలంలోని పలు పాఠశాలలను రాష్ట్రస్థాయి మానిటరింగ్ బృందం పరిశీలించింది. చెన్నూరు, పీఎస్ జీడీబీ పల్లి, యూపీఎస్ ముచ్చవరం, జడ్పీఎస్ఎస్ కల్లూరు పాఠశాలలను సందర్శించి అమలు జరుగుతున్న ఎల్ఈపీ, 3ఆర్స్, సీసీఈ అమలు, ప్రీటెస్ట్, పోస్ట్ టెస్ట్ నిర్వహణ, 60 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు, విద్యార్థుల ప్రగతి నమోదు, మూల్యాంకనం, రికార్డులు, రిజిస్టర్లు, స్కూల్ బ్యాగుల బరువు తదితర అంశాలను పరిశీలించారు. కార్యక్రమంలో బృంద సభ్యులు సీహెచ్ శేషు, కనపర్తి వెంకటేశ్వర్లు, ఎంఈఓ కాకర్ల రంగారావు, ఉపాధ్యాయులు మాధవరావు, కృష్ణయ్య, వెంకటేశ్వర్లు, ఉమాదేవి, యాలాద్రి, రవీంద్ర పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

సత్తుపల్లి టౌన్, జనవరి 5: మండలంలోని గౌరిగూడెం, సదాశివునిపాలెం సబ్‌స్టేషన్ల పరిధిలో గల గ్రామాలకు శనివారం ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు త్రీ ఫేస్ విద్యుత్ సరఫరాను నిలిపివేయడం జరుగుతుందని ఏఈ ప్రభాకర్ తెలిపారు. పట్టణ శివార్లలో నూతనంగా నిర్మిస్తున్న సబ్‌స్టేషన్‌కు లైన్లు లాగే నిమిత్తం ఈఅంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

రేపు ముగ్గుల పోటీలు

కల్లూరు, జనవరి 5: సంక్రాంతి పర్వదినం సందర్భంగా కల్లూరులో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు కాటేపల్లి కిరణ్ కుమార్ శుక్రవారం తెలిపారు. ఈ పోటీలను ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించడం జరుగుతుందని, పాల్గొనే మహిళలు ఎవరి ముగ్గులు, రంగులు వారే తెచ్చుకోవాలన్నారు. విజేతలకు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి, డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. వివరాలకు 9440669401, 9642443693లను సంప్రదించాలని కోరారు.

సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి - కీసర



మాట్లాడుతున్న కీసర వెంకటేశ్వర రెడ్డి

కల్లూరు, జనవరి 5: ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల పక్షపాతి అని, రైతుల కష్టాలను శాశ్వతంగా తొలగించేందుకు ఈనెల 1 నుంచి రైతులకు ఉచితంగా 24 గంటల విద్యుత్‌ను ఇస్తున్నారని టీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఎంపీ పొంగులేటి అనుచరుడు కీసర వెంకటేశ్వర రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నడూ లేని విధంగా జిల్లాలో అభివృద్ధి జరుగుతుందన్నారు. సమావేశంలో కల్లూరు మండల నాయకులు భరోతు రాము, మద్దినేని లోకేష్, పోలోజు గోపచారి, ఆదూరి చంటి, బొలగాని తిరుపతిరావు, కోట శ్రీను, యంగల వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి నాగరాజు పాల్గొన్నారు.

వాహనచట్టం-2017తో ఆర్టీసీకి నష్టం

సత్తుపల్లి రూరల్: వాహనచట్టం –2017 వల్ల ఆర్టీసీకి నష్టం వాటిల్లుతుందని టీఎంయూ డిపో సెక్రటరీ యనమాల నాగరాజు అన్నారు. శుక్రవారం రాష్ట్రకమిటీ పిలుపు మేరకు సత్తుపల్లి డిపో గేటు ఎదుట జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ ఆర్టీసీకి గుదిబండగా మారే ఈ బిల్లుతో ఆర్టీసికి అవసరమైన రూట్లను ఎంపిక చేయడంలో ప్రతికూలతలు ఎదురవుతాయన్నారు. కొత్త చట్టంతో 16 సీట్ల వరకు స్టేజి క్యారియర్లుగా అవకాశాలుండగా ఆటోలు, కార్లు, షేరింగ్ వాహనాలుగా నడపబడితే ఆర్టీసీకి ప్రయాణీకులు తగ్గుతారని, నేరుగా బస్టాండ్ లోపలకు వచ్చి ప్రయాణీకులను ఎక్కించుకునే ప్రమాదముందన్నారు. కార్యక్రమంలో నాయకులు సాదు సుధాకర్, కోటగిరి శ్రీను, ఏడుకొండలు, మల్లికార్జున్, కాంతారావు, రవికుమార్, రామకృష్ణ, టీవీ కృష్ణ, రఘురాం, రామకిషోర్, నర్సింహారావు, వెంకటకృష్ణ పాల్గొన్నారు.

వంటశాలలను పరిశీలించిన క్వాలిటీ కంట్రోల్ అధికారులు

పెనుబల్లి, జనవరి 5: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిర్మాణాలు చేపడుతున్న వంటశాలలను క్వాలిటీ కంట్రోల్ అధికారులు శుక్రవారం పరిశీలించారు. మండలంలోని ముత్తగూడెం, కుప్పెనకుంట్ల గ్రామాల్లో నిర్మాణాలు చేపడుతున్న వంటశాలలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. వీలైనంత త్వరగా నిర్మాణాలు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకరావాలని జేఈ మధుసూదన్‌కు సూచించారు. కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ అధికారులు సూర్యప్రకాశ్‌రావు, అనిల్‌లు ఉండగా, ఈజీఎస్ టీఏలు జావేద్‌ఖాన్, వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈపాస్ విధానంలో అవకతవకలుండవు

వేంసూరు: రాష్ట్ర ప్రభుత్వం రేషన్ దుకాణాల్లో అక్రమాలకు తావు లేకుండా ఈపాస్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని తహసీల్దార్ ఎన్‌టీ.ప్రకాశ్ అన్నారు. శుక్రవారం మండలంలోని కందుకూరులో బండి సుబ్బలక్ష్మి రేషన్ షాపులో ఈ పాస్ విధానాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ బయోమెట్రిక్ విధానం ద్వారా ఎవరైతే బియ్యం తీసుకుంటారో వారు తప్పనిసరిగా వేలిముద్ర వేస్తేనే వారికి రేషన్ ఇవ్వడం జరుగుతుందని, తద్వారా రేషన్ దుకాణాల్లో ఎలాంటి అవకతవకలు జరగ్గకుండా ఉంటాయన్నారు. ఈవిధానం ద్వారా రాష్ట్రంలో ఎక్కడినుంచైనా రేషన్ షాపుల వివరాలను తెలుసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కోటమర్తి ముత్యం, ఆర్ఐ మధు, నాయకులు బండి వెంకటకృష్ణారెడ్డి, చిన్న పుల్లారెడ్డి, సీతారామిరెడ్డి, గొర్ల సత్యనారాయణ రెడ్డి (బుల్లిబాబు), మండల రేషన్ డీలర్ల బాధ్యులు కొత్తా రంగారావు, శ్రీనివాసరెడ్డి, బండి సుందర్ రెడ్డి, లచ్చిరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లు నిర్మించుకోనందున విద్యుత్ నిలిపివేత



విద్యుత్ తొలగిస్తున్న సిబ్బంది

సత్తుపల్లి టౌన్: మండలంలోని రేజర్ల ఎస్సీ కాలనీలో మరుగుదొడ్లు నిర్మించుకోవడంలో నిర్లక్ష్యం, జాప్యం చేస్తుండటం వల్ల 55 మంది లబ్ధిదారుల ఇళ్ళకు శుక్రవారం ఎంపీడీఓ రవి ఆధ్వర్యంలో విద్యుత్ కనెక్షన్లను తొలగించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామస్తులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా మరుగుదొడ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, దీనితో విద్యుత్ నిలుపుదల చేశామన్నారు. మరో రెండు రోజుల్లో వీరు పనులు ప్రారంభించకపోతే ఈ నెల రేషన్, పింఛను, మంచినీటి నల్లా కూడా నిలుపుదల చేస్తామని హెచ్చరించారు. గ్రామంలో మరుగుదొడ్లు నిర్మించుకోని వారెవరైనా ఉంటే వెంటనే నిర్మాణాలు మొదలు పెట్టాలని సూచించారు.

టీఆర్ఎస్ నాయకున్ని పరామర్శించిన జడ్పీ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత



పెనుబల్లి: టీఆర్ఎస్ నాయకులు, ఎంపీపీ భర్త చీకటి రామారావును ఆయన స్వగ్రామం లింగగూడెంలో జిల్లా పరిషత్ చైర్మన్ గడిపల్లి కవిత శుక్రవారం సాయంత్రం పరామర్శించారు. ఇటీవల గొంతుకు సంబంధించి ఆపరేషన్ చేయించుకోవడంతో ఆమె లింగగూడెంలో ఆయనను పరామర్శించి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. పూర్తిస్థాయిలో ఆరోగ్యపరిస్థితి మెరుగుపడేంత వరకు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఆమె వెంట ఎంపీడీవో రాయి విశ్వనాథ సుబ్రమ్మణ్యం, ఈజీఎస్ ఏపీవో కాసర్ల పద్మయ్యనాయుడు, మం డల అధ్యక్షుడు చెక్కిలాల లక్ష్మణ్‌రావు, కనగాల వెంకటరావు, కోపరేటివ్ డైరెక్టర్ చెక్కిలాల మంగేశ్వరరావు, అప్పారావు, ఈజీఎస్ జేఈ మధుసూదన్‌రావు, టీఏలు జావేద్‌ఖాన్, వెంకటేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఉన్నారు.

11న మండలపరిషత్ సర్వసభ్య సమావేశం

సత్తుపల్లి టౌన్: మండల సర్వసభ్య సమావేశం ఈనెల 11వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు ఎంపీపీ జ్యేష్ట అప్పారావు అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రవి తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

దళిత పురోహితులకు దూప, దీప నైవేద్యం వర్తింపచేయాలి

తల్లాడ, జనవరి 5: దూప,దీప నైవేద్య పథకంలో దళిత పురోహితులకు వర్తింప చేయాలని దళిత పురోహిత సంఘం జిల్లా అధ్యక్షురాలు నంబూరి కనకదుర్గ అన్నారు. శుక్రవారం తల్లాడలో కనకదుర్గ నివాసంలో రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సీనియర్ నాయకులు అక్కిమల్ల వెంకటనారాయణ మాట్లాడుతూ మాలదాసరి, మిత్తఅయల్వార్, మాలదాసు సామాజిక వర్గానికి ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన దేవాదయ శాఖలోని అన్ని వైష్ణవ దేవాలయాల్లో మేలుకొలుపు, ఏకాంతసేవలో దళిత పురోహితులను నియమించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ కమీషన్‌లో తమ కులానికి అవకాశం కల్పించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తులసిదాసు, ఎస్.వెంకటయ్య, శివప్రసాద్, సత్యనారాయణ, యాదయ్య, యన్నం శ్రీనివాసులు, నాగభూషణం, పోటూరి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

సబ్‌సెంటర్లకు సాఫ్ట్‌వేర్ అనుసంధానం



సత్తుపల్లి రూరల్: సబ్‌సెంటర్లకు సాఫ్ట్‌వేర్ అనుసంధానం చేస్తూ వారికి యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌ను అందిస్తున్నట్లు డిప్యూటీ డీఎంహెచ్‌ఓ భాస్కర్ నాయక్ తెలిపారు. శుక్రవారం డిప్యూటీ డీఎంహెచ్ఓ కార్యాలయంలో డివిజన్‌లోని గంగారం, వేంసూరు పీహెచ్‌సీల ఏఎన్ఎంలకు జిల్లా ఎన్‌హెచ్ఎం ప్రాజెక్టు అధికారిణి వీ.నీలోహణ, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ జీ.సాంబశివ రెడ్డి, ఎంఐఎస్ అధికారి టీ.నాగరాజులు ట్యాబ్‌లకు సాఫ్ట్‌వేర్‌ను అనుసంధానం చేసి వాటి వినియోగంపై ఏ ఎన్ఎంలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్, డీఐఓ , ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

రేపు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిభా పరీక్ష



మాట్లాడుతున్న కేపీఆర్ పాఠశాల నిర్వాహకులు

సత్తుపల్లి రూరల్, జనవరి 5: పొంగులేటి స్వరాజ్యం, రాఘవరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక కేపీఆర్ గౌతమ్ స్కూల్‌లో సత్తుపల్లి, అశ్వారావుపేట నియోజకవర్గాల స్థాయి పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు పాఠశాల చైర్మన్ కొప్పుల ప్రసాద రెడ్డి, కరస్పాండెంట్ ఎం.ప్రభాకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రెండు నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో పదో తరగతి చదివే విద్యార్థులందరూ ఈ పరీక్షలో పాల్గొనవచ్చునని, ఆదివారం ఉదయం 11 గంటల నుంచి 12.30 వరకు ఈ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, తెలుగు, ఇంగ్లీషు మీడియంలో అబ్జెక్టివ్‌లో ఉంటుందని, వంద మార్కుల పేపరులో 55శాతం గణితం, సామాన్యం, 45శాతం జనరల్‌నాలెడ్జి, సోషల్, తెలుగు ఉంటుందన్నారు. స్థానిక బస్టాండ్ నుంచి స్కూల్ వరకు రవాణా సౌకర్యం ఉంటుందని, పరీక్ష అనంతరం విద్యార్థులకు భోజన సౌకర్యం కూడా కల్పించడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు బహుమతి ప్రధానం కూడా ఉంటుందని వివరించారు. ఉత్తీర్ణులైన వారికి ప్రథమ బహుమతి రూ.50,116లు, ద్వితీయ బహుమతి రూ.25,116లు, తృతీయ బహుమతి రూ.15,116లు, చతుర్ధ రూ.10,116లు, పంచమ రూ.5,116లు, వీటితో పాటు ప్రత్యేకంగా మరో నాలుగు కన్సోలేషన్ మనీ ప్రైజులు ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఇవ్వనున్నట్లు తెలిపారు. బహుమతి ప్రధానోత్సవానికి ముఖ్యఅతిధులుగా ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, దిశ జిల్లా కమిటీ సభ్యులు మట్టా దయానంద్ విజయ్‌కుమార్, డీఈఓ వాసంతి, ఏసీపీ భల్లా రాజేష్, ఎంఈవో రాములు హాజరవుతారని తెలిపారు. వివరాలకు 9912779099, 9949760966లను సంప్రదించాలని వారు కోరారు.





పాత కొత్తగూడెం అర్బన్ హెల్త్ సెంటర్. పచ్చదనంతో పరిశుభ్రంగా కనపడుతున్న ఆసుపత్రి ఆవరణం..

మెరిసిపోతున్న ప్రభుత్వాసుపత్రులు

- 'కాయకల్ప'తో ఆరోగ్య కేంద్రాలకు క్యూ కడుతున్న రోగులు
- సమయపాలన పాటిస్తున్న డాక్టర్లు, సిబ్బంది...
- ఆసుపత్రి ఆవరణం శుభ్రం చేశాకే లోనికి అనుమతి
- నిరంతర పర్యవేక్షణలో అధికారులు..

స్వచ్ఛత వైపు-సర్కారు అడుగులు..



ఆసుపత్రికి క్యూ పద్ధతిలో వెళుతున్న సిబ్బంది..



గర్భిణులు, తల్లులకు సూచనలు చేస్తున్న సీఓ సంజీవరాజు



హరితహారంలో పెంచిన మొక్కల వద్ద గడ్డిని తొలగిస్తున్న ఏఎన్ఎంలు ఆశాలు

కొత్తగూడెం నమస్తేతెలంగాణ : ఒకప్పుడు కార్పొరేట్‌కు దీటుగా సర్కారు ఆసుపత్నులు అనే మాట అందరి నోట వినే వాళ్లం. కాని ఆ మాట ఇప్పుడు రివర్స్ అయింది. సర్కారు ఆసుపత్రులను చూసి ప్రైవేటు ఇసుపత్రులు ముక్కున వేలేసుకునే పరిస్థితి వచ్చిందంటే ఎవరూ ఊహిచరేమో. నిజంగా అదే జరుగుతుంది. తెలంగాణ సర్కారు ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రత్యేక శ్రద్ధ చూపడంతో రోజురోజుకు సౌకర్యాలు కల్పనలో పోటీ పడి రోగులు క్యూ కడుతున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కిట్ పెట్టేక ప్రసవాలు సంఖ్య గణనీయంగా పెరిగింది. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వం కాయకల్ప పేరుతో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వైద్యశాలలకు ప్రొత్సాహకాలు ఇస్తుంది. నాడు అందవికారంగా ఉంటే దవాఖానలు నేడు అన్ని హంగులతో రంగులు దిద్దుకుని కార్పొరేట్‌ని మరిపిస్తున్నాయి. తల్లులకు, గర్భిణిలకు, జ్వరాల బాధితులకు ప్రత్యేక చికిత్సలు చేసి ప్రజలు మన్ననలు పొందుతున్నారు. సిబ్బందిలో వచ్చిన మార్పులు చూసి రోగులు సంతోష పడుతున్నారు.

'కాయకల్ప'తో రోగులకు మహర్దశ..

కాయకల్పతో ప్రభుత్వ ఆసుపత్రులకు మహర్దశ పట్టడంతో రోగుల సేవలో సిబ్బంది తరిస్తున్నారు. వైద్య సిబ్బంది అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం, పాఠశాలల్లో క్యాంపులు, సకాలంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇమ్యునైజేషన్ చేయడంతో ప్రజల నుంచి అధికారుల ప్రశంసలు అందుకుంటున్నారు. జిల్లాలో 29 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 5 అర్బన్ హెల్త్ సెంటర్లు, రెండు ఏరియా ఆసుపత్రులు, రెండు పీహెచ్‌సీలు పచ్చదనం పరిశుభ్రతలో పోటీ పడుతున్నాయి. ప్రభుత్వం సిబ్బందికి ఆసుపత్రులకు ప్రోత్సాహకాలు అందిస్తుండటంతో ఆసుపత్రుల నిర్వహణ మరింత నిఘా పెరిగింది. ఇప్పటికే జిల్లాలో అన్ని పీహెచ్‌సీలు, అర్బన్ హెల్త్ సెంటర్లను జిల్లా అధికారులు పర్యవేక్షించారు. గ్రేడ్‌ల వారీగా తనిఖీలు చేస్తున్న అధికారులు ఎస్ఎస్‌మెంట్ మార్కులు ఆధారంగా రాష్ట్ర తనిఖీ బృందాలు పర్యవేక్షించి ప్రోత్సాహకాలు ప్రకటిస్తారు.

ఆసుపత్రి ఆవరణం శుభ్రం చేశాకే లోపలికి అనుమతి..

పరిసరాల పరిశుభ్రత వైపు అడుగులు వేస్తున్న అధికారులు సిబ్బంది ముందు ఆవరణలు శుభ్రం చేశాకే ఆసుపత్రులోకి అడుగు వేసేందుకు ప్రత్యేక సమయం కేటాయిస్తున్నారు. రోజూ ముందు ఆవరణలు శుభ్రం చేసి మొక్కలకు నీళ్లు పోసి చెత్తా చెదారాలు తొలగించి కాయకల్పకు మంచి గుర్తింపు తెచ్చి పెడుతున్నారు. సిబ్బంది అసుపత్రిలోకి వెల్లడం కూడా క్యూపద్ధతిని పాటిస్తున్నారు.

బెస్ట్ ఆసుపత్రికి రూ. 2 లక్షలు...

'కాయకల్ప'లో జిల్లా బెస్ట్ ఆసుపత్రిగా గుర్తింపు వస్తే రూ. 2 లక్షలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అర్బన్ హెల్త్ సెంటర్లకు రూ. 3లక్షలు, ఏరియా ఆసుపత్రులకు రూ. 20 లక్షలు, మరో 74 ఆరోగ్య కేంద్రాలకు కన్సలేషన్ కింద రూ.60 వేలు ఇవ్వ నున్నట్లు ప్రకటించారు. దాని వల్ల ఆసుపత్రుల నిర్వహనపై పోటీ పెరిగి నువ్వా నేనా అని విధులు నిర్వహనలో అధికారులతో భేష్ అనిపించుకుంటున్నారు.

ప్రభుత్వం ఆసుపత్రులపై ప్రత్యేక దృష్టి...



ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ప్రభుత్వం వచ్చాక ఆసుపత్రులకు మహర్దశ పట్టింది. సౌకర్యాలు మెరుగు పడ్డాయి. కేసీఆర్ కిట్ పెట్టాక గర్భిణిలు క్యూకడుతున్నారు. గతంలో పదిమంది కూడా రాని ఆసుపత్రులు నేడు 70 నుంచి 80 మంది వరకు రోగులు వస్తున్నారు. భవిష్యత్‌లో ప్రైవేటుకు ఎవరూ వెళ్లరేమో అనిపిస్తుంది.

–పొన్నేకంటి సంజీవరాజు, సీఓ పాత కొత్తగూడెం

'కాయకల్ప' ఆసుపత్రులకు వరం...



ప్రభుత్వం కాయకల్ప పెట్టడం అన్ని విభాగాలకు ప్రోగ్రాం అధికారులు ఉండటం ఆసుపత్రులకు మహర్ధశ పట్టినట్టయింది. ఏఆసుపత్రి చూసినా అద్ధంలా మెరుస్తున్నాయి. ఇతర జిల్లాలతో పోల్చితే మన జిల్లాలో చాలా నీట్‌గా సకల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. అన్ని పరీక్షలు ఇక్కడే జరుగుతున్నాయి. భవిష్యత్‌లో పేదలకు కార్పొరేట్ వైద్యం సర్కారు ఆసుపత్రుల్లోనే దొరుకుతుంది.

–డాక్టర్ నరేష్, కాయకల్ప ప్రోగ్రాం అధికారి

ఉద్యోగ కల్పనే ధ్యేయంగా ఎస్సీ స్టడీ సర్కిల్..

- గ్రూప్-2కి సిద్ధమవుతున్న వందమంది నిరుద్యోగ అభ్యర్థులు
- ప్రతీ రోజు స్లిప్ టెస్ట్‌లు.. నిపుణులతో బోధన



స్టడీ సర్కిల్ బాలుర వసతి గృహం

ఖమ్మం సిటీ : ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన అభ్యర్థులను ఉద్యోగార్థులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎస్సీ స్టడీ సర్కిల్ అనేక మంది నిరుద్యోగులకు వరంలా మారింది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే గత నాలుగేళ్ల నుంచి అనేక ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు టీఎస్ పీఎస్సీ ద్వారా నోటిఫికేషన్లు జారీ చేస్తుంది. ఆర్థికంగా ఉన్న అభ్యర్థులు హైదరాబాద్, ఇతర కేంద్రాలలో శిక్షణలు పొందడం, వారికే ఉద్యోగాలురావడం జరుగుతుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలలో ఆర్థికంగా వెనుకబడిన వారు ఇతర ప్రాంతాలకు వెళ్లి శిక్షణ పొందే అవకాశం లేకపోవడంతో పోటీ పరీక్షల్లో నెగ్గలేక ఉద్యోగాలకు దూరమవుతున్నారు. ఈ పరిస్థితిని గమనించిన ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు రాష్ట్రంలో ఉమ్మడి జిల్లాల ఆధారంగా ఆయా జిల్లా కేంద్రాలలో ఎస్సీ స్టడీ సర్కిళ్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు.

ఎస్సీ స్టడీ సర్కిల్‌లో వంద మంది నిరుద్యోగులకు ఉచిత శిక్షణ...

ఖమ్మంలో రెండేళ్ల క్రితం ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యలో ఎస్సీ స్టడీ సర్కిల్‌ను ప్రారంభించారు. 2015–16 ఆర్థిక సంవత్సంరలో సంవత్సరంలో కోర్టుకు సమీపంలో ఉన్న ఎస్సీ హాస్టల్‌లో స్టడీ సర్కిల్‌ను కలెక్టర్ డీఎస్ లోకేష్‌కుమార్ ప్రత్యేక చొరవతో ప్రారంభించారు. ఆ సంవత్సరంలో వందమంది నిరుద్యోగులకు వివిధ పోటీ పరీక్షలు శిక్షణ ఇవ్వగా వారిలో 20 మందకి పైగా ప్రభుత్వ ఉద్యోగాలను సాధించారు. కానిస్టేబుళ్లు, బ్యాంక్ క్లర్క్‌లు తదితర ఉద్యోగాలను పొంది ఉన్నారు. 2016–17 ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ప్రవేశ పరీక్ష నిర్వహించగా 260 మంది అభ్యర్థులు హాజరయ్యారు. పరీక్ష ఆధారంగా వీరిలో వంద మంది అభ్యర్థులను ఎంపిక చేశారు. వీరికి గురుకుల్లో శిక్షణ ఇవ్వగా 41 మంది అభ్యర్థులు గురుకుల ప్రిలిమనరీలో సెలెక్ట్ అయ్యారు. ఈ ఏడాది నిర్వహించిన ప్రవేశ పరీక్షకు 300 మందికి పైగా అభ్యర్థులు హాజరుకాగా 100మంది అభ్యర్థులను మాత్రమే ఎంపిక చేశారు. వీరిలో 10 శాతం ఎస్టీ అభ్యర్థులు 10శాతం బీసీ, వికలాంగులు, 80 శాతం మంది ఎస్సీ అభ్యర్థులు ఉన్నారు. ఈ ఏడాది గ్రూప్–2కు శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణ ఆరు నెలల ఇవ్వనుండగా ఇప్పటికే మూడు నెలలు పూర్తి కాగా ఈఏడాది మార్చి వరకు కొనసాగనుంది. ఉదయం 10 గంటలనుచంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు కొనసాగుతున్నాయి. నిపుణులైన అధ్యాపకులచే తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రతీ రోజు సాయంత్రం స్లిప్‌టెస్ట్ నిర్వహిస్తున్నారు. మెరిట్‌గా ఉన్న అభ్యర్థులను ప్రోత్సహిస్తూనే వెనుకబడిన అభ్యర్థుల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఉదయం 11.30 గంటలకు స్నాక్స్, మధ్యాహ్నం భోజనం 3.30 గంటలకు మరొకసారి స్నాక్స్ ఇస్తున్నారు. వివిధ సబ్జెక్టులలో ప్రాక్టికల్స్‌ను సైతం ఇవ్వడం జరుగుతుంది. నిష్ణాతులైన అధ్యాపకులు నిర్వహిస్తున్న టెస్ట్‌లు తమకెంతో ప్రయోజనకరంగా ఉంటున్నాయని అభ్యర్థులు పేర్కొంటున్నారు. అదే విధంగా ఎస్‌జీటీలో రెండు నెలలకు శిక్షణ ఇచ్చేందుకు గాను ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఇప్పటి వరకు 91మంది అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగా వీరిలో 41 మంది శిక్షణ కేంద్రంలో రిపోర్ట్ చేసి ఉన్నారు.

ఉద్యోగ కల్పనే ధ్యేయంగా శిక్షణ..



వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థులకు ఉద్యోగాలను సాధించిపెట్టడమే లక్ష్యంగా ఎస్సీ స్టడీ సర్కిల్‌లో ఉచిత శిక్షణ జరుగుతుంది. గత ఏడాది వంద మంది అభ్యర్థులకు శిక్షణను ఇచ్చాం. వీరిలో అనేక మంది ఉద్యోగాలు పొందారు. మరికొందరు ప్రైవేటు ఉద్యోగాల్లో సైతం స్థిరపడ్డారు. ఈ ఏడాది వంద మందికి శిక్షణ ఇస్తున్నాం. రెండు పూటలా స్నాక్స్, మధ్యాహ్న భోజనంతో శిక్షణ ఇస్తున్నాం. ప్రతీ రోజు స్లిప్ టెస్ట్‌లను నిర్వహిస్తున్నారు. నిత్యం పర్యవేక్షణ కొనసాగుతుంది.

–కస్థాల సత్యనారాయణ, డీడీ ఎస్సీ అభివృద్ధి శాఖ

శిక్షణ చాలా బాగుంది...



మూడు నెలలుగా గ్రూప్–2లో శిక్షణ తీసుకుంటున్నా. సబ్జెక్ట్ పరంగా తెలియని ఎన్నో విషయాలు ఈ తరగతుల్లో నేర్చుకుంటున్నా. ఖచ్చితంగా గ్రూప్–2లో అర్హత సాధిస్తానని నమ్మకం ఉంది. స్టడీ సర్కిల్‌లో ఇచ్చే శిక్షణ గ్రూప్–2తో పాటు ఇతర పోటీ పరీక్షలకు కూడా ఎంతో ఉపయోగపడుతుంది. పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వడం ఎంతో ఉపయోగం.

–రవి, ఎర్రుపాలెం

ప్రతీ రోజు స్లిప్‌టెస్ట్..



ఎస్సీ ఎస్టీ సర్కిల్‌లో ప్రతీ రోజు సాయంత్రం విద్యార్థులకు స్లిప్ టెస్ట్ నిర్వహించడం వలన ఎంతో నేర్చుకుంటున్నాం. సబ్జెక్ట్ పరంగా ప్రిపేర్ కావడానికి శిక్షణ చాలా బాగా ఉపయోగపడుతుంది. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల క్లాసులు నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు విద్యార్థులు, నిరుద్యోగల తరుపున అభినందనలు, కృతజ్ఞతలు. పేద అభ్యర్థులకు ఇది ఎంతో ఉపయోగకరం.

–ప్రశాంత్, మరిపెడ బంగ్లా

సీఎం కేసీఆర్‌కు రుణ పడి ఉంటాం...



నిరుపేద అభ్యర్థులకు ఉద్యోగాలు సాధించడమే లక్ష్యంగా స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వడం నిజంగా సీఎం కేసీఆర్‌కు వందనాలు. ఆయనకు తనలాంటి పేదలందరూ రుణ పడి ఉంటారు. విద్యార్థులకు, చదువు పూర్తి చేసుకుని ఉద్యోగ వేటలో ఉన్న నాలాంటి వారికి స్టడీసర్కిల్ ద్వారా శిక్షణ ఇవ్వడం చాలా అదృష్టం. మధ్యాహ్న భోజనం, రెండు పూటల స్నాక్స్ ఇవ్వడం అభ్యర్థులకు ఎంతో ప్రయోజకరం.

–మనోహర్, జగన్నాథపురం




సీఎస్‌పీ బంకర్ ద్వారా బొగ్గు వెళ్లే నమూనా దృశ్యం

మీట నొక్కితే.. బొమ్మ కదలాల్సిందే..

- రూపాయి వేస్తే తెరుచుకునే ముఖ ద్వారాలు
- పుట్టినింటికి వన్నె తెస్తున్న కార్మిక కళా ఖండాలు

మీట తాకితే కదిలే కళారూపాలు.. రూపాయి బిళ్ల వేస్తే తెరుచుకునే ఏడు కొండల వెంకన్న సన్నిధి ద్వారాలు.. నాణెం వేస్తే దేవతలు ప్రత్యక్షమై అక్షింతలు చల్లి విభూతి పెడతారు.. ఇదంతా అబద్ధం అనుకుంటే పొరపాటే.. నమ్మలేని ఇలాంటి నిజాలు చూస్తే అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేయాల్సిందే... ఇలాంటివి మరెన్నో చూస్తే ఎవరైనా మంత్ర ముగ్ధులు కావాల్సిందే. మన కళ్ల ముందు దేవుళ్లను చూపించి తన్మయత్వం చెందినట్లు చేయి తిరిగిన నేర్పర్లు ఇల్లెందులో అనేకమంది ఉన్నారు. వారిలో ఉన్న అపారమైన కళానైపుణ్యంతో ఎన్నో అద్భుత కళాఖండాలను సృష్టిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సింగరేణికి పేరు ప్రఖ్యాతులు తీసుకొస్తూ, ఇల్లెందు పేరును అన్ని చోట్ల ఇనుమడింపజేస్తూ సింగరేణికే వన్నె తెస్తున్న కళాకారుల గురించి నమస్తే ప్రత్యేక కథనం... –ఇల్లెందు నమస్తే తెలంగాణ

సిరులతల్లి సింగరేణి బొగ్గుగనులకు పుట్టినిల్లయిన ఇల్లెందులోని విధులు నిర్వహించిన పలువురు కార్మికులు వర్క్‌షాప్‌లోని పనికి రాకుండా పోయిన పలు యంత్రాలను తమకున్న ప్రతిభతో ఎలక్ట్రికల్, మెకానిక్ ప్రతిభను కలిపి కళాసాధనాలను తయారు చేసే వారు. ఆప్రతిభతో తమ సొంత ఖర్చులతో ఎన్నో కళాఖండాలను తయారుచేశారు. వాటిని రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో ప్రదర్శించి ప్రజల మన్ననలు పొందారు. దసరా, వినాయక చవితి ఉత్సవాలు, సింగరేణి ఉత్సవాలు, ప్రత్యేకించి సింగరేణి దినోత్సవం సందర్భంగా జరిగే సాంస్కృతిక కార్యక్రమాల్లో కార్మికులు తమ కళానైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ వచ్చే వారు. సాయిబాబా మహిమ, కనకదుర్గ ప్రత్యక్షం కావడం, రావణాసురుడి తపోదీక్ష, సీతా స్వయంవరం, అన్నమయ్య లాంటివి వీరి అద్భుత సృష్టికి తార్కాణాలుగా చెప్పవచ్చు. రాముడు శివధనస్సును విరిచివేయడం, సీతా రాముడు మెడలో పూలమాలవేయడం, పై నుంచి తలంబ్రాలు వారిపై పడే విధంగా సాంకేతిక పరిజ్ఞానంతో సహజతత్వం ఉట్టిపడేలా ప్రయోగించడం వీరికే సాధ్యమయ్యేది. భక్తులు రూపాయి బిళ్ల కాయిన్‌బాక్స్‌లో వేయగానే అన్నమయ్య ఏడు బంగారు వాకిళ్లు తెరుచుకుంటూ వెంకటేశ్వర స్వామి వద్దకు వెళ్లటం, ఆయన లడ్డూలను అన్నమయ్య చేతి పాత్రలో వేయడం, అన్నమయ్య అక్కడి నుంచి వెనుదిరిగి వస్తుండగా ఒక్కొక్క తలుపు మూసుకుంటూ ఉండడం అందరిని ఆశ్చర్యపరుస్తుంది. శ్రీకృష్ణా తులాభారం, కాళిక రాక్షస సంహారం, అశోకవనంలో ఆంజనేయుడు సీతాన్వేషణ, లక్ష్మీనర్సింహస్వామి స్తంభాన్ని చీల్చుకుంటూ బయటకు రావడం ఇల్లెందు కార్మికులు సృష్టించిన వాటిలో ప్రధానమైనవి.



మీట తాకితే బంగారు వాకిళ్లు తెరుచుకుంటూ ప్రత్యక్షమవుతున్న వేంకటేశ్వరస్వామి

పుట్టినిల్లు పేరును ఇనుమడింపజేశారు...



ఇల్లెందు అంటే సింగరేణికి పుట్టినిల్లుగా పేరు సంపాదించుకుంది. పేరుకు తగ్గట్టే ఇల్లెందులో పనిచేసిన పలువురు కార్మికులు అద్భుత టెక్నాలజీతో అందరిని ఆశ్చర్యపరిచే విధంగా కళారూపాలను సృష్టించారు. అందులో ప్రధానంగా ఇది వరకు వర్క్‌షాప్‌లో పనిచేసే రంగారావు, విశ్వనాథంలు చెప్పవచ్చు. వీరు అనేకమార్లు వివిధ జిల్లాలకు వెళ్లి కళాప్రదర్శనలు ఇచ్చి అందరి మన్ననలు పొందారు. స్వీయ సాంకేతికతతో అందరిని అబ్బురపరిచే విధంగా దేవతా మూర్తులను ప్రజల ముందుకుతీసుకొచ్చారు. ఈ అపురూపమైన టెక్నాలజీ చూసి అందరూ ఆశ్చర్యపోతుండేవారు. అలాంటి వారిని యాజమాన్యం మరింత ప్రోత్సహించాలి. –ఎస్ రంగనాథ్, టీబీజీకేఎస్ నాయకులు




పాత కొత్తగూడెం అర్బన్ హెల్త్ సెంటర్, పచ్చదనంతో పరిశుభ్రంగా కనపడుతున్న ఆసుపత్రి ఆవరణం..

మెరిసిపోతున్న ప్రభుత్వాసుపత్రులు

స్వచ్ఛత వైపు-సర్కారు అడుగులు..

- 'కాయకల్ప'తో ఆరోగ్య కేంద్రాలకు క్యూ కడుతున్న రోగులు
- సమయపాలన పాటిస్తున్న డాక్టర్లు, సిబ్బంది...
- ఆసుపత్రి ఆవరణం శుభ్రం చేశాకే లోనికి అనుమతి
- నిరంతర పర్యవేక్షణలో అధికారులు..



ఆసుపత్రికి క్యూ పద్ధతిలో వెళుతున్న సిబ్బంది..



గర్భిణులు, తల్లులకు సూచనలు చేస్తున్న సీఓ సంజీవరాజు



హరితహారంలో పెంచిన మొక్కల వద్ద గడ్డిని తొలగిస్తున్న ఏఎన్ఎంలు ఆశాలు

కొత్తగూడెం నమస్తేతెలంగాణ : ఒకప్పుడు కార్పొరేట్‌కు దీటుగా సర్కారు ఆసుపత్నులు అనే మాట అందరి నోట వినే వాళ్లం. కాని ఆ మాట ఇప్పుడు రివర్స్ అయింది. సర్కారు ఆసుపత్రులను చూసి ప్రైవేటు ఇసుపత్రులు ముక్కున వేలేసుకునే పరిస్థితి వచ్చిందంటే ఎవరూ ఊహిచరేమో. నిజంగా అదే జరుగుతుంది. తెలంగాణ సర్కారు ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రత్యేక శ్రద్ధ చూపడంతో రోజురోజుకు సౌకర్యాలు కల్పనలో పోటీ పడి రోగులు క్యూ కడుతున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కిట్ పెట్టేక ప్రసవాలు సంఖ్య గణనీయంగా పెరిగింది. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వం కాయకల్ప పేరుతో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వైద్యశాలలకు ప్రొత్సాహకాలు ఇస్తుంది. నాడు అందవికారంగా ఉంటే దవాఖానలు నేడు అన్ని హంగులతో రంగులు దిద్దుకుని కార్పొరేట్‌ని మరిపిస్తున్నాయి. తల్లులకు, గర్భిణిలకు, జ్వరాల బాధితులకు ప్రత్యేక చికిత్సలు చేసి ప్రజలు మన్ననలు పొందుతున్నారు. సిబ్బందిలో వచ్చిన మార్పులు చూసి రోగులు సంతోష పడుతున్నారు.

'కాయకల్ప'తో రోగులకు మహర్దశ..

కాయకల్పతో ప్రభుత్వ ఆసుపత్రులకు మహర్దశ పట్టడంతో రోగుల సేవలో సిబ్బంది తరిస్తున్నారు. వైద్య సిబ్బంది అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం, పాఠశాలల్లో క్యాంపులు, సకాలంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇమ్యునైజేషన్ చేయడంతో ప్రజల నుంచి అధికారుల ప్రశంసలు అందుకుంటున్నారు. జిల్లాలో 29 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 5 అర్బన్ హెల్త్ సెంటర్లు, రెండు ఏరియా ఆసుపత్రులు, రెండు పీహెచ్‌సీలు పచ్చదనం పరిశుభ్రతలో పోటీ పడుతున్నాయి. ప్రభుత్వం సిబ్బందికి ఆసుపత్రులకు ప్రోత్సాహకాలు అందిస్తుందటంతో ఆసుపత్రుల నిర్వహణ మరింత నిఘా పెరిగింది. ఇప్పటికే జిల్లాలో అన్ని పీహెచ్‌సీలు, అర్బన్ హెల్త్ సెంటర్లను జిల్లా అధికారులు పర్యవేక్షించారు. గ్రేడ్‌ల వారీగా తనిఖీలు చేస్తున్న అధికారులు ఎస్ఎస్‌మెంట్ మార్కులు ఆధారంగా రాష్ట్ర తనిఖీ బృందాలు పర్యవేక్షించి ప్రోత్సాహకాలు ప్రకటిస్తారు.

ఆసుపత్రి ఆవరణం శుభ్రం చేశాకే లోపలికి అనుమతి..

పరిసరాల పరిశుభ్రత వైపు అడుగులు వేస్తున్న అధికారులు సిబ్బంది ముందు ఆవరణలు శుభ్రం చేశాకే ఆసుపత్రులోకి అడుగు వేసేందుకు ప్రత్యేక సమయం కేటాయిస్తున్నారు. రోజూ ముందు ఆవరణలు శుభ్రం చేసి మొక్కలకు నీళ్లు పోసి చెత్తా చెదారాలు తొలగించి కాయకల్పకు మంచి గుర్తింపు తెచ్చి పెడుతున్నారు. సిబ్బంది అసుపత్రిలోకి వెల్లడం కూడా క్యూపద్ధతిని పాటిస్తున్నారు.

బెస్ట్ ఆసుపత్రికి రూ. 2 లక్షలు...

'కాయకల్ప'లో జిల్లా బెస్ట్ ఆసుపత్రిగా గుర్తింపు వస్తే రూ. 2 లక్షలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అర్బన్ హెల్త్ సెంటర్లకు రూ. 3లక్షలు, ఏరియా ఆసుపత్రులకు రూ. 20 లక్షలు, మరో 74 ఆరోగ్య కేంద్రాలకు కన్సలేషన్ కింద రూ.60 వేలు ఇవ్వ నున్నట్లు ప్రకటించారు. దాని వల్ల ఆసుపత్రుల నిర్వహనపై పోటీ పెరిగి నువ్వా నేనా అని విధులు నిర్వహనలో అధికారులతో భేష్ అనిపించుకుంటున్నారు.

ప్రభుత్వం ఆసుపత్రులపై ప్రత్యేక దృష్టి...



ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ప్రభుత్వం వచ్చాక ఆసుపత్రులకు మహర్దశ పట్టింది. సౌకర్యాలు మెరుగు పడ్డాయి. కేసీఆర్ కిట్ పెట్టాక గర్భిణిలు క్యూకడుతున్నారు. గతంలో పదిమంది కూడా రాని ఆసుపత్రులు నేడు 70 నుంచి 80 మంది వరకు రోగులు వస్తున్నారు. భవిష్యత్‌లో ప్రైవేటుకు ఎవరూ వెళ్లరేమో అనిపిస్తుంది.

–పొన్నేకంటి సంజీవరాజు, సీఓ పాత కొత్తగూడెం

'కాయకల్ప' ఆసుపత్రులకు వరం...



ప్రభుత్వం కాయకల్ప పెట్టడం అన్ని విభాగాలకు ప్రోగ్రాం అధికారులు ఉండటం ఆసుపత్రులకు మహర్దధ పట్టినట్టయింది. ఏఆసుపత్రి చూసినా అద్ధంలా మెరుస్తున్నాయి. ఇతర జిల్లాలతో పోల్చితే మన జిల్లాలో చాలా నీట్‌గా సకల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. అన్ని పరీక్షలు ఇక్కడే జరుగుతున్నాయి. భవిష్యత్‌లో పేదలకు కార్పొరేట్ వైద్యం సర్కారు ఆసుపత్రుల్లోనే దొరుకుతుంది.

–డాక్టర్ నరేష్, కాయకల్ప ప్రోగ్రాం అధికారి

ఉద్యోగ కల్పనే ధ్యేయంగా ఎస్సీ స్టడీ సర్కిల్..

- గ్రూప్-2కి సిద్ధమవుతున్న వందమంది నిరుద్యోగ అభ్యర్థులు
- ప్రతీ రోజు స్లిప్ టెస్ట్‌లు.. నిపుణులతో బోధన



స్టడీ సర్కిల్ బాలుర వసతి గృహం

ఖమ్మం సిటీ : ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన అభ్యర్థులను ఉద్యోగార్థులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎస్సీ స్టడీ సర్కిల్ అనేక మంది నిరుద్యోగులకు వరంలా మారింది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే గత నాలుగేళ్ల నుంచి అనేక ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు టీఎస్ పీఎస్సీ ద్వారా నోటిఫికేషన్లు జారీ చేస్తుంది. ఆర్థికంగా ఉన్న అభ్యర్థులు హైదరాబాద్, ఇతర కేంద్రాలలో శిక్షణలు పొందడం, వారికే ఉద్యోగాలురావడం జరుగుతుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలలో ఆర్థికంగా వెనుకబడిన వారు ఇతర ప్రాంతాలకు వెళ్లి శిక్షణ పొందే అవకాశం లేకపోవడంతో పోటీ పరీక్షల్లో నెగ్గలేక ఉద్యోగాలకు దూరమవుతున్నారు. ఈ పరిస్థితిని గమనించిన ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు రాష్ట్రంలో ఉమ్మడి జిల్లాల ఆధారంగా ఆయా జిల్లా కేంద్రాలలో ఎస్సీ స్టడీ సర్కిళ్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు.

ఎస్సీ స్టడీ సర్కిల్‌లో వంద మంది నిరుద్యోగులకు ఉచిత శిక్షణ...

ఖమ్మంలో రెండేళ్ల క్రితం ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యలో ఎస్సీ స్టడీ సర్కిల్‌ను ప్రారంభించారు. 2015-16 ఆర్థిక సంవత్సంరలో సంవత్సరంలో కోర్టుకు సమీపంలో ఉన్న ఎస్సీ హాస్టల్‌లో స్టడీ సర్కిల్‌ను కలెక్టర్ డీఎస్ లోకేష్‌కుమార్ ప్రత్యేక చొరవతో ప్రారంభించారు. ఆ సంవత్సరంలో వందమంది నిరుద్యోగులకు వివిధ పోటీ పరీక్షలు శిక్షణ ఇవ్వగా వారిలో 20 మందకి పైగా ప్రభుత్వ ఉద్యోగాలను సాధించారు. కానిస్టేబుళ్లు, బ్యాంక్ క్లర్కులు తదితర ఉద్యోగాలను పొంది ఉన్నారు. 2016-17 ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ప్రవేశ పరీక్ష నిర్వహించగా 260 మంది అభ్యర్థులు హాజరయ్యారు. పరీక్ష ఆధారంగా వీరిలో వంద మంది అభ్యర్థులను ఎంపిక చేశారు. వీరికి గురుకుల్లో శిక్షణ ఇవ్వగా 41 మంది అభ్యర్థులు గురుకుల ప్రిలిమనరీలో సెలెక్ట్ అయ్యారు. ఈ ఏడాది నిర్వహించిన ప్రవేశ పరీక్షకు 300 మందికి పైగా అభ్యర్థులు హాజరుకాగా 100మంది అభ్యర్థులను మాత్రమే ఎంపిక చేశారు. వీరిలో 10 శాతం ఎస్టీ అభ్యర్థులు 10శాతం బీసీ, వికలాంగులు, 80 శాతం మంది ఎస్సీ అభ్యర్థులు ఉన్నారు. ఈ ఏడాది గ్రూప్-2కు శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణ ఆరు నెలల ఇవ్వనుండగా ఇప్పటికే మూడు నెలలు పూర్తి కాగా ఈఏడాది మార్చి వరకు కొనసాగనుంది. ఉదయం 10 గంటలనుచంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు కొనసాగుతున్నాయి. నిపుణులైన అధ్యాపకులచే తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రతీ రోజు సాయంత్రం స్లిప్‌టెస్ట్ నిర్వహిస్తున్నారు. మెరిట్‌గా ఉన్న అభ్యర్థులను ప్రోత్సహిస్తూనే వెనుకబడిన అభ్యర్థుల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఉదయం 11.30 గంటలకు స్నాక్స్, మధ్యాహ్నం భోజనం 3.30 గంటలకు మరొకసారి స్నాక్స్ ఇస్తున్నారు. వివిధ సబ్జెక్టులలో ప్రాక్టికల్స్‌ను సైతం ఇవ్వడం జరుగుతుంది. నిష్ణాతులైన అధ్యాపకులు నిర్వహిస్తున్న టెస్ట్‌లు తమకెంతో ప్రయోజనకరంగా ఉంటున్నాయని అభ్యర్థులు పేర్కొంటున్నారు. అదే విధంగా ఎస్‌జీటీలో రెండు నెలలకు శిక్షణ ఇచ్చేందుకు గాను ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఇప్పటి వరకు 91మంది అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగా వీరిలో 41 మంది శిక్షణ కేంద్రంలో రిపోర్ట్ చేసి ఉన్నారు.

ఉద్యోగ కల్పనే ధ్యేయంగా శిక్షణ..



వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థులకు ఉద్యోగాలను సాధించిపెట్టడమే లక్ష్యంగా ఎస్సీ స్టడీ సర్కిల్‌లో ఉచిత శిక్షణ జరుగుతుంది. గత ఏడాది వంద మంది అభ్యర్థులకు శిక్షణను ఇచ్చాం. వీరిలో అనేక మంది ఉద్యోగాలు పొందారు. మరికొందరు ప్రైవేటు ఉద్యోగాల్లో సైతం స్థిరపడ్డారు. ఈ ఏడాది వంద మందికి శిక్షణ ఇస్తున్నాం. రెండు పూటలా స్నాక్స్, మధ్యాహ్న భోజనంతో శిక్షణ ఇస్తున్నాం. ప్రతీ రోజు స్లిప్ టెస్ట్‌లను నిర్వహిస్తున్నారు. నిత్యం పర్యవేక్షణ కొనసాగుతుంది.

–కస్థాల సత్యనారాయణ, డీడీ ఎస్సీ అభివృద్ధి శాఖ

శిక్షణ చాలా బాగుంది...



మూడు నెలలుగా గ్రూప్-2లో శిక్షణ తీసుకుంటున్నా. సబ్జెక్ట్ పరంగా తెలియని ఎన్నో విషయాలు ఈ తరగతుల్లో నేర్చుకుంటున్నా. ఖచ్చితంగా గ్రూప్-2లో అర్హత సాధిస్తానని నమ్మకం ఉంది. స్టడీ సర్కిల్‌లో ఇచ్చే శిక్షణ గ్రూప్-2తో పాటు ఇతర పోటీ పరీక్షలకు కూడా ఎంతో ఉపయోగపడుతుంది. పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వడం ఎంతో ఉపయోగం.

–రవి, ఎర్రుపాలెం

ప్రతీ రోజు స్లిప్‌టెస్ట్..



ఎస్సీ ఎస్టీ సర్కిల్‌లో ప్రతీ రోజు సాయంత్రం విద్యార్థులకు స్లిప్ టెస్ట్ నిర్వహించడం వలన ఎంతో నేర్చుకుంటున్నాం. సబ్జెక్ట్ పరంగా ప్రిపేర్ కావడానికి శిక్షణ చాలా బాగా ఉపయోగపడుతుంది. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల క్లాసులు నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు విద్యార్థులు, నిరుద్యోగల తరుపున అభినందనలు, కృతజ్ఞతలు. పేద అభ్యర్థులకు ఇది ఎంతో ఉపయోగకరం.

–ప్రశాంత్, మరిపెడ బంగ్లా

సీఎం కేసీఆర్‌కు రుణ పడి ఉంటాం...



నిరుపేద అభ్యర్థులకు ఉద్యోగాలు సాధించడమే లక్ష్యంగా స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వడం నిజంగా సీఎం కేసీఆర్‌కు వందనాలు. ఆయనకు తనలాంటి పేదలందరూ రుణ పడి ఉంటారు. విద్యార్థులకు, చదువు పూర్తి చేసుకుని ఉద్యోగ వేటలో ఉన్న నాలాంటి వారికి స్టడీసర్కిల్ ద్వారా శిక్షణ ఇవ్వడం చాలా అదృష్టం. మధ్యాహ్న భోజనం, రెండు పూటల స్నాక్స్ ఇవ్వడం అభ్యర్థులకు ఎంతో ప్రయోజకరం.

–మనోహర్, జగన్నాథపురం



సీఎస్‌పీ బంకర్ ద్వారా బొగ్గు వెళ్లే నమూనా దృశ్యం

మీట నొక్కితే.. బొమ్మ కదలాల్సిందే..

- రూపాయి వేస్తే తెరుచుకునే ముఖ ద్వారాలు
- పుట్టినింటికి వన్నె తెస్తున్న కార్మిక కళా ఖండాలు

మీట తాకితే కదిలే కళారూపాలు.. రూపాయి బిళ్ల వేస్తే తెరుచుకునే ఏడు కొండల వెంకన్న సన్నిధి ద్వారాలు.. నాణెం వేస్తే దేవతలు ప్రత్యక్షమై అక్షింతలు చల్లి విభూతి పెడతారు.. ఇదంతా అబద్ధం అనుకుంటే పొరపాటే.. నమ్మలేని ఇలాంటి నిజాలు చూస్తే అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేయాల్సిందే... ఇలాంటివి మరెన్నో చూస్తే ఎవరైనా మంత్రముగ్ధులు కావాల్సిందే. మన కళ్ల ముందు దేవుళ్లను చూపించి తన్మయత్వం చెందినట్లు చేయి తిరిగిన నేర్పర్లు ఇల్లెందులో అనేకమంది ఉన్నారు. వారిలో ఉన్న అపారమైన కళానైపుణ్యంతో ఎన్నో అద్భుత కళాఖండాలను సృష్టిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సింగరేణికి పేరు ప్రఖ్యాతులు తీసుకొస్తూ, ఇల్లెందు పేరును అన్ని చోట్ల ఇనుమడింపజేస్తూ సింగరేణికే వన్నె తెస్తున్న కళాకారుల గురించి నమస్తే ప్రత్యేక కథనం... –ఇల్లెందు నమస్తే తెలంగాణ

సిరులతల్లి సింగరేణి బొగ్గుగనులకు పుట్టినిల్లయిన ఇల్లెందులోని విధులు నిర్వహించిన పలువురు కార్మికులు వర్క్‌షాప్‌లోని పనికి రాకుండా పోయిన పలు యంత్రాలను తమకున్న ప్రతిభతో ఎలక్ట్రికల్, మెకానిక్ ప్రతిభను కలిపి కళాసాధనాలను తయారు చేసే వారు. ఆప్రతిభతో తమ సొంత ఖర్చులతో ఎన్నో కళాఖండాలను తయారుచేశారు. వాటిని రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో ప్రదర్శించి ప్రజల మన్ననలు పొందారు. దసరా, వినాయక చవితి ఉత్సవాలు, సింగరేణి ఉత్సవాలు, ప్రత్యేకించి సింగరేణి దినోత్సవం సందర్భంగా జరిగే సాంస్కృతిక కార్యక్రమాల్లో కార్మికులు తమ కళానైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ వచ్చే వారు. సాయిబాబా మహిమ, కనకదుర్గ ప్రత్యక్షం కావడం, రావణాసురుడి తపోదీక్ష, సీతా స్వయంవరం, అన్నమయ్య లాంటివి వీరి అద్భుత సృష్టికి తార్కాణాలుగా చెప్పవచ్చు. రాముడు శివధనస్సును విరిచివేయడం, సీతా రాముడు మెడలో పూలమాలవేయడం, పై నుంచి తలంబ్రాలు వారిపై పడే విధంగా సాంకేతిక పరిజ్ఞానంతో సహజతత్వం ఉట్టిపడేలా ప్రయోగించడం వీరికే సాధ్యమయ్యేది. భక్తులు రూపాయి బిళ్ల కాయిన్‌బాక్స్‌లో వేయగానే అన్నమయ్య ఏడు బంగారు వాకిళ్లు తెరుచుకుంటూ వెంకటేశ్వర స్వామి వద్దకు వెళ్లటం, ఆయన లడ్డూలను అన్నమయ్య చేతి పాత్రలో వేయడం, అన్నమయ్య అక్కడి నుంచి వెనుదిరిగి వస్తుండగా ఒక్కొక్క తలుపు మూసుకుంటూ ఉండడం అందరిని ఆశ్చర్యపరుస్తుంది. శ్రీకృష్ణా తులాభారం, కాళిక రాక్షస సంహారం, అశోకవనంలో ఆంజనేయుడు సీతాన్వేషణ, లక్ష్మీనర్సింహస్వామి స్తంభాన్ని చీల్చుకుంటూ బయటకు రావడం ఇల్లెందు కార్మికులు సృష్టించిన వాటిలో ప్రధానమైనవి.



మీట తాకితే బంగారు వాకిళ్లు తెరుచుకుంటూ ప్రత్యక్షమవుతున్న వేంకటేశ్వరస్వామి

పుట్టినిల్లు పేరును ఇనుమడింపజేశారు...



ఇల్లెందు అంటే సింగరేణికి పుట్టినిల్లుగా పేరు సంపాదించుకుంది. పేరుకు తగ్గట్టే ఇల్లెందులో పనిచేసిన పలువురు కార్మికులు అద్భుత టెక్నాలజీతో అందరిని ఆశ్చర్యపరిచే విధంగా కళారూపాలను సృష్టించారు. అందులో ప్రధానంగా ఇది వరకు వర్క్‌షాప్‌లో పనిచేసే రంగారావు, విశ్వనాథంలు చెప్పవచ్చు. వీరు అనేకమార్లు వివిధ జిల్లాలకు వెళ్లి కళాప్రదర్శనలు ఇచ్చి అందరి మన్ననలు పొందారు. స్వీయ సాంకేతికతతో అందరిని అబ్బురపరిచే విధంగా దేవతా మూర్తులను ప్రజల ముందుకుతీసుకొచ్చారు. ఈ అపురూపమైన టెక్నాలజీ చూసి అందరూ ఆశ్చర్యపోతుండేవారు. అలాంటి వారిని యాజమాన్యం మరింత ప్రోత్సహించాలి. –ఎస్ రంగనాథ్, టీబీజీకేఎస్ నాయకులు

మధిర

‘డబుల్’ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు ఇంటింటి సర్వే


సర్వే నిర్వహిస్తున్న తహసీల్దార్ కారుమంచి శ్రీనివాసరావు

చింతకాని జనవరి 5: మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం తహసీల్దార్ కారుమంచి శ్రీనివాసరావు గ్రామంలో రెవెన్యూ అధికారులతో కలిసి ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల వారికి పక్కా ఇండ్లు ఉండాలనే లక్ష్యంతో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. దీనిలో భాగంగా గ్రామంలో 20 డబుల్‌బెడ్‌రూం ఇండ్లను నిర్మించారని, వాటి లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామంలో గ్రామసభలు నిర్వహించి ప్రజల వద్దనుంచి దరఖాస్తులను స్వీకరించామన్నారు. కాగా వచ్చిన దరఖాస్తుల నుంచి అర్హుల ఎంపిక కోసం ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని, అర్హుల జాబితాను సిద్ధం చేసి లాటరీ పద్ధతి ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నవాబ్‌పాషా, సర్పంచ్ బొడ్డు సుగుణమ్మ, ఆర్ఐ రఘు, వీఆర్‌ఓలు కృష్ణంరాజు, రమేష్, వీఆర్‌ఏలు బొమ్మకంటి నాగేశ్వరరావు, మైదాసు అంజయ్య, గ్రామస్తులు సోమా నాగేశ్వరరావు, ఆవుల తిరుపతిరావు, బుర్రా ముత్తయ్య, రాసాల మోహన్‌రావు, బొడ్డు కొండలు, చంద్రకాని రాంమూర్తి, మామిడాల యాలాద్రి, పోల్నీడు కొండలు, ఆవుల కురవి తదితరులు పాల్గొన్నారు.

8న ఎంపీ పొంగులేటి పర్యటన


నిర్మాణ పనులు పరిశీలిస్తున్న టీఆర్‌ఎస్ నాయకులు

ఎర్రుపాలెం, జనవరి 5: మండలంలో ఈ నెల 8న జరగనున్న ఖమ్మం పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయబాబు మండలంలో పర్యటిస్తారని, మండల టీఆర్‌ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఆర్‌ఎస్ జిల్లా నాయకులు లింగాల కమల్‌రాజు తెలిపారు. మండల పరిధిలోని పెద్దగోపవరం ప్రాథమిక వ్యవసాయ సహకార భవన నిర్మాణాన్ని భద్రాచలం ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, మండల అధ్యక్షుడు గూడూరు రమణారెడ్డిలతో కలిసి శుక్రవారం పరిశీలించి మాట్లాడుతూ మండలంలో ఎంపీ పొంగులేటితో పాటుటీఆర్‌ఎస్ ముఖ్య నాయకులు పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని పేర్కొన్నారు. రైతులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దగోపవరం సొసైటీ అధ్యక్షులు జంగా పుల్లారెడ్డి, సర్పంచ్ బండారు వెంకటనర్సమ్మ, ఎంపీటీసీ శీలం లక్ష్మి, కర్నాటి శ్రీనివాసరెడ్డి, బండారు వెంకట్రావు, శీలం అక్కిరెడ్డి, సాంబశివరావు, వేమిరెడ్డి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ


లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న దృశ్యం

మధిరరూరల్, జనవరి5: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మధిర ఎమ్మెల్యే మల్లు భట్టివిక్రమార్క, ఎంపీపీ వేమిరెడ్డి వెంకట్రావమ్మ, జడ్పీటీసీ మూడ్ ప్రియాంక, నగర పంచాయతీ చైర్‌పర్సన్ మొండితోక నాగరాణి చేతుల మీదుగా అందజేశారు. తహసీల్దార్ ఎం.మంగీలాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ, జడ్పీటీసీ, మధిర నగరపంచాయతీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషిచేస్తుందని పేర్కొన్నారు. పేదింటి ఆడపడుచుల వివాహానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దన్నలా వ్యవహరిస్తూ వివాహ కానుకగా రూ.75,116 అందజేయడం అభినందనీయమన్నారు. నిరుపేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారిని ఆర్థికంగా భరోసా కల్పిస్తుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మొత్తం 105 మంది లబ్ధిదారులకు రూ.67,53,728 చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నయాబ్ తహసీల్దార్ యు.ఉపేంద్ర, వీఆర్వోలు రమేష్, సైదులు, మస్తాన్, మధుసూదన్‌రావు, బాజీ, సత్యనారాయణ, సర్పంచ్‌లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

మధిరరూరల్, జనవరి 5: ప్రతిఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మధిర మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జీ బీ.రాజేష్ అన్నారు. మండల పరిధిలోని చిలుకూరు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన న్యాయచైతన్య సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆధునిక సమాజంలో ప్రజలు మూఢనమ్మకాలను విశ్వసిస్తూ తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారని, అలాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం కలిగి ఉండేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని తెలిపారు. క్షణికావేశానికి లోనై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని, తమను నమ్ముకొని జీవిస్తున్న వారికి ఆసరాగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు వాసంశెట్టి కోటేశ్వరరావు, న్యాయవాదులు కృష్ణ, కోట జ్ఞానేష్, అవ్వా విజయలక్ష్మీ, గ్రామస్తులు చెరుకు నాగమురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణకు అంబేద్కర్ కృషి

బోనకల్లు, జనవరి 5: ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణకు డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ పాటుపడ్డారని యానాది హక్కుల పోరాటసమితి రాష్ట్ర అధ్యక్షుడు తిరువేదుల సీతారాములు అన్నారు. శుక్రవారం మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించి మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరి ప్రసాద్, నల్గొండ వెంకటరాములు, పాలపర్తి భద్రయ్య, ముంగి స్వామి, పంబర్తి నాగేశ్వరరావు, దుగ్గిరాల ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవేంకటేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు


స్వామివారికి పాశురము సమర్పిస్తున్న భక్తులు

మధిరరూరల్, జనవరి5: మండల కేంద్రంలోని వర్తక సంఘంలో వేంచేసి ఉన్న శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామివారికి పాశురంను మునగాల శేషగిరిరావు, కంఠమాలను శ్రీనివాసరావులు సమర్పించారు. కోదాడ వాస్తవ్యులు చంచాపట్నం రజనీకాంతాచార్యులు పర్యవేక్షణలో ఈ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వేముల తిరుపతిరావు, వికాస తరంగిణి సభ్యులు, రామరామానుజ సుబ్రభాత గోష్టి సభ్యులు పాల్గొన్నారు.

రైతులకు అండగా సీఎం కేసీఆర్


విద్యుత్ స్టార్టర్లను తొలగిస్తున్న రైతులు

బోనకల్లు, జనవరి 5: సీఎం కేసీఆర్ రైతులకు అండగా నిలిచారని మండలంలోని రామాపురం గ్రామరైతులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో విద్యుత్ మీటర్లకు అమర్చిన స్టార్టర్లను స్వచ్ఛంధంగా వ్యవసాయాధికారుల సమక్షంలో శుక్రవారం తొలగించారు. ఈ సందర్భంగా రైతు సమన్వయసమితి సభ్యులు గుడిపుడి రామకృష్ణ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతులకు 24 గంటలు విద్యుత్ సరఫరా కోసం ఎంతగానో కృషిచేశారని, రైతుల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతూ రైతులకు సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. పంటల సాగు కోసం 24 గంటల విద్యుత్ సరఫరా చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో కళ్యాణి, రైతులు వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల లబ్ధిదారులకు చెక్కులు


లబ్ధిదారుడికి చెక్కు అందజేస్తున్న ఎంపీడీవో

బోనకల్లు, జనవరి 5: మండలంలో మరుగుదొడ్ల నిర్మాణ పనులు పూర్తయిన లబ్ధిదారులకు ఎంపీడీవో విద్యాలత చెక్కును శుక్రవారం బ్రాహ్మణపల్లిలో అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తిచేసిన ప్రతి లబ్ధిదారుడికి రూ.12 వేలను అందజేస్తుందన్నారు. గ్రామాల్లో మరుగుదొడ్లు లేనివారికి ప్రభుత్వమే మంజూరు చేస్తుందని, వాటి నిర్మాణ పనులు లబ్ధిదారుడు బాధ్యతగా పూర్తిచేసుకోవాలన్నారు. సంక్రాంతి పండుగ లోపు మండలంలో 1,600 మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి కానుండడంతో మండలాన్ని ఓడీఎఫ్ మండలంగా ప్రకటించుకోబోతున్నామని అన్నారు. అనంతరం కలకోటలో నిర్మాణం చేపడుతున్నట్లు మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాదే నర్వోత్తమరెడ్డి, ఈవో ఆర్డీ గీతాశ్రీ, పంచాయతీ కార్యదర్శి ఆదాం, టెక్నికల్ అసిస్టెంట్ రంజిత్, ఫీల్డ్‌అసిస్టెంట్ రవి తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

చింతకాని, జనవరి 5 : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీహెచ్‌ఓ మధుసూధనరావు తెలిపారు.హెల్త్‌క్యాంపు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పడిశాల లక్ష్మీనారాయణ,యంపిటీసీ పాము మరియమ్మ,పంచాయతి కార్యదర్శి బత్తిన శ్రీనివాసరావు, , ఆశా కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

గ్రామజ్యోతి కమిటీలకు శిక్షణా తరగతులు...: మండల పరిధిలోని నాగిలిగొండ గ్రామంలో గ్రామజ్యోతి కమిటీలకు శిక్షణా తరగతులను శుక్రవారం ఈఓఆర్‌డి మడూరి రామయ్య ప్రారంభించి మాట్లాడుతూ గ్రామాలాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వం గ్రామజ్యోతి కమిటీలను ఏర్పాటు చేసిందన్నారు. దీనిలో భాగంగా గ్రామంలో మౌలిక వసతుల కల్పన,త్రాగునీటి సరఫరా,విద్య,వైద్యం,పరిశుభ్రత వంటి అంశాలపై కమిటీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జమ్ముల కృష్ణారెడ్డి,యంపిటీసీ హరికొట్ల భారతమ్మ,కార్యదర్శి కొండపల్లి అనీల్‌కుమార్,పీల్డ్ అసిస్టెంట్లు ,సాక్షభారత్ కో-ఆర్డినేటర్లు,గ్రామజ్యోతి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వీఆర్‌ఏల సంఘం వినతి

బోనకల్లు, జనవరి5: ట్రాక్టర్‌తో వీఆర్‌ఏ బోయిని సాయిలును ట్రాక్టర్‌తో ఢీకొట్టి హతమార్చిన వారిని కఠినంగా శిక్షించాలని మండల వీఆర్‌ఏ సంఘం అధ్యక్షుడు షేక్ ఉద్దండు ప్రభుత్వాన్ని కోరారు. మండల వీఆర్‌ఏ సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ గుండపనేని సుదర్శన్‌రావుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో దారుణంగా వీఆర్‌ఏను అక్రమ ఇసుక రవాణాదారులు ట్రాక్టర్‌తో హతమార్చడం బాధాకరమన్నారు. విధి నిర్వహణలో వీఆర్‌ఏ సాయిలు మృతిచెందారని, వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ మైసూరు, సుధాకర్, వెంకటేశ్వర్లు, విష్ణు, లాజర్, తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలతో ఆనందం


విద్యార్థులతో మాట్లాడుతున్న ఇంగ్లాండ్ వాసి

మధిర, నమస్తేతెలంగాణ, జనవరి5: సేవా కార్యక్రమాల ద్వారానే నిజమైన ఆనందం కలుగుతుందని ఇంగ్లాండ్‌కు చెందిన సెబాస్టియన్ పేర్కొన్నారు. స్థానిక భరత్ విద్యాసంస్థల స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన గాంధీజీ, నెహ్రు, అబ్దుల్‌కలాం, మదర్‌థెరిస్సా విగ్రహాలను శుక్రవారం సందర్శించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మదర్‌థెరిస్సాను ఆదర్శంగా తీసుకొని చిన్నతనం నుంచే సేవాకార్యక్రమాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంథోని, శీలం వెంకటరెడ్డి, జ్రే.కోటేశ్వరరావు, బాషా, స్రవంతి, కే.రవీంద్రరెడ్డి, ఎన్.విజయ్ భాస్కర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన రాష్ట్ర బృందం


విద్యార్థులతో మాట్లాడుతున్న రాష్ట్ర బృందం సభ్యులు

మధిర, నమస్తేతెలంగాణ, జనవరి 5: మండల పరిధిలోని మాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం రాష్ట్ర బృందం సందర్శించారు. పాఠశాలలోని విద్యార్థుల బ్యాగుల బరువు, రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర బృందం సభ్యులు పోట్ల వెంకటనర్సయ్య, ఎన్.అప్పారావు పాఠశాలను సందర్శించి మౌలిక వసతులను పర్యవేక్షించారు. విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన పథకం తదితర అంశాలను పరిశీలించి విద్యార్థులను పరీక్షించారు. నిరంతర సమగ్ర పరీక్షా విధానం(సీసీఈ) విధానంపై ఉపాధ్యాయులను, విద్యార్థులను అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం బూసా కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


రికార్డులు తనిఖీ చేస్తున్న అధికారులు

ఎర్రుపాలెంలో...

ఎర్రుపాలెం, జనవరి5: మండలంలోని సత్యనారాయణపురం, రాజుపాలెం, వెంకటాపురం, రాంచంద్రాపురం, ఎర్రుపాలెం గ్రామాల్లోని పాఠశాలలను రాష్ట్రస్థాయి పరిశీలన బృందం శుక్రవారం పరిశీలించారు. పాఠశాలల్లో రికార్డులను పరిశీలించడంతో పాటుగా, తరగతి గదులను సందర్శించి విద్యార్థులకు పలుప్రశ్నలు వేసి వారి నైపుణ్యాన్ని పరీక్షించారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెంలోని కేజీబీవీ పాఠశాలను పరిశీలించి పాఠశాలలో ఉపాధ్యాయినుల మధ్య సమన్వయం కొరవడి విద్యార్థులకు బోధనాపరమైన లోపాలు గుర్తించి ఉపాధ్యాయినులకు పిలిచి విద్యార్థులకు మంచి విద్యను అందించాలని ఆదేశించారు. అనంతరం కేజీబీవీ పాఠశాలలో మినరల్‌వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకులు వెంకటరెడ్డి, ఎంఈవో వై.ప్రభాకర్, వీరస్వామి, డీ.శ్రీనివాస్, ఉపాధ్యాయినీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉచిత కరెంటు ఘనత తెలంగాణ సర్కార్‌దే...




లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అజయ్ కుమార్, చిమ్మపూడిలో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అజయ్

- అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా కేసీఆర్ రాష్ట్రాన్ని పాలిస్తున్నారు...
- సర్కారు సహకారంతో ఆడబిడ్డలకు అండగా నిలబడతా...
- చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే అజయ్ కుమార్

రఘునాథపాలెం, జనవరి 5: అభివృద్ధి, సంక్షేమమే రెండు కళ్లుగా రాష్ట్రాన్ని వెలుగుల తెలంగాణగా తీర్చిదిద్దుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ నా జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేస్తానని ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్ ప్రతినబూనారు. పెళ్లీడుకొచ్చిన పేదింటి ఆడబిడ్డ పెళ్లి నిరుపేద తల్లిదండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశంతో తెలంగాణ సర్కార్ ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం రఘునాథపాలెం మండలంలో జోరుగా సాగింది. ఈ సందర్భంగా చెక్కుల పంపిణీని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను చెక్కుల పంపిణీ ద్వారా ఇంటింటికీ తీసుకెళ్లే బృహత్తర కార్యక్రమాన్ని రాష్ట్రంలోనే మొట్టమొదటగా ఖమ్మం నియోజకవర్గంలో తలపెట్టినట్లు గుర్తు చేశారు. డిసెంబర్ నెలలో ఖమ్మంలో వారం రోజుల పాటు పర్యటించి రూ.10 కోట్ల విలువైన 315 చెక్కులను ఆడబిడ్డలను కన్న పేదింటి తల్లిదండ్రులను నేరుగా కలిసి అందజేశామన్నారు. అదే క్రమంలో రఘునాథపాలెం మండలంలోనూ ప్రతి లబ్ధిదారుని కలిసి చెక్కులను స్వయంగా అందజేయాలనే తలంపుతో గ్రామాల్లో పర్యటించి చెక్కులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. చెక్కుల పంపిణీ సందర్భంగా ప్రజలు అందించే ఆదరణ నేను ఎప్పటికీ మరవలేనన్నారు. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని నిరుపేద కుటుంబాల్లో జన్మించిన ప్రతీ ఆడబిడ్డకు సీఎం కేసీఆర్ సహకారంతో అండగా నిలబడతానని ఎమ్మెల్యే అభయమిచ్చారు. ఆడ పిల్ల పెండ్లిల్లు చేసిన కుటుంబాల బాధలను దగ్గరుండి చూసిన ముఖ్యమంత్రి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకానికి శ్రీకారం చుట్టారని, దేశంలోనే ఎక్కడా లేనివిధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల్లోని వివాహం చేసుకున్న ప్రతీ నిరుపేద ఆడ కూతురికి ప్రభుత్వం రూ. 75,116 ఆర్థిక సాయం అందిస్తున్నదన్నారు. దరఖాస్తు చేసుకున్న వెంటనే నిధులు మంజూరు చేస్తున్న సీఎం ఆడ బిడ్డలకు పెద్దన్నగా, పేదింటి తల్లిదండ్రులకు పెద్ద కొడుకుగా మారారని అన్నారు. కాగా ఈ పథకం అమలులో ఖమ్మం ఇప్పటికే తెలంగాణలోనే అగ్రభాగాన నిలిచిందని ఎమ్మెల్యే అజయ్‌కుమార్ వెల్లడించారు. రాబోవు కాలంలోనూ నియోజకవర్గం పరిధిలో వివాహం జరిపించుకున్న ఆడ కూతుళ్లు అందరికీ తాను అండగా నిలబడి కష్టాల్లో పాలు పంచుకుంటానని ఆయన భరోసానిచ్చారు.

- గ్రామగ్రామాన జననేతకు నీరాజనాలు..

తెలంగాణ సీఎం కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకానికి సంబంధించిన చెక్కుల పంపిణీ సందర్భంగా తొలిరోజు రఘునాథపాలెం మండలంలోని రేగులచలక, కోయచలక, కోటపాడు, చిమ్మపూడి, పాపటపల్లి, బూడిదంపాడు, మంచుకొండ గ్రామాల్లో జోరుగా సాగింది. ఇంటింటికీ తిరుగుతూ నేరుగా లబ్ధిదారుల వద్దకే వెళ్లి చెక్కులు అందించాలన్న ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ సంకల్పాన్ని మనస్పూర్తిగా మెచ్చిన జనం ఆయనకు బ్రహ్మరథం పట్టి గ్రామగ్రామాన ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళ హారతులతో నుదిటిన వీరతిలకం దిద్ది స్వాగతించారు. దీనిలో భాగంగా కోయచలక, చిమ్మపూడి గ్రామాల్లోకి ప్రవేశించిన సందర్భంలో స్థానిక నేతలు మాదంశెట్టి హరిప్రసాద్, గుత్తా రవిల సారథ్యంలో పెద్దమొత్తంలో హాజరైన ప్రజలు తమ ఆత్మీయనేత ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్‌కు బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులు పట్టి, నుదుటున తిలకం దిద్ది స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో చెక్కుల పంపిణీ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహిస్తూ అజయ్‌పై అడుగడుగునా పూలవర్షం కురిపించారు.

- పలు గ్రామాల్లో ఘనంగా జెండా ఆవిష్కరణలు..

చెక్కుల పంపిణీ సందర్భంగా ఇంటింటికి తిరుగుతున్న ఎమ్మెల్యే తమ గ్రామాలకు వస్తుండటంతో పలు గ్రామాల్లో టీఆర్‌ఎస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో పార్టీ జెండాల ఆవిష్కరణ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కోయచలక, చిమ్మపూడి, కోటపాడు, మంచుకొండ, శివాయిగూడెం గ్రామాల్లో టీఆర్‌ఎస్ నాయకులు ఏర్పాటు చేసిన పార్టీ జెండాలను ఎమ్మెల్యే ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలు జే కేసీఆర్..జై తెలంగాణ..జై అజయ్ అన్న అనే నినాదాలతో మారుమ్రోగాయి. అంతేకాక అజయ్ రాక సందర్భంగా కార్యకర్తలు బాణా సంచాపేలుళ్లు జరిపి సంబరాలు చేసుకున్నారు. కార్యకర్తలు చేపట్టిన ర్యాలీలో ఎమ్మెల్యే సైతం పాల్గొన్నారు. బైక్ నాడుపుతూ..పలు ప్రాంతాల్లో నేతల ద్విచక్ర వాహనంపైకి ఎక్కి ప్రజలకు అభివాదం చేస్తూ ఎమ్మెల్యే ముందుకు సాగారు. ప్రజలు సైతం ఎమ్మెల్యేకు అభివాదం చేస్తూ ఆయనను పలకరించే ప్రయత్నం చేశారు.

చెక్కుల పంపణీ సందర్భంగా ఆడబిడ్డల తల్లిదండ్రులను కలిసిన సమయంలో ఎమ్మెల్యే పువ్వాడ అజయ కుమార్ వారి పెద్ద కొడుకు వలె ఇంట్లోకి వెళ్లి అమ్మా..అని పిలిచిన ఆత్మీయ పలకరింపు ఆ లబ్దిదారుల కళ్లల్లో ఆనందభాష్పాలను కురిపించింది. అంతేకాక ఆడబిడ్డలు తన అన్నకు తిలకం దిద్ది ఇంట్లోకి ఆహ్వానించారు. ఈ క్రమంలో పలువురు ప్రజలు ఎమ్మెల్యేకు స్వీట్లు తినిపించి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. మరికొందరు పెద్దలు చెమర్చిన కళ్లతో ఆయన్ని తమ ఆప్యాయతగా ఆలింగనం చేసుకుని 'మా ఇంటి పెద్ద కొడుకు' వంటూ హత్తుకున్నారు. ఆడ పిల్లల వివాహాలు జరిపించిన తల్లిదండ్రులను ఆదుకోవాలన్న సీఎం కేసీఆర్ సంకల్పం ఎంతో గొప్పదన్నారు. ఉద్యమ నేత సీఎం కేసీఆర్‌కు తామంతా ఆజన్మాంతం రుణపడి ఉంటామని కొనియాడటం విశేషం. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాళోతు శాంత, జెడ్పీటీసీ అజ్మీరా వీరూనాయక్, ఏఎంసీ వైస్ చైర్మన్ మందడపు నర్సింహారావు, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు మందడపు సుధాకర్, ఆత్మ ఖమ్మం డివిజన్ చైర్మన్ మెంటెం రామారావు, టీఆర్‌ఎస్ మండల నాయకులు మాదంశెట్టి హరిప్రసాద్, వడ్డే ప్రసాద్, గుత్తా రవి, పిన్ని కోటేశ్వరరావు, నున్నా శ్రీనివాసరావు, నున్నా వెంకటేశ్వర్లు, యండపల్లి సత్యం, చెరుకూరి పూర్ణచందర్‌రావు, మేళ్లచెరువు శివయ్య, చెరుకూరి భిక్షమయ్య, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ దొంతు సత్యనారాయణ, కొంటెముక్కల వెంకటేశ్వర్లు, షేక్ ఆరీఫ్, కొంటెముక్కల నాగేశ్వరరావు, సచ్చు రామారావు, రవి, దుంపటి లక్ష్మణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెన్నబోయిన సైదులు, ఉయ్యూరు వెంకటనారాయణ, వల్లభనేని వెంకటప్పారావు, గుండ్ల ముత్తయ్య,గౌర్రె శ్రీను, వీరబాబు, దంతాల బిక్షం, వెలమరెడ్డి వెంకటరెడ్డి, గంగిరెడ్డి విజయరెడ్డి, నీలం నాగేశ్వరరావు, షేక్ జానీ, కాళంగి వీరబాబు, చెరుకూరి ప్రదీప్, గ్రామ సర్పంచ్‌లు హస్లీ, మేళ్లచెరువు రాంప్రసాద్, సిగ సుగుణ, షేక్ మీరా, భానోతు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మనిషి ఎమ్మెల్యే మదన్‌లాల్ : టీఆర్‌ఎస్


కారేపల్లి రూరల్, జనవరి 5: తెలంగాణ నవనిర్మాణానికి అన్ని వర్గాల ప్రజలతో ముందుకు సాగుతున్న టీఆర్‌ఎస్ పార్టీని వీడి స్వలాభం కోసం పార్టీ మారే వారికి ప్రజలే బుద్ధిచెబుతారని సింగరేణి మండల జడ్పీటీసీ ఉన్నం వీరేందర్, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు అన్నారు. టీఆర్‌ఎస్ మండల నాయకులతో కలసి శుక్రవారం బజ్యాతండాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పదవుల కోసం పాకులాడే కొందరు వారి స్వలాభం కోసం పార్టీలు మారుతూ ఎమ్మెల్యే మదన్‌లాల్‌పై నిందలువేయడం సరికాదన్నారు. వైరా నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తూ ప్రజల మనిషిగా గుర్తింపు పొందిన ఎమ్మెల్యేపై బురదజల్లడం తగదన్నారు. టీఆర్‌ఎస్‌ను వీడి బయటికి వెళ్తున్నామని ప్రకటించిన వారిలో ఒక్కరు కూడా ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరినవారు కాదని అన్నారు. టీఆర్‌ఎస్ నుంచి వేరే పార్టీలో చేరాలనుకునే వీరంతా ఇప్పటి వరకూ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారేనని ఎమ్మెల్యేకి ఏనాడూ సహకరించలేదని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే మదన్‌లాల్‌తో సంబంధాలు లేని వీరంతా ఎమ్మెల్యేపై నిందలువేసి పార్టీని వీడాలనుకోవడం సరికాదన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే మదన్‌లాల్ నాయకత్వంలో వైరా నియోజకవర్గంలో ఓ వైపు పార్టీ నిర్మాణం మరో వైపు అభివృద్ధిని కూడా పరుగులు పెట్టిస్తున్నారని పేర్కొన్నారు. కారేపల్లి మండలంలో మూడున్నరేళ్లలో 70 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడం, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడంలో కూడా ఎమ్మెల్యే బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఇస్లావత్ భన్సీలాల్, హన్మకొండ రమేష్, పాలిక సారయ్య, వాంకుడోత్ జగన్, అడపా పుల్లారావు, గుగులోత్ కరణ్‌సింగ్, గణపారపు లక్ష్మీనారాయణ, వల్లభినేని గురవయ్య, నరేన్, ఆదెర్ల రాములు, తాతా వెంకటేశ్వర్లు, బుడిగ ప్రభాకర్, పాటి రాంబాబు, వీరూనాయక్, పెద్బిబోయిన సురేష్, కడారి వెంకట్, బాలు, జుంకీలాల్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీఆర్‌ఎస్ నాయకులు

సంక్రాంతి శుభాకాంక్షలతో...

ఈ నెల 10న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

దేవి 70 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

సంధ్య 35 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ (2 DAYS)

SVC మహాలక్ష్మి 70 ఎంఎం - కొత్తపేట్ | శాంతి 70 ఎంఎం - నారాయణగూడ | SVC మహాలక్ష్మి 35 ఎంఎం - కొత్తపేట్

SVC సంగీత - ఆర్.సి.పురం | SVC ఈశ్వర్ - అత్తాపూర్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
PVR పివిఆర్ - బంజారాహిల్స్
PVR పివిఆర్ ఇన్ఆర్బిట్‌మాల్-మాదాపూర్
PVR పివిఆర్ - పంజాగుట్ట
PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి
Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
సినీప్లానెట్ - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
ASIAN రాధిక - కాప్రా
ASIAN M CUBE - అత్తాపూర్
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
CINEPRIDE లక్ష్మీకళ -మూసాపేట్
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
తాల్లూరి - ఐసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
Cinetown సినీటౌన్ - మియాపూర్
TIVOLI టివోళి - సికింద్రాబాద్

తారకరామ - కాచిగూడ
పద్మావతి - కాచిగూడ
రామకృష్ణ - అబిడ్స్
మంజు - సికింద్రాబాద్
భ్రమరాంబ - కూకట్‌పల్లి
మల్లిఖార్జున - కూకట్‌పల్లి
శివపార్వతి - కూకట్‌పల్లి
అర్జున్ - కూకట్‌పల్లి
రాజధాని కాంప్లెక్స్ 70 ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్
శ్రీరాములు 70 - మూసాపేట్
రాఘవేంద్ర 70 - మల్కాజ్‌గిరి
రాఘవేంద్ర 35 - మల్కాజ్‌గిరి
రాఘవేంద్ర డీలక్స్ - మల్కాజ్‌గిరి
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి
శారద - కాప్రా
SVR'S శివశక్తి - కాప్రా
భుజంగ - జీడిమెట్ల
రంగ - జీడిమెట్ల

శ్రీసాయిరాజ - ముషీరాబాద్
గోకుల్ - ఎర్రగడ్డ
నాగేంద్ర - కర్మన్‌ఘాట్
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్
ఇంద్ర - కర్మన్‌ఘాట్
జ్యోతి - ఆర్.సి.పురం
శ్రీలత - ఆర్.సి.పురం
శ్రీదేవి - ఆర్.సి.పురం
శ్రీకృష్ణ - ఉప్పల్
శ్రీనివాస - ఉప్పల్
రాజ్యలక్ష్మి - ఉప్పల్
లక్ష్మీకళామందిర్ - అల్వాల్
నర్తకి - అల్వాల్
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
సెన్సేషన్ ఇన్సోమ్నియా - ఖైరతాబాద్
శ్రీరమణ 35 - అంబర్‌పేట్
శ్రీరమణ 70 - అంబర్‌పేట్
సుష్మ - వనస్థలిపురం
సంపూర్ణ - వనస్థలిపురం
విష్ణు - వనస్థలిపురం

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
వైజయంతి - నాచారం
సాయిరంగ - మియాపూర్
అంబ - మెహదీపట్నం
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్
విజేత - బోరబండ
సత్యం - అమీర్‌పేట్
BR హైటెక్ - మాదాపూర్
సూపర్ - బాలాపూర్
ఆరాధన - తార్నాక
విమల్ - బాలానగర్
కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి
యాకుత్ మహల్ - యాకుత్‌పుర
విజయలక్ష్మి - మహేశ్వరం
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు
రుక్మిణి - పటాన్‌చెరు
వెంకట్రామ - కాచిగూడ
శ్రీరామ - బహదూర్‌పుర

గెలాక్సీ - టోలిచౌకి
యాదగిరి - సంతోష్‌నగర్
ప్రియా - మల్లేపల్లి
శ్రీదేవి - చిలకలగూడ
శ్రీప్రేమ - తుక్కుగూడ
కృష్ణ సినిమా - నాగారం
స్వప్న 70 - కాటేదాన్
స్వప్న 35 - కాటేదాన్
సంతోష్ - ఇబ్రహీంపట్నం
జగదాంబ - ఘట్‌కేసర్
జ్యోతి - ఐడిఏ బొల్లారం
కృష్ణ సినిమా - అలియాబాద్
సెలక్ట్ - మచ్చబొల్లారం
వెంకటసాయి - కీసర
లక్ష్మి - శంషాబాద్
గణేష్ - శంషాబాద్
వెంకటేశ్వర - మేడ్చల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
11.00, 2.15, 5.45, 9.15
Enjoy 4k Digital projection & Dolby atmos sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00, 2.00, 6.00, 9.00
ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45, 2.45, 6.45, 9.45

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.15, 1.00, 3.45, 6.30, 8.35, 11.00
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.25, 7.15, 10.30 PM
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 1.,15, 4.15, 7.20 PM
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.45, 11.50, 7.35, 10.40PM

PVR పివిఆర్ - పంజాగుట్ట 10.35, 4.25, 7.45, 10.50PM
PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 1.10, 4.50, 7.55, 11.00 PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 1.30, 7.45, 10.45 PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 10.30 PM

సినీప్లానెట్ - కొంపల్లి 1.25, 7.25, 10.10PM
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 4.00PM, 7.30 PM
MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 1.50, 7.30, 10.20 PM
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి 10.30, 4.40, 7.20, 10.30PM

Cinepolis సినీపోలిస్ - కూకట్‌పల్లి 10.15, 1.15, 7.10, 10.10 PM
Cinepolis సినీపోలిస్ - మల్కాజ్‌గిరి 10.15, 1.15, 7.15, 10.15PM
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 6.15PM
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.00, 1.00, 9.30 PM
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40, 1.40, 7.20, 10.30 PM
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.,15, 8.00, 10.45

ASIAN రాధిక - కాప్రా 10.30, 1.40, 7.20, 10.30 PM
ASIAN M CUBE - అత్తాపూర్ 10.40, 4.50, 7.20 PM
తాల్లూరి - ఇసిఐఎల్ క్రాస్‌రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 11.15PM, 6.15 PM
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ 1.25, 7.05, 10.15PM
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్ 1.20, 4.20, 7.15, 10.10
ఎస్2 సినిమాస్ - వరంగల్

ప్రతిమా - కరీంనగర్
దేవి - జనగాం
రామకృష్ణ - షాద్‌నగర్
నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
సన్‌సినిమా - కమలాపురం
(ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
మెహర్ రంగ - పస్ర

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఎసి - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర - వేములవాడ

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్

శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తల్
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర - మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్ - సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
లక్ష్మి - యాదగిరిగుట్ట
భద్రాద్రి - భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
మల్లీశ్వరి - తిరుమలగిరి
సత్యనారాయణ - చండుర్
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
తిరుమల - సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస - దుబ్బాక
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణఖేడ్

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర - సింధనూర్
శివె - కొప్పల్
అపర్ణ - మాన్వి

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15

లక్ష్మీ కళామందిర్ - అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
సెన్సేషన్ సస్పెన్స్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీ ప్రేమ - తుక్కుగూడ 11.00, 2.00, 6.00, 9.00
సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00
సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00

కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీదేవి - చిలకలగూడ 11.30, 2.30, 6.30, 9.30
ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 9.00PM
SV సినీపార్క్ - పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
సూపర్ - బాలాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00, 2.00, 6.00, 9.00
విమల్ - బాలానగర్ 11.00, 2.00, 6.00, 9.00
అంబ - మెహదీపట్నం 11.15, 2.15, 6.15, 9.15

సంక్రాంతి శుభాకాంక్షలతో... ఈ వారమే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

శివపార్వతి - కూకట్‌పల్లి
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
సినీప్లానెట్ - కొంపల్లి
Cinepolis సినీపోలిస్ - కూకట్‌పల్లి
Cinepolis సినీపోలిస్ - మల్కాజ్‌గిరి
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్
PVR పివిఆర్ - బంజారాహిల్స్
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR పివిఆర్ - పంజాగుట్ట

PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
ASIAN రాధిక - కాప్రా
TIVOLI టివోలి - సికింద్రాబాద్
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
ASIAN M CUBE - అత్తాపూర్
MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
తాల్లూరి - ఇసిఐఎల్ క్రాస్‌రోడ్స్

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్
Cinetown సినీటౌన్ - మియాపూర్
శ్రీకృష్ణ 70MM A/C - ఉప్పల్
మరియు మీ అభిమాన థియేటర్లలో

సాగర్ నీటి విడుదలలో నష్టమెంతా..?

- పరిశీలించిన నీటి నష్టాల అంచనా కమిటీ
- హాజరైన జిల్లా ఎన్ఎస్‌పీ అధికారులు



పాలేరు ఎడమ కాల్వపై నీటి నష్టాన్ని కొలతలు వేస్తున్న అధికారులు

కూసుమంచి, నమస్తే తెలంగాణ : కృష్ణమ్మ నీటి విడుదల విషయంలో నష్టమెంతా, లాభమెంతా..? విడుదల చేసిన నీళ్లు సక్రమంగా వస్తున్నాయా..? లేదా..? అనే విసయాలపై సాగర్ నీటి నష్టాల అంచనా కమిటీ శుక్రవారం పాలేరులో ఎన్ఎస్‌పీ కాలువలను పరిశీలించింది. కృష్ణ పరివారిక ప్రాంతంలో సాగునీటి విడుదల విషయంలో నీటి లెక్కింపుపై కృష్ణ నీటియజమాన్యం, భారీ నీటిపారుదల శాఖ హైదరాబాద్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ మేరకు గత కొద్ది రోజుల క్రితం నాగార్జున సాగర్ నుంచి ఎడమ, కుడి కాలువల ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు నీటిని విడుదల చేస్తుండగా, నీటి లెక్కింపు విషయంపై కృష్ణా యజమాన్యం సంస్థ నీటి కొలతల కోసంప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు సాగర్ ఎడమ కాలువ నీటి విడుదల లెక్కింపు ప్రక్రియను పరిశీలించే పనిలో నిమగ్నమైయ్యారు. ఈ మేరకు శుక్రవారం నీటి నష్టాల అంచనా కమిటీ కన్వీనర్ అనంధ్, కో-కన్వీనర్ ఏడీ రమేష్, ఈఈ వెంకటేశ్వర్లు, ఈఈలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఇంజనీర్లు శ్రీనివాస్, పరమాంశ రెడ్డిలు మండలంలోని నాయకన్‌గూడెంలో సాగర్ ఎడమ కాలువ వద్ద నాగార్జున సాగర్ నుంచి వస్తున్న నీటి లభ్యత వివరాలు సేకరంచారు. అనంతరం పాలేరు జలాశయం సమీపంలోని అవుట్‌పాల్ కాలువ వద్ద నీటి విడుదలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌పీ అధికారులు ఈఈ వెంకటేశ్వర్లు, డీఈఈ అక్బర్ పాషా, ఏఈఈలు నరేంద్ర, పవన్, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలల్లో విద్యార్థుల 'సామర్థ్య'మెంత..?

జిల్లాలో పాఠశాలల్లో రాష్ట్ర మానిటరింగ్ బృందం పర్యటన

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి5 : పాఠశాల విద్య పరిధిలోని విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షిస్తున్నారు. జిల్లాలో రెండు రోజుల పాటు రాష్ట్రస్థాయి మానిటరింగ్ బృందాలు పలు పాఠశాలలను సందర్శించి విద్యార్థుల స్థాయి, అమలవుతున్న విద్యా విధానం, ఇతర మార్గదర్శకాలపై అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం పాఠశాలలను బలోపేతం చేసేందుకు నిధులు కేటాయించడంతో పాటు నాణ్యమైన విద్యకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నది. క్షేత్రస్థాయిలో విద్యార్థుల పరిస్థితిని తెలుసుకుని అవసరమైన ప్రణాళికలు అమలు చేసేలా విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాలతో జిల్లాలో శుక్రవారం, శనివారం పాఠశాలలను తనిఖీ చేస్తున్నారు. పర్యవేక్షణను పెంచి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ధ్యేయంగా సామర్థ్యాలను పరీక్షిస్తున్నారు.

ఏడు మండలాల్లో పరిశీలన..

జిల్లాలోని ఏడు మండలాల్లో శుక్రవారం రాష్ట్ర మానిటరింగ్ బృందాలు తనిఖీలు చేశాయి. వేంసూర్, సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, ఎర్రుపాలెం, మధిర, తల్లాడ మండలాల్లో పాఠశాలల్లో అధికారులు తనిఖీలు చేశారు. తొలిరోజు పర్యవేక్షణాధికారులు తనిఖీ చేసిన పాఠశాలలు అత్యధికం మండలంలోని మారుమూల ప్రాంతాల్లో ఉన్నాయి. చిట్ట చివరి పాఠశాలల పనితీరు ఆధారంగా మిగిలిన వాటిని అంచనా వేయనున్నారు. రెండు రోజుల పర్యవేక్షణలో రెండో రోజు శనివారం ఖమ్మం నగరంలోని కొన్ని పాఠశాలలను తనిఖీ చేసే అవకాశాలున్నాయి. వీరికి ఆయా మండలాల్లో అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సహకారం అందించారు.

అభ్యసన సామర్థ్యాలు పరిశీలన..

రాష్ట్ర మానిటరింగ్ బృందం పరిశీలనలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పరిశీలించారు. సంగ్రహణాత్మక మూల్యాంకనంలో అమలవుతున్న తీరు, త్రీఆర్స్‌లో విద్యార్థుల ప్రతిభ అంశాలను పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు, కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల, మోడల్ స్కూల్ తదితర పాఠశాలలను తనిఖీ చేశారు. ఎర్రుపాలెం మండలంలోని రామన్నపాలెం పాఠశాలను, పెనుబల్లిలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని, తల్లాడలో కుర్నవల్లి పాఠశాలలను తనిఖీ చేశారు. కల్లూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు తనిఖీలు నిర్వహించారు.


విద్యార్థుల ప్రతిభ పరీక్షిస్తున్న మానిటరీ బృంద సభ్యులు

టీమ్‌లో సీనియర్ ప్రధానోపాధ్యాయులు..

రాష్ట్రస్థాయి మానిటరింగ్ బృందాలలో సీనియర్ ప్రధానోపాధ్యాయులు వివిధ జిల్లాలకు చెందిన వారు జిల్లాకు పర్యవేక్షణకు వచ్చారు. ఒక్కో బృందానికి ఒక్కో సభ్యుడు చొప్పున మొత్తం ఏడు బృందాలుగా ఏడు మండలాల్లో తనిఖీలు చేశారు.

వీరికి తోడ్పాటుగా జిల్లాలోని సీనియర్ ప్రధానోపాధ్యాయులను ఎంపిక చేశారు. జిల్లాలోని మరో ఎడుగురు ప్రధానోపాధ్యాయులు తనిఖీల బృందంలో పాల్గొన్నారు. వీరికి సంబంధించిన ఏర్పాట్లు చూసేలా సంబంధిత సిబ్బందిని డీఈఓ వాసంతి ఆదేశించారు. రెండు ప్రాథమిక పాఠశాలలు, రెండు ఉన్నత పాఠశాలలు, ఒక కేజీబీవీ, ఒక మోడల్ స్కూల్ తనిఖీ చేయాలని ఉన్నతాధికారులు సూచించారు. ఈ స్టేట్ బృందంలో శర్మ, వెంకటరెడ్డి, నారాయణ, శ్రీనివాస్, రాంబాబు, శేషు, వెంకటప్పయ్య ఉన్నారు. జిల్లా బృందంలో యాలమూడి రవీందర్, కనపర్తి వెంకటేశ్వర్లు, వెంకటరామిరెడ్డి, అప్పారావు, ఆర్ వీరాస్వామి, దామాల పుల్లయ్య, ఎన్ రాజేశ్వరరావు తదితరులున్నారు.

నేడు సమీక్ష..

విద్యార్థుల ప్రగతిని తెలుసుకోవడంతో పాటు ప్రత్యామ్నాయ ప్రణాళికలు అమలు చేసేందుకు రెండు రోజుల రాష్ట్ర మానిటరింగ్ బృందాలు తనిఖీలు చేసిన నివేదికను చర్చించనున్నారు. ఈ సమీక్షలో జిల్లా విద్యాధికారిణి డీ వాసంతి పాల్గొని వారు ఇచ్చే నివేదిక ఆధారంగా ఏఏ పాఠశాలల్లో ఏఏ పరిస్థితి ఉందో గ్రహించడంతో పాటు ఆయా పాఠశాలల పరిధిలోని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబర్చి మెరుగైన ఫలితాల సాధనకు అవసరమైన ఆదేశాలను, సూచనలను చేయనున్నారు.

8 నుంచి రెండు రాష్ట్రాల స్థాయి టెన్నిస్, క్రికెట్ పోటీలు

మధిర, నమస్తేతెలంగాణ: నూతన సంవత్సర, సంక్రాంతి సందర్భంగా తెలంగాణ, ఆంధ్రా రాష్ట్రాల స్థాయి టెన్నిస్, క్రికెట్ పోటీలను దెందుకూరు యూత్ ఆధ్వర్యంలో మండలంలోని దెందుకూరు గ్రామంలోగల దమ్మాలపాటి దేశపతిరావు ప్రాంగణంలో ఈనెల 8నుంచి 17వరకు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు, టీఆర్‌ఎస్ యూత్ ప్రచార కార్యదర్శి దొర్నాల దినకర్‌బాబు, మధిర మండల జాగృతి నాయకులు పగిడిపల్లి వినోద్, పగిడిపల్లి శరత్ తెలిపారు. శుక్రవారం టెన్నిస్ క్రికెట్ పోటీలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోటీల్లో పాల్గొనే వారు ఈనెల 7 లోగా ఎంట్రీఫీజు రూ.400 చెల్లించి తమ టీంల వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. పోటీల ను వైరా ఏసీపీ దాసరి ప్రసన్నకుమార్ ప్రారంభిస్తారన్నారు. గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి రూ.12,016, ద్వితీయ రూ.10,116, తృతీయ రూ.5,116, మ్యాన్‌ఆఫ్ ది సిరీస్ రూ.1016 దాతల సహకారంతో అందజేయనున్నట్లు తెలిపారు. వివరాలకు 7093993695, 9542949575 నెంబర్లలో సంప్రదించాలని కోరా రు. కార్యక్రమంలో ఎస్టీసెల్ నాయకులు గుగులోతు కృష్ణనాయక్, తెలంగాణ జాగృతి మధిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొబ్బిళ్లపాటి బాబు రావు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

'టాస్క్'లో కిట్స్ విద్యార్థుల ప్రభంజనం

ఖమ్మం రూరల్, జనవరి5 : మండలంలోని పొన్నెకల్లు పరిధిలో గల కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు టాస్క్ (బీఈసీ) బిజినెస్ ఇంగ్లిష్ సర్టిఫికేషన్ కోర్సులో అంతర్జాతీయ స్థాయి టాస్క్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు కళాశాల డీన్ క్లెమంగల్ తెలిపారు. శుక్రవారం కళాశాలలో జరిగిన అభినందన సభలో ఆమె మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఆంగ్లభాష నైపుణ్యాలు, ఉద్యోగ సాధనలో ప్రధాన భూమికను పోషిస్తున్నాయని, ఈ నైపుణ్యలేమి అనేది యువతకు గోడ్డలి పెట్టుగా మారిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణ ప్రభుత్వం టాస్క్ ప్రవేశపెట్టి విద్యార్థులకు స్కిల్స్‌లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు తదితరులు ఉన్నారు.

ఉద్యోగుల సంఘం వార్షికోత్సవాన్ని జయప్రదం చేయండి

మయూరిసెంటర్ : పద్మశాలీ ఉద్యోగుల సంఘం 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 7వ తేదీన ఖమ్మంలో ఐఎంఏ హాల్‌లో వార్షికోత్సవ సభను నిర్వహిస్తున్నట్లు ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రచ్చ శ్రీనివాస్, పిల్లలమర్రి కొండల్‌రావులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పద్మశాలీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్నామని, ఈ 5వ వార్షికోత్సవంలో భాగంగా సంఘానికి చెందిన క్యాలెండర్‌ను ఆవిష్కరించనున్నట్లు, అంతేకాకుండా పేద పద్మశాలీ విద్యార్థులకు పారితోషికాలను అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 9.30 గంటలకు ప్రారంభమయ్యే ఈ వార్షికోత్సవ సభకు ముఖ్యఅతిథులుగా డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్, బొమ్మా రాజేశ్వరరావు, కార్పొరేటర్ కమర్తపు మురళి, జెల్లా లక్ష్మీనారాయణ, రిటైర్డ్ ఎంపీడీఓ ఉదారి పద్మ, వనం లక్ష్మణరావులు హాజరుకానున్నట్లు తెలిపారు.

న్యాయవాద సొసైటీకి 12మంది డైరెక్టర్ల ఎన్నిక

నేడు సొసైటీ చైర్మన్ ఎన్నిక

ఖమ్మం లీగల్, జనవరి5 : న్యాయవాద సొసైటీ ఎన్నికల్లో ఊహించిందే జరిగింది. నిజాయితీ, నిస్వార్థపరులకు ఓటర్లు భారీ మెజార్టీ కట్టబెట్టారు. ఏదో ఆశించి, ఇంకేదో ఊహించి ఎన్నికల బరిలో దిగినవారికి ఊహించని షాక్ ఇచ్చారు. మొత్తం 23మంది అభ్యర్థులు బరిలో నిలవగా 12మంది అభ్యర్థులను మెజారిటీ ఓట్లు వేసి ఎన్నుకున్నారు. వీరిలో సీనియర్ న్యాయవాది గోగుల బ్రహ్మయ్య 212 ఓట్లు పొంది అత్యధిక మెజార్టీ సాధించారు. మిగతావారిలో బారు రామయ్య 192, కొండపల్లి జగన్మోహన్‌రావు 187, యడ్లపల్లి రమేష్ 175, కొత్తా వెంకటేశ్వరరావు 172, పాముల దానయ్య 161, అమీర్‌ఖాన్ 159, రాజశేఖర్‌రెడ్డి 154, సరిత 152, కోటేశ్వరరావు 147, వీఎస్ చంద్రశేఖర్ 137, పసుపులేటి శ్రీనివాస్ 134 ఓట్లు సాధించి విజయం సాధించారు. గెలిచిన ఈ 12మంది అభ్యర్థులు శనివారం ఒకరిని చైర్మన్‌గా ఎన్నుకుంటారు.

అంతకుముందు శుక్రవారం ఉదయం 10గంటలకు ప్రారంభమైన ఓటింగ్ మధ్యాహ్నం రెండున్నర గంటల వరకు కొనసాగింది. మొత్తం 314ఓట్లకు గాను 305ఓట్లు పోలయ్యాయి. దాదాపు 97శాతం ఓట్లు పోల్ కావడంతో పోటీ రసవత్తరంగా మారింది. సాయంత్రం 4గంటలకు లెక్కింపు ప్రారంభించారు. మొత్తం 13రౌండ్లుగా కొనసాగిన ఓట్ల లెక్కింపులో రౌండురౌండుకూ ఉత్కంఠత కొనసాగింది. మొదటి నుంచి మెజార్టీ కనబరిచినవారే చివరివరకు అదేఊపులో ఉండి జయకేతనం ఎగురవేశారు. మొత్తానికి తొలిసారిగా పురుడుపోసుకున్న న్యాయవాద సంక్షేమ సంఘానికి ఎట్టకేలకు కొత్త బాడీ ఎన్నిక కావడంతో న్యాయవాదులు సంబరాలు చేసుకున్నారు. గెలిచిన అభ్యర్థులు స్వీట్లు పంచి ఆనందం వ్యక్తం చేయగా, విజయం సాధించిన డైరెక్టర్లకు న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు. మరోవైపు చైర్మన్ పీఠంపై కన్నేసిన కొంతమంది డైరెక్టర్లు క్యాంపు రాజకీయాలు ప్రారంభించారు. గెలిచినవారికి ప్రలోభాలు ఎరచూపుతూ తమవైపు తిప్పుకుంటున్నారు. దీంతో చైర్మన్ ఎన్నిక కూడా రసవత్తరంగా మారింది.

టైమ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అలవర్చుకోవాలి..: సీపీ


మాట్లాడుతున్న సీపీ తఫ్సీర్ ఇక్బాల్


సమావేశానికి హాజరైన వివిధ స్థాయిల పోలీస్ అధికారులు

ఖమ్మం క్రైం, జనవరి5 : మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి పోలీస్ అధికారి టైమ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అలవర్చుకోవాలని పోలీస్ కమిషనర్ తఫ్సీర్‌ఇక్బాల్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం స్పెషల్ బ్రాంచ్ కాన్ఫరెన్స్‌హాల్‌లో పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ప్రజావసరాలను గుర్తించి వాటిని తీర్చడానికి ప్రజలతో కలిసి సమష్టి కృషి చేసేందుకు స్థానిక ప్రజలతో విధిగా సమావేశం కావాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న నాన్‌బెయిలబుల్ వారెంట్లపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలని తెలిపారు. శాఖాపరమైన సమాచారాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తే చర్యలు తప్పవని అన్నారు. పోలీస్ స్టేషన్లు, సర్కిల్, డివిజన్ కార్యాలయ నిర్వహణకు అవసరమైన వ్యయాన్ని బడ్జెట్ ప్రతిపాదన పంపించాలని సూచించారు. త్వరలో 222 నూతన ట్యాబ్స్ పోలీస్ సిబ్బందికి అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ కే సురేష్‌కుమార్, ఏసీపీలు గణేష్, ప్రసన్‌కుమార్, నరేష్‌రెడ్డి, సదానిరంజన్, రెహమాన్, వెంకటేశ్వర్లు, విజయబాబు, సీఐలు విజయకుమార్, ఆంజనేయులు, రమేష్, రాజిరెడ్డి, వెంకన్నబాబు, నాగేంద్రచారి, తిరుపతిరెడ్డి, అంజలి, శ్రీధర్, రమేష్, వెంకటనర్సయ్య, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

మోటార్లకు ఆటోస్టార్టర్లు తొలగించాలి





కూసుమంచి: ఆటో స్టార్టర్లను తొలగిస్తున్న అధికారులు, రైతు నాయకులు, ఖమ్మం రూరల్: తెల్దారుపల్లిలో ... నేలకొండపల్లి: మాట్లాడుతున్న ఏఈవో దుర్గాభవాని

కూసుమంచి, నమస్తే తెలంగాణ/ఖమ్మం రూరల్/నేలకొండపల్లి, జనవరి 5: వ్యవసాయ మోటర్లకు ఏర్పాటు చేసిన ఆటోస్టార్టర్లను తొలగించాలని కూసుమంచి వ్యవసాయ విస్తరణ అధికారి ఎండీ.జానిబాబా, కోరారు. శుక్రవారం మండలంలోని పోచారం గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రైతులకు అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. 1 నుంచి ప్రభుత్వం 24గంటల విద్యుత్‌ను ఇస్తున్న క్రమంలో వ్యవసాయ మోటర్లకు స్టార్టర్లు అవసరం లేదని, తద్వారా మోటర్లు, ట్రాన్స్‌పార్మర్లు కాలిపోయే అవకాశం ఉందన్నారు. అందుకే రైతులు తక్షణమే ఆటోమెటిక్ స్టాటర్లను తొలగించాలని కోరారు. వ్యవసాయ భూమలు వద్దకు వెళ్లి వ్యవసాయ మోటర్ల వద్ద ఉన్న ఆటోమెటిక్ స్టాటర్లను తొలగించారు. కార్యక్రమంలో సర్పంచ్ పి.అప్పారావు, రైతులు పాల్గొన్నారు.

విద్యుత్‌ను ఆదా చేయండి

ఖమ్మం రూరల్: రైతులు స్వచ్ఛందంగా ఆటో స్టార్లర్లు తొలగించి విద్యుత్‌ను ఆదాయం చేయాలని ఆంధ్రబ్యాంక్ చైర్మన్, రైతు సమితి గ్రామ కన్వీనర్ తమ్మినేని కృష్ణయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని తెల్దారుపల్లిలో రైతులకు జరిగిన అవగహన సదస్సులో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్నమాటకు కట్టుబడి రైతులకు ఉచితంగా 24గంటల కరెంటు సరఫరా ఇస్తున్నారని దానిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అందుకు ఇప్పటికే ఉన్న ఆటో స్టార్లర్లను తొలగించడం వల్ల విద్యుత్ ఆదాతో పాటు, నీరు కూడ వృధా కాకుండా ఉంటుందన్నారు. నీటిని కూడా చాల జాగ్రత్తగా వాడుకుని తక్కువ నీటితో ఎక్కువ పంటలు పండించాలన్నారు. 24గంటల విద్యుత్‌ను అందిస్తున్న సీఎం కేసీఆర్‌కు గ్రామ రైతుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బావుల వద్ద రైతులు స్వచ్ఛందంగా ఆటో స్టార్టర్లను తొలగించుకున్నారు. కార్యక్రమంలో ఏఈవో విజయ్, ఉపసర్పంచి జాలారు సంగయ్య, రైతులు ఉన్నారు.

ఆటో స్టార్టర్లపై రైతులకు అవగాహన

నేలకొండపల్లి: రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను అందిస్తుండంతో రైతులు తమ వ్యవసాయ పంపుసెట్లకు ఏర్పాటు చేసుకున్న అటోమెటిక్ స్టార్టర్ల తొలగించుకునేలా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. మండంలోని బోదులబండ గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారిణి దుర్గాభవాని రైతులకు అవగాహన కల్పించారు. రైతులు తక్కువ సాగునీటిని పంటలకు వినియోగించుకోవాలని ఆమె తెలిపారు. మండలంలోని రాజేశ్వరపురం, ఆరెగూడెం, ఆచార్లగూడెం గ్రామాల్లో వ్యవసాయ విస్తరణాధికారి వెంకటేష్ రైతులకు ఆటోమెటిక్ స్టార్టర్లపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బోదులబండ ఆర్‌ఎస్ఎస్ కోఆర్డినేటర్ కొడాలి రాజగోపాల్, గ్రామ రైతు సమన్వయ సభ్యులు మీసా నాగేశ్వరరావు, కాకాని సీతారాం, షేక్ హుస్సేన్, రామకోటేశ్వరరావు, పోలంపల్లి ఉపేందర్, దండా రంగయ్య, బొనగిరి కిరణ్, గోరెంట్ల కృష్ణయ్య, వెంకయ్య పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలను కలిసిన టీఆర్ఎస్ నాయకులు



తిరుమలాయపాలెం, జనవరి 5: రోడ్డు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావును మండలానికి చెందిన టీఆర్ఎస్ నాయకుడు ఎం.శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం హైద్రాబాద్‌లో కలిసి పుష్పగుచ్చాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాలేరు నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్న కృషిని, మండలంలో సాగు నీటి వనరుల కల్పన పట్ల మంత్రి తుమ్మలను అభినందించారు. మంత్రిని కలిసిన వారిలో సయ్యద్ ఇమామ్, ఎం నర్సయ్య, సీహెచ్ వీరారెడ్డి, కృష్ణమూర్తి, కోడి అశోక్, కట్ల వెంకన్న, రమేష్, సూర్యనారాయణ, జమ్యా తదితరులు పాల్గొన్నారు.

పేరణి నృత్యంపై విద్యార్థినులకు శిక్షణ



తిరుమలాయపాలెం: మండలంలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో శుక్రవారం పేరణి నృత్యంపై 50 మంది విద్యార్థినులకు ప్రత్యేక శిక్షణ నిచ్చారు. పేరణి నాట్యకారుడు భూక్యా వీరునాయక్ ఆధ్వర్యంలో ఈశిక్షణ ఇస్తున్నారు. ప్రత్యేక నృత్యమైన పేరణి నృత్య శిక్షణ కార్యక్రమం నిర్వహణ పట్ల గ్రామస్తులు, అధ్యాపకులు సంతోషం వ్యక్తం చేశారు. గత ఆరు నెలలుగా పేరణి నృత్యపై విద్యార్థులకు మెలుకువులు నేర్పుతున్నట్లు నిర్వహకులు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

నేటి నుంచి ఎన్‌ఎస్ఎస్ శిబిరం

ముదిగొండ, జనవరి 5: మండలంలోని కమలాపురం గ్రామంలో శనివారం నుంచి 10రోజులపాటు డీఆర్ఎస్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రామ్ ఆఫీసర్ విజయ్ తెలిపారు. ఈసందర్భంగా కళాశాల విద్యార్థులచే గ్రామంలో శ్రమదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు.

మల్లెమడుగు హైస్కూల్‌కు రోటరీ క్లబ్ ఆఫ్ స్థంభాద్రి చేయూత

ఖమ్మం రూరల్, జనవరి 5: మండలంలోని మల్లెమడుగులో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రోటరీ క్లబ్ ఆఫ్ స్థంభాద్రి వారు విద్యార్థులకు 70 బల్లాలు, ఆర్‌వో వాటర్ ప్లాంట్, డిజిటల్ క్లాస్ రూమ్, సైన్స్ ల్యాబ్, లైబ్రరీ, హ్యాండ్ వాష్ బేషిన్స్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ మాజీ గవర్నర్ డాక్టర్ శరత్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో రోటరీ నిత్యం తోడ్పాటును అందిస్తుందన్నారు. ఆధునిక విద్యకు ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. జిల్లా వ్యాప్తంగా రోటరీ ఆధ్వర్యంలో కోట్ల రుపాయల వ్యయంతో విద్యార్థులకు సకల వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. పదిలో మంచి ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో రోటరీ ప్రధాన కార్యదర్శి బోజేడ్ల ప్రభాకర్‌రావు, కార్పొరేటర్లు కమర్తపు మురళీ, భాస్కర్, సక్కుబాయి, రోటరీ ప్రముఖులు బోజడ్ల సత్యం, రవికుమార్, యుగంధర్, రామరావు, శ్రీనివాస్, బోజేడ్ల సూర్యం, రాంమోహన్, సురేష్, ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.



విద్యార్థులకు వాష్‌బేషిన్ విధానాన్ని చూపిస్తున్న రోటరీ క్లబ్ ప్రముఖులు

పాఠశాలలను సందర్శించిన రాష్ట్ర అకాడమిక్ ప్యానల్ బృందం



విద్యార్థులతో మాట్లాడుతున్న బృందం సభ్యులు

తిరుమలాయపాలెం: తిరుమలాయపాలెం గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలను శుక్రవారం రాష్ట్ర అకాడమిక్ ఫ్యానల్ బృందం సందర్శించింది. బృందం లీడర్ వై.రామారావు ఆధ్వర్యంలో పాఠశాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాల నిర్వహణ, విద్యాబోధన తీరుతెన్నులను పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ రికార్డులను తనిఖీ చేశారు. పాఠశాల పనితీరు పట్ల బృందం సభ్యులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు హెచ్‌ఎం మధుసూదన్‌రెడ్డి తెలిపారు

గంధసిరి పాఠశాలలో సరస్వతీ విగ్రహావిష్కరణ



ముదిగొండ: వాసవీ వనితాక్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని గంధసిరి ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం సరస్వతీమాత విగ్రహాన్ని ఆవిష్కరించారు. క్లబ్ గవర్నర్ లింగయ్య మాట్లాడుతూ తమ క్లబ్ సేవలు ప్రతి గ్రామంలో అందించి సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈసందర్భంగా విద్యార్థులకు పరీక్ష ప్యాడులు అందించారు. కార్యక్రమంలో పాల్వాయి సంద్యారాణి, నర్సింహారావు, కే జగన్నాదం, గోళ్ల నర్సింహారావు, సర్పంచ్ వాచేపల్లి లక్ష్మారెడ్డి, ప్రధానోపాధ్యాయులు బీ వెంకన్న పాల్గొన్నారు.

ఆరెంపులలో జైళ్ల శాఖ సిటిజన్ ఫోరం ఎన్నిక

ఖమ్మం రూరల్, జనవరి 5: మండలంలోని ఆరెంపుల గ్రామంలో శుక్రవారం జైళ్లశాఖ డీజీపీ ఆదేశాలతో సిటిజన్ ఫోరం కమిటీని ఎన్నుకున్నారు. సిటిజన్ ఫోరం కన్వీనర్‌గా బీ.జితేందర్, సభ్యులు కృష్ణ, సీహెచ్ నారాయణ, సీహెచ్ వీరబాబు, నాగరాజు, సోందుమియా, శంకర్, లక్ష్మినారాయణ, రామకృష్ణలను ఎన్నుకున్నారు. గ్రామాల్లో స్వచ్ఛభారత్, హరితహారం, సంపూర్ణ ఆక్షరాస్యత, సాంఘిక దురాచారాలు రుపుమాపడం వంటి లక్ష్యంతో ఈ కమిటిని ఎన్నుకున్నట్లు జైళ్లశాఖ జైలర్ శ్రీదర్ తెలిపారు. కార్యక్రమంలో జైళ్ల శాఖ, కానిస్టేబుల్ నిజాం అలీ, శ్రీనివాస్ ఉన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

నేలకొండపల్లి: కామారెడ్డి జిల్లాలో మార్ధాండ వీఆర్ఏ సాయిలును చావుకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకన్న కోరారు. అక్రమంగా ఇసుకను తీసుకెళ్తున్నందుకు అడ్డుకున్న వీఆర్ఏను దారుణంగా చంపరన్నారు. ఇటువంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ప్రభుత్వం చూడాలని, నిందుతులను వెంటనే అరెస్టు చేసి కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. ఈసందర్భంగా వారు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపి, తహసీల్దార్ దొడ్డారపు సైదులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వీఆర్ఏలు కోటయ్యా, దస్తగిరి, ఆరేయ్యా, తాజ్ బాబా, రాము, నారాయణ, భద్రయ్యా, ఆదినారాయణ ఉన్నారు.

పంట కాలువల్లో సిల్ట్ తొలగింపు



పనులు ప్రారంభిస్తున్న ఎంపీటీసీ నరసింహారావు

నేలకొండపల్లి, జనవరి 5: మండలంలోని బోదులబండ గ్రామం సమీపంలో ఉన్న పాలేరు పాత కాలువకు చెందిన 29వ తూము పంటకాలువ పూర్తిగా సిల్ట్‌తో నిండిపోవడంతో దాన్ని తొలగించే పనులను ఎంపీటీసీ అనగాని నరసింహరావు ప్రారంభించారు. గ్రామ రైతుల అభ్యర్థన మేరకు సిల్ట్ తొలగించేందుకు ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరావు జేసీబీని పనుల కోసం కేటాయించారు. దాంతో రైతులు దగ్గరుండి పంట కాలువలో పూడిక తీసే పనులను చేపట్టారు. కార్యక్రమంలో గ్రామ రైతులు కాకాని రాంబాబు, ఆళ్ల వెంకటనర్సయ్యా, ఏటుకూరి వీరయ్యా, తెలగమళ్ల నాగభూషణం పాల్గొన్నారు.

నకిలీ తీర్మానంతో రోడ్డు విస్తరణ పనులు కుదింపు

సమాచార హక్కు చట్టంతో వెలుగుతీసిన గ్రామస్తులు



మాట్లాడుతున్న వీరాంజనేయులు

నేలకొండపల్లి, జనవరి 4: మండలంలోని చెరువుమాధారం గ్రామంలో జరుగుతున్న అర్అండ్‌బీ రోడ్డు విస్తరణ పనుల్లో గ్రామ పంచాయతీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయకుండానే నకిలీ తీర్మానం ద్వారా విస్తరణ పనులను కుదించేందకు నిర్ణయం తీసుకుంటు అర్అండ్‌బీ అధికారులకు పంపించారు. దీంతో గ్రామానికి చెందిన చీర్ల వీరాంజనేయులు, మరికొంత మంది గ్రామస్తులు సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు సేకరించడంతో నకిలీ తీర్మానం వెలుగు చూసింది. ఈసందర్భంగా నేలకొండపల్లిలో శుక్రవారం చెరువుమాధారం గ్రామానికి చెందిన చీర్ల వీరంజనేయులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేలకొండపల్లి సమీపంలోని చెరువుమాధారం క్రాస్ రోడ్డు నుంచి కృష్ణా జిల్లా గండ్రాయి వరకు ఉన్న ఆర్అండ్‌బీ రహదారిని విస్తరించే పనులను చేపడుతున్నారు. అందులో భాగంగా చెరువు మాధారం గ్రామంలో రహదారి పక్కనే ఉన్న ఇళ్లను తొలగించే విషయంలో ఆర్అండ్‌బీ అధికారులు గతంలో రోడ్డు మ ధ్య భాగం నుంచి రెండు వైపుల 48 అడుగుల వరకు తొలగించేందుకు నిర్ణయం తీసుకొని గృహాలకు మార్కింగ్ చేశారు. అధికారులు నిర్ణయించిన హద్దుల ప్రకారం గృహాలను తొలగించాల్సి ఉండగా గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులు కలిసి 36 అడుగుల వరకే తొలగించాలంటు నకిలీ తీర్మానం చేసి అధికారులకు సమర్పించారు. దీంతో గ్రామస్తులు అధికారులను కలిసి ప్రశ్నించగా పంచాయతీ తీర్మానం ప్రకారమే పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ విషయంలో గ్రామస్తులు స.హ చట్టం ద్వారా గ్రామ పంచాయతీ కార్యదర్శి నుంచి వివరాలు తీసుకోగా గత ఏడాది అక్టోబర్ 26న గ్రామ పంచాయతీలో పాలకవర్గం సమావేశం పెట్టలేదని, ఎటువంటి తీర్మానాలు చేయలేదని, తీర్మానం చేసిన మినిట్స్ బుక్‌లో నమోదు చేయాల్సి ఉం టుందని గ్రామ పంచాయతీ కార్యదర్శి వెం కటేశ్వర్లు వివరణ ఇచ్చారు. దీంతో సర్పంచ్ గోగిరెడ్డి అచ్చమ్మ పేరుతో నకిలీ తీర్మానం అధికారులకు ఇచ్చినట్లు బయటపడింది. ఈ విషయమై సర్పంచ్‌ను వివరణ కోరగా తాను పాలకవర్గ స భ్యుల అనుమతితో తీర్మానం చేసి ఇచ్చినట్లు తెలిపింది. ఆర్అండ్‌బీ జేఈ కృష్ణమోహన్‌ను వివరణ కోరగా మొదట రెండు వైపుల 48 అడుగుల పెట్టామని, పంచాయతీ నుంచి తీర్మానం ఇచ్చిన తరువాతనే రెండు వైపుల 36 అడుగులకు కుదించడం జరిగిందన్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ ఈ విషయాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు.

ఆదివాసీలు ప్రభుత్వ ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకోవాలి


వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

దమ్మపేట, జనవరి 5: ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకోవాలని ఆదివాసీ యువతకు అశ్వారావుపేట ఎమ్మెల్యే, ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మండలంలోని రాచూరిపల్లిలో మూడు రోజుల పాటు జరిగే ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఆదివాసీ వాలీబాల్ టోర్నీని ఆయన శుక్రవారం ప్రారంభించారు. అనంతరం తాటి మాట్లాడుతూ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులందరూ ప్రతి విషయంలో క్రీడాస్ఫూర్తితో మెలగాలన్నారు. ఓడిపోయామనే భావనను రానీయకుండా గెలవాలనే పట్టుదలతో ఉంటూ విజయాన్ని సాధించేందుకు కృషిచేయాలన్నారు. ట్రైకార్ ద్వారా రూ.225 కోట్లతో రాష్ట్రంలో 20వేల మంది గిరిజన లబ్ధిదారులకు ఉపాధి కల్పించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. క్రీడలనేవి మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దేహదారుఢ్యాన్ని, స్నేహ భావాన్ని పెంపొందిస్తాయన్నారు. ఆదివాసీ గిరిజన యువత క్రీడల్లో రాణించి రాష్ట్రానికే కాకుండా దేశానికి కూడా మంచి పేరుతేవాలని తాటి ఆకాంక్షించారు. అనంతరం ఆయన వాలీబాల్ సర్వీస్‌ను ప్రారంభించి వాలీబాల్ ఆడారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ పైడి వెంకటేశ్వరరావు, రైతు జిల్లా కమిటీ సభ్యుడు దారా యుగంధర్, నాయుడు చెన్నారావు, టీఆర్ఎస్ నియోజకవర్గ కన్వీనర్ జారె ఆదినారాయణ, ఆత్మ కమిటీ చైర్మన్ కేదాసి వెంకటసత్యనారాయణ(కేవీ), తుడుందెబ్బ రాష్ట్ర నాయకుడు సోయం వీరభద్రం, నాయకులు తాటి సూరిబాబు, బండారు సూర్యనారాయణ, ఏటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కుర్సం రామారావు, అధికార ప్రతినిధి సోయం శ్రీనివాసరావు, ఆదివాసీ, నాయకపోడు, దళిత సంఘాల నాయకులు తాటి పోతురాజు, కట్టం ఎర్రప్ప, వాసం శ్రీనివాసరావు, పాలడుగు అబ్బులు, తిరువీధుల జేమ్సులు పాల్గొన్నారు.

త్వరితగతిన ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తి చేయాలి



నేలకొండపల్లి: అధికారులతో మాట్లాడుతున్న జేసీ వినయ్‌కృష్ణారెడ్డి, ముదిగొండ: మాట్లాడుతున్న జేసీ

నేలకొండపల్లి/ముదిగొండ, జనవరి 5: రైతులకు సంబంధించిన భూముల సర్వే నెంబర్లు, వివరాలను త్వరితగతిన ఆన్‌లైన్ చేయాలని జాయింట్ కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నేలకొండపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. తహసీల్దార్, నయాబ్ తహసీల్దార్, గిర్దావర్‌లు, వీఆర్వోలతో సమావేశం నిర్వహించి మండలంలో ఇప్పటి వరకు చేపట్టిన సర్వే నెంబర్ల గురించి ఆరా తీశారు. అనంతరం జేసీ విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో 90 శాతం ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తయినట్లు తెలిపారు. ఇనాం భూములు, వివాదస్పద భూములకు సంబంధించి త్వరలో నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నేలకొండపల్లిలో చేపట్టనున్న జాతీయ రహదారికి సంబంధించిన బైపాస్ రోడ్డు కోసం సేకరించిన భూములకు సంబంధించిన పనులను సోమవారం నుంచి ప్రారంభించేందుకు సిద్ధంగా ఉండాలని తహసీల్దార్ సైదులను ఆదేశించారు. కార్యక్రమంలో నయా బ్‌తహసీల్దార్ రవీందర్, గిర్దావర్‌లు వసంత, రమేష్, వీఆర్వోలు పాల్గొన్నారు.

సమగ్ర భూ సర్వే వేగవంతంగా నిర్వహించండి

ముదిగొండ: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర భూ సర్వే వేగవంతంగా చేయాలని జాయింట్ కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన తహసీల్దార్ కార్యాలయంలో సమగ్ర భూ సర్వే పనితీరు గురించి స్థానిక రెవెన్యూ సిబ్బందితో కల్సి రివ్యూ నిర్వహించి సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందించారు. ఇప్పటికే గ్రామాల్లో రైతుల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించి ఆన్‌లైన్లో ఉంచారని వాటిని సమగ్రంగా పరిశీలించి ఒక రికార్డు తయారు చెయ్యాలని ఆయన వివరించారు. ఎటువంటి వివాదాలు లేనివి వెంటనే ఆన్‌లైన్లో ఏర్పాటు చేసి వాటిని రికార్డు చెయ్యాలని ఆయన సూచించారు. వివాదాలు లేని వెంటనే పాస్ పుస్తకాలు ఇచ్చే విధంగా ప్రభుత్వానికి నివేదిక అందించాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎమ్ రమాదేవి, నయాబ్ తహసీల్దార్ టీ కరుణాకర్, ఆర్ఐలు, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ, ఉపాధి

మయూరిసెంటర్: నిరుద్యోగ యువతీ, యువకులకు ఖమ్మంలో 30 రోజుల పాటు కంప్యూటర్ విభాగంలో, సేల్స్ ఎగ్జిక్యూటివ్, స్పోకెన్ ఇంగ్లీష్, పీజీడీసీఏ రంగాలలో ఉచిత శిక్షణను అందిస్తున్నామని, మనీ టెక్నాలజీస్ సంస్థ బాధ్యులు వేముల మమత అన్నారు. శుక్రవారం ఖమ్మంలోని సంస్థ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ, యువకులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో, రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా ఈశిక్షణ ఇచ్చి, అనంతరం సర్టిఫికేట్‌తో పాటు ప్రైవేటు రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నామన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు హైదరాబాద్‌లోని రిలయన్స్ మార్ట్‌లో నెలకు రూ. 8,500-12 వేల వరకు నెలకు వేతనంను కల్పిస్తూ ఉపాధిని నూటికి నూరు శాతం చూపుతామన్నారు. ఈనెల 8వ తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతాయన్నారు. అభ్యర్థులు ఎస్సెస్సీ, ఇంటర్ చదివిన వారు ఖమ్మంలోని జడ్పీ సెంటర్ ప్రాంతంలో గల తమ సంస్థ కార్యాలయానికి రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, విద్యార్హతకు చెందిన జిరాక్స్ ధ్రువపత్రాలు, రెండు పాస్ ఫొటోలతో హాజరుకావాలని, వివరాలకు 8523800414, 6281211944లకు సంప్రదించాలని కోరారు. సమావేశంలో వేముల రవికుమార్, రితిష, ప్రజ్ఞ, శ్రావణి, స్నేహ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి షాట్‌పుట్ పోటీలకు కుంచపర్తి విద్యార్థుల ఎంపిక



వేంసూరు, జనవరి 5: ఈనెల 8,9 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి షాట్‌పుట్ పోటీలకు కుంచపర్తి పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎన్నికయ్యారని వ్యాయామ ఉపాధ్యాయులు రాఘవ తెలిపారు. ఈసందర్భంగా శుక్రవారం మండలంలోని కుంచపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఈడా గణేష్, ఈడా అంకిత అండర్ -14 విభాగంలో షాట్‌పుట్‌లో డిసెంబర్ 30న ఖమ్మంలో జరిగిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఒకే కుటుంబానికి చెందిన అన్నాచెల్లెళ్ళు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల హెచ్ఎం రాజారావు, సర్పంచ్ కుక్కపల్లి తులసి, ఎస్ఎంసీ చైర్మన్ ఈడా బాలకృష్ణ, నాయకులు కుక్కపల్లి శ్రీనివాసరావు, ఎంఈవో చలంచర్ల వెంకటేశ్వరరావు విద్యార్థులను అభినందించారు.

సినిమాలు

ఖమ్మం

వినోద	ఎంసీఏ
ఆదిత్య	ఒక్క క్షణం
శ్రీనివాస	హలో
నర్తకి	చిలుకూరి బాలాజీ
శ్రీతిరుమల	టైగర్ జిందా హై
శ్రీసుందర్‌మ్యాక్స్	ప్రాజెక్ట్-జడ్
కిన్నెరసాని	2 కంట్రీస్
సాయిరాం	...

మధిర

వాసవి	---
లక్ష్మీశ్రీనివాస	హలో
శాంతి	ఎంసీఏ

సత్తుపల్లి

శ్రీసాయిబాలాజీ	ఎంసీఏ
శ్రీబాలాజీ	హలో
శ్రీనివాస	ఒక్క క్షణం



గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం: ఆరోగ్య విషయంలో కొంత జాగ్రత్త అవసరం. మానసికంగా కొంత ఆందోళనగా ఉంటుంది. ఆహార విషయంలో జాగ్రత్త అవసరం. దూర ప్రయాణం కానీ, ఉద్యోగంలో మార్పుకానీ ఉంటుంది. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. వ్యాపార లావాదేవీలకు అనుకూల దినం కాదు. దైవ దర్శనం చేసుకోవటం కానీ, ఆధ్యాత్మిక క్షేత్రాల్ని సందర్శించటం కానీ చేస్తారు.

వృషభం : పని ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. ఇంటి విషయాలకు ఎక్కువ సమయం కేటాయిస్తారు. వాహన కొనుగోలు లేదా భూ సంబంధ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. మానసిక ఆందోళనకు, ఆవేశానికి గురికాకండి. ప్రశాంత చిత్తంతో ఉంటేనే అన్ని పనులు చేయగలుగుతారు.

మిథునం : ఈ రోజు అనుకూలంగా ఉంటుంది. ముఖ్యంగా మీ వృత్తిపరంగా మంచి గుర్తింపును పొందుతారు. ఉద్యోగంలో ప్రమోషన్ లేదా ట్రాన్స్ఫర్ కొరకు ఎదురుచూస్తున్నవారికి ఈ రోజు ముఖ్యసమాచారం అందుతుంది. మిత్రులను లేదా బంధువులను కలుస్తారు. మానసికంగా ఉత్సాహంగా ఉంటారు.

కర్కాటకం : మానసికంగా కొంత అశాంతిగా ఉంటారు. పని చేయటానికి బద్ధకిస్తారు. అలాగే ముఖ్యమైన పనులు వాయిదా వేసే అవకాశముంటుంది. ఆహార విషయంలో జాగ్రత్త అవసరం. అలాగే బంధువులతో మాట కారణంగా సమస్య వచ్చే అవకాశముంటుంది. దూర ప్రయాణాల విషయంలో అనుకూలంగా ఉంటుంది. పెట్టుబడులకు అనుకూల దినం కాదు.

సింహం : ఆర్థికంగా ఈ రోజు అనుకూలిస్తుంది. మొండి బకాయి లువసూలవుతాయి. ఆర్థికాభివృద్ధిలో మీరు అనుకున్న లక్ష్యాలను చేరుకోవటానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు.

కన్య : బద్ధకానికి, అసూయకు చోటివ్వకండి. మీ ప్రవర్తన కారణంగా సమస్యలు వచ్చే అవకాశముంటుంది. మీరు తీసుకునే నిర్ణయాల విషయంలో కూడా జాగ్రత్త అవసరం. ఏమరుపాటుగా తీసుకునే నిర్ణయాల కారణంగా భవిష్యత్తులో ఇబ్బంది పడే అవకాశముంటుంది. గర్వానికి, అహంకారానికి తావివ్వకండి.

తుల : మీరు ఈ రోజు ఆనందంగా గడుపుతారు. అనుకున్న పనులు నెరవేర్చుకోగలుగుతారు. అవకాశాలు అందివస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది, మానసికంగా ఉత్సాహంగా ఉంటారు. వినోద కార్యక్రమాల్లో మునిగితేలుతారు.

వృశ్చికం : మీరు ఏదైనా కొత్త పని ప్రారంభించాలనుకుంటే దానికి ఈ రోజు చాలా అనుకూలమైనది. మీరు ప్రారంభం చేసే పనుల్లో విజయం సాధిస్తారు. ఉద్యోగంలో ప్రగతి సాధిస్తారు. ఆటంకాలు తొలగి పోతాయి. చెప్పుడు మాటలను పట్టించుకోకండి.

ధనుస్సు : ఈ రోజు ఆర్థిక వ్యవహారాల్లో జాగ్రత్త అవసరం. కొత్త వ్యక్తుల కారణంగా లేదా నూతన లావాదేవీల కారణంగా డబ్బు నష్టపోయే అవకాశముంటుంది. మీ శత్రువులమీద ఒక కన్నేసి ఉంచండి వారి కారణంగా ఆర్థికంగా నష్టపోయే అవకాశముంటుంది. పెట్టుబడులకు అనువైన రోజు కాదు.

మకరం : ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. మూత్ర సంబంధ సమస్యలు కాని, చర్మ సంబంధ ఆరోగ్య సమస్యలతో కానీ బాధ పడే అవకాశముంది. ఆర్థికంగా ఖర్చులు పెరుగుతాయి. ఇతరులతో మాట్లాడేప్పుడు జాగ్రత్తగా ఉండటం మంచిది. ఎక్కువ ఆవేశానికి కాని, అసహనానికి కాని లోనవకండి. పనులు వాయిదా పడినా, పట్టుదల వీడకుండా ప్రయత్నం చేయటం మంచిది.

కుంభం : మానసికంగా ప్రశాంతంగా ఉంటారు. కుటుంబంలో సమస్యలు తగ్గుతాయి. కుటుంబంతో ఎక్కువ సమయం గడుపుతారు. ఆనందంగా ఉంటారు. కొత్త పనులు చేపట్టడానికి అనుకూల సమయం. పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు.

మీనం : ఆరోగ్యం బాగుంటుంది. వినోద కార్యక్రమాలకు ఎక్కువ సమయం కేటాయిస్తారు. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతారు. వాహనసౌఖ్యం ఉంటుంది. చిరకాల మిత్రులను కలుస్తారు. ఖర్చుల విషయంలో ఆచి, తూచి అడుగేయండి.

నేడు మూడు జిల్లాల్లో మంత్రి తుమ్మల పర్యటన

మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి కూడా...



ఖమ్మం సిటీ, జనవరి 5 : రాష్ట్ర రోడ్లు, భవనాలు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వీ ప్రశాంత్‌రెడ్డితో కలిసి శనివారం భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, కరీంనగర్ జిల్లాల్లో పర్యటించనున్నట్లు ఆయన వ్యక్తిగత సహాయకుడు ఎంబీజీ తిలక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7గంటలకు హైదరాబాద్ నుంచి హెలీకాప్టర్‌లో బయలుదేరి మణుగూరుకు చేరుకుంటారు. 8.30 గంటలకు మణుగూరు మండలంలోని రథంగుట్ట వద్దకు చేరుకుని అక్కడ నిర్మాణంలో ఉన్న ఇంటెక్ వెల్‌ను సందర్శిస్తారు. 10.15 గంటలకు హెలీకాప్టర్‌లో బయలుదేరి మహబూబాబాద్ జిల్లాలోని మరిపెడలో గల గురుకులానికి చేరుకుంటారు. 11గంటలకు తిరుమలాయపాలెం మండలంలోని మాదిరిపురం వద్ద నిర్మించిన 170 ఎంఎల్‌డీ డబ్ల్యూటీపీని సందర్శించి మిషన్ భగీరథ పనులపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. ఆ తర్వాత 2.15గంటలకు మరిపెడ నుంచి హెలీకాప్టర్‌లో బయలుదేరి కరీంనగర్ జిల్లాలోని తిమ్మాపూర్ మండలానికి వెళ్తారు. 3గంటలకు తిమ్మాపూర్ మండలంలోని ఎల్‌ఎండీ కాలనీ వద్ద రా వాటర్ కలెక్షన్ వెల్, 125 ఎంఎల్‌డీ డబ్ల్యూటీపీని సందర్శించిన అనంతరం కరీంనగర్ జిల్లాలో నిర్మించిన మిషన్ భగీరథ పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం సాయంత్రం 5 గంటలకు తిరిగి హైదరాబాద్‌కు బయలుదేరుతారు.

నేటి నుంచి రెండు జిల్లాల్లో ఎంపీ పొంగులేటి పర్యటన



ఖమ్మం సిటీ, జనవరి 5 : ఖమ్మం పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శని, ఆదివారాల్లో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పర్యటించనున్నట్లు ఆయన క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం రఘునాథపాలెం మండలంలో ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్‌తో కలిసి పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తారు. అనంతరం మామిళ్లగూడెంలోని గాయత్రిభవన్‌లో జరుగుతున్న రుద్రస్వాహాకార పూర్వక చండీయాగానికి హాజరవుతారు. అనంతరం క్యాంప్ కార్యాలయంలో 2018సంవత్సరపు క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తారు. మధ్యాహ్నం నుంచి క్యాంప్ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. సాయంత్రం ఖమ్మం నగరంలోని సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని జరుగుతున్న ముగ్గుల పోటీలను ప్రారంభిస్తారు. ఆదివారం ఉదయం 10 గంటలకు తన క్యాంప్ కార్యాలయంలో గ్రానైట్ మార్కర్స్ అసోసియేషన్ డైరీని ఆవిష్కరిస్తారు. అనంతరం షాదీఖానాలో నేషనల్ లెవల్ కరాటే పోటీలను ప్రారంభిస్తారు. 12 గంటలకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగే సీఆర్‌పీ అసోసియేషన్ ఎడ్యుకేషనల్ సెమినార్‌కు హాజరై సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన డైరీలను ఆవిష్కరిస్తారు. మధ్యాహ్నం 1 గంటలకు సత్తుపల్లిలో కేపీఆర్ గౌతమ్ స్కూల్ ఆధ్వర్యంలో జరిగే 10వ తరగతి ప్రతిభా పరీక్షను ప్రారంభిస్తారు. సాయంత్రం 4 గంటలకు కొత్తగూడెంలోని రైటర్‌బస్తీలో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

కల్కి అవతారంలో భద్రాద్రి రాముడు

కనుల పండువగా దొంగల దోపు ఉత్సవం



భద్రాచలం, నమస్తేతెలంగాణ : భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం సన్నిధిలో జరుగుతున్న శ్రీ వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా శుక్రవారం రాములోరు కల్కి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. రాపత్తు సేవలో భాగంగా స్వామివారిని రాజవీధిలో గల విశ్రాంత మండపంలో తీసుకొని వెళ్లారు. అక్కడ కల్కి అవతారంలో ఉన్న స్వామి వారిని వేంచేయింపజేసి అర్చక స్వాములు ప్రత్యేక పూజలు జరిపారు. సాయంకాల సమయంలో నిర్వహించిన దొంగల దోపు ఉత్సవం కనుల పండువగా సాగింది. ఇదిలా ఉండగా శుక్రవారాన్ని పురస్కరించుకొని సంధ్యాహారతుల వేడుక నిర్వహించారు. స్వామివారికి స్వర్ణ కవచాలను ధరింప జేశారు.